RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# ఉదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal




సంపుటి : 13 | సంచిక : 35 | ఆదిలాబాద్ | శుక్రవారం,జూన్ 06, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 3.00 | పేజీలు : 12



గురువారం సచివాలయంలోని మంత్రివర్గ సమావేశానికి విచ్చేసిన సీఎం రేవంత్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలుకుతున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుదాం

- ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం
- రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
- పీసీబీ కార్యాలయంలో వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే వేడుకల్లో పాల్గొన్న మంత్రి సురేఖ

హైదరాబాద్

పర్యావరణాన్ని పరిరక్షి0చుకొని... భవిష్యత్ ప్రపంచాన్ని కాపాడుకోవాల్సిన అవసరం, బాధ్యత... మన అందరిపై ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. యావత్ ప్రపంచానికే సవాలుగా మారిన ప్లాస్టిక్ మహమ్మారి నిర్మూలనకు తెలంగాణ ప్రభుత్వం, ప్రజలు సంయుక్త కృషి అవసరం ఆమె అభిప్రాయపడ్డారు.మనం అందరం కలిసి మన పర్యావరణాన్ని రక్షించుకోవాలి%ౌ% సంరక్షించుకోవాలనే బాధ్యతను ఈ వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. ఇదొక విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్న అని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి గూగులోత్, పిసిబీ బోర్డు మెంబర్లు సత్యనారాయణ రెడ్డి, విజయ లక్ష్మీ, జయదేవ్, పిసిబి ఉద్యోగులు, సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాగా, ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ ఉద్దేశించి విద్యార్థులు పలు అవగాహన సా%శీ%స్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సంవత్సరం "ప్లాస్టిక్ కాలుష్యాన్ని ప్రపంచవ్యాప్తంగా అంతం చేయడం,' అనే థీమ్ తో ఈ పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నమని గుర్తు చేశారు. ఈ రోజు మన రాష్ట్రం, దేశమే కాకుండా యావత్ ప్రపంచమంతా ప్లాస్టిక్ సమస్యను పెద్ద ఎత్తున ఎదుర్కొంటున్నదన్నారు. అందుచేత, ప్లాస్టిక్ కాలుష్యం నిర్మూలన వైపు మనమంతా ద్రుష్టిసారించాల్సిన అవసరం ఉన్నదన్నారు. ప్లాస్టిక్ అనేది సులభంగా కుళ్ళిపోయే పదార్థం కాదని మన అందరికీ తెలిసిందే అని... అది వందల, వేల సంవత్సరాల పాటు మన మట్టి, నదులు, సముద్రాలలో ఉండిపోతూ తీవ్ర నష్టం చేస్తున్నదనీ ఆందోళన వ్యక్తం చేశారు. భూమి మీద ఉన్న వనరుల్లోకి విష పదార్థాలను విడుదల చేస్తూ సమస్త జీవరాశులకు పెను ముప్పుగా మారుతోందని వాపోయారు. 1960, 1970ల నుంచి సముద్రాలలో ప్లాస్టిక్ పెద్ద ఎత్తున పేరుకుపోతున్నట్లు శాస్త్రీయ అధ్యయనాలు చెబుతున్నాయన్నారు. నీటిలో జీవ వైవిధ్యానికి, ఆహార భద్రతకు ఈ ప్లాస్టిక్ ప్రమాదంగా మారుతున్నదన్నారు. భారతదేశం ప్రతి సంవత్సరం సుమారు 12.65 కోట్ల కిలోల ప్లాస్టిక్ వ్యర్థాలను ఉత్పత్తి చేస్తోందని నిపుణులు చెబుతున్నారన్నారు. ప్రతి నిమిషం ప్రపంచవ్యాప్తంగా సుమారు 20 లక్షల సింగిల్-యూస్ ప్లాస్టిక్ సంచులు పంపిణీ అవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయన్నారు. నిమిషానికి 10 లక్షల ప్లాస్టిక్ బాటిళ్లు కొనుగోలు అవుతున్నాయని, 2026 నాటికి




ఈ సంఖ్య 50 కోట్లకు పైగా ఉంటుందని మన పర్యావరణ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారన్నారు. ప్రతి సంవత్సరం 80 లక్షల నుంచి 120 లక్షల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ సముద్రాల్లోకి చేరుతోందని... ఇది ప్రపంచ తీర ప్రాంతాలను అనేక వ్యర్థాలతో కప్పేసేంత ప్రమాదం ఉందన్నారు. 91% ప్లాస్టిక్ వ్యర్థాలు రీసైకిల్ కావడం లేదని... 1950ల నుంచి ఇప్పటివరకు 830 కోట్ల మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి అయిందన్నారు. అందులో సుమారు 500 కోట్ల టన్నులు పర్యావరణ కాలుష్యంగా మారాయన్నారు. ఇదే ధోరణి కొనసాగితే, 2050 నాటికి ఈ సంఖ్య 1200 కోట్ల టన్నులకు చేరవచ్చన్నారు. అయితే, గణాంకాలు మనల్ని హెచ్చరిస్తున్నది ఏమిటంటే%ౌ% ప్లాస్టిక్ నిర్మూలనకి వెంటనే, కఠిన చర్యలు తీసుకోవాలని నొక్కి చెబుతున్నదన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వనమహోత్సవం కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపడుతున్నదని గుర్తు చేశారు. గత ఏడాది 20.2 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంటే%ౌ%. 19.04 కోట్ల మొక్కలను నాటినమని... అంటే 95 శాతం టార్గెట్ రీచ్ అవడం చాలా గొప్ప విషయం అని చెప్పుకొచ్చారు. ఇందుకు ఫారెస్టు డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు, సిబ్బందిని తాను ప్రత్యేకంగా అభినందిస్తునట్టు చెప్పారు. ఈ సంవత్సరం కూడా వనమహోత్సవంను భారీ స్థాయిలో చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. పర్యావరణ మెరుగు పరిచేందుకు తమ ప్రభుత్వం, ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఎకో టూరిజం, పార్కుల్లో కీలక మార్పులు చేపడుతున్నమని వివరించారు. సహజ వనరులు మన సమిష్టి వారసత్వమని... వీటిని జాగ్రత్తగా, న్యాయంగా వినియోగించి భావితరాలకు అందించడం మన బాధ్యత అని మంత్రి సురేఖ నొక్కి చెప్పారు. పాలసీ రూపకర్తలుగా, నిర్వాహకులుగా, పౌరులుగా మనం రాజ్యాంగబద్ధంగా ప్లాస్టిక్ నిర్మూలించేందుకు పని చేయాలని అన్నారు. సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించి, పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించాలన్నారు. బాధ్యతాయుతమైన రీసైక్లింగ్, పునర్వినియోగం కోసం మౌలిక సదుపాయాలను నిర్మించాలని అన్నారు. అందుకోసం తమ ప్రజా ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదన్నారు. ముఖ్యంగా, ప్రతి పౌరుడికి పర్యావరణ పరిరక్షణ బాధ్యతను గుర్తు చేయాల్సిన అనివార్యత ఉందన్నారు. తద్వారా భావి తరాల కోసం మనం పర్యావరణాన్నీ కాపాడగలుగుతామన్నారు. 1972లో ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ప్రారంభమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం, 150కి పైగా దేశాలను ఒకే వేదిక కిందకి తీసుకువచ్చి, పర్యావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నదన్నారు. ఈ సంవత్సరం, ప్లాస్టిక్ కాలుష్యం అనే కీలక సమస్యపై దృష్టి సారించిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్లాస్టిక్ రహిత పర్యావరణాన్ని సృష్టించేందుకు కట్టుబడి ఉందన్నారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే సందర్భంగా... ఈ రోజు కొన్ని మంచి నిర్ణయాలతో ప్లాస్టిక్ నివారణలో ముందంజలో ఉంటామని మరోసారి ప్రతిజ్ఞ చేస్తున్నామని మంత్రి సురేఖ చెప్పారు. కాగా, 2018లో, భారతదేశం 2022 నాటికి సింగిల్-యూస్ ప్లాస్టిక్‌లను తొలగించాలని ప్రతిజ్ఞ చేసిందనీ మంత్రి వెల్లడించారు. ఈ చర్యే దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ సంచులు, కట్లరీలపై నిషేధానికి ప్రేరణగా నిలిచిందన్నారు. తెలంగాణ ఈ నిర్ణయం, విధానాన్ని మరింత ఉత్సాహంతో కొనసాగిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఆగస్టు-2025లో జెనీవాలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడానికి యావత్ ప్రపంచమంతా కీలక చర్చలు జరపనున్నదన్నారు. తెలంగాణ ఈ లక్ష్యాలకు సంఘీభావంగా ఉంటుందని వెల్లడించారు. 2025 ప్రపంచ పర్యావరణ దినోత్సవానికి ఆతిథ్యం ఇస్తున్న రిపబ్లిక్ ఆఫ్ కొరియా, ప్లాస్టికును మరింత వేగంగా నిలువరించేందుకు వ్యూహాలు రచించనున్నదన్నారు. అయితే, మనం 5%=%లనురిఫ్యూజ్ (తిరస్కరించాలి ), రిడ్యూస్ (తగ్గించాలి), రీయూస్ (పునర్వినియోగించాలి, రీసైకిల్ (పునఃచక్రీకరణ), రీథింక్ (పునరాలోచన)ిపాటించాలన్నారు. తెలంగాణలో ప్లాస్టిక్ రహిత ప్యాకేజింగ్‌ను వినియోగిస్తున్న చేస్తున్న స్టార్టప్‌లు, పరిశ్రమలను తమ ప్రజా ప్రభుత్వం సమర్థిస్తున్నదన్నారు. మొక్కల ఆధారిత ప్లాస్టిక్‌లు, పునర్వినియోగ కంటైనర్‌లు ఇందులో భాగంగా ఉన్నాయన్నారు. పాఠశాలలు, యువత, పర్యావరణ ప్రేమికులు, సామాజిక కార్యకర్తలను ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలలో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడిన తరాన్ని తయారు చేస్తున్నామన్నారు. తెలంగాణలోని వ్యాపార సంస్థలు తమ ఉత్పత్తుల నుంచి వచ్చే వ్యర్థాలను నిర్వహించే విస్తరిత ఉత్పాదక బాధ్యతను స్వీకరించాలని... ఆ మేరకు బాధ్యత తీసుకోవాలన్నారు. తెలంగాణ ప్రతి పౌరుడినీ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలనీ, రీసైక్లింగ్‌కు సహకరించాలని ఆ శాఖ మంత్రిగా కోరుతున్నట్టు సురేఖ చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి చేసే ఈ అవగాహన ప్రచారం, "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం,"ను ప్రారంభిస్తున్నందుకు తనకు గర్వంగా ఉందన్నారు. ఈ ప్రచారం మన రాష్ట్రంలో అవగాహన కల్పించి, చర్యలకు స్ఫూర్తినిస్తుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో యువతతో పాటు సమాజానికి కూడా ప్రత్యేక బాధ్యత ఉందన్నారు. మన దేశ యువత మనకి కేవలం వారసులు మాత్రమే కాదనీ, పర్యావరణ పరిరక్షణ వైపు మనల్ని నడిపించే శక్తులన్నారు. మన రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ క్రుషి చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అనివార్యత ఉందన్నారు. ఈ సందర్భంగా, ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ సంస్థలు, సామాజిక సంస్థలు అందరూ కలిసి ఆదర్శవంతంగా పర్యావరణ పరిరక్షణ కోసం నడుం బిగించాలని మంత్రి సురేఖ కోరారు.



## నిధుల సమీకరణ పై తీవ్రంగా దృష్టి సారించాలి

**-రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

హైదరాబాద్ : నిధుల సమీకరణ పై అధికారులు తీవ్రంగా దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సబ్ కమిటీ సభ్యుడు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ప్రతివారం జరుగుతుందని, తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ప్రగతిని వచ్చేవారం సమావేశంలో అంశాల వారీగా సమీక్షిస్తామని తెలిపారు. తాజా సమావేశంలో రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ కు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు చెప్పిన అంశాలు, వాటి పురోగతిని నిరంతరం పరిశీలించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక అధికారిని నిర్మించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో శాఖల వారీగా అంశాలను డిప్యూటీ సీఎం సుదీర్ఘంగా సమీక్షించారు.

సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ,సి సి ఎల్ ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ , కమిషనర్లు హరిత, హరికిరణ్, విష్ణువర్ధన్, సురేంద్రమోహన్, బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఇలంబర్తి , ఆర్ వి కర్ణ న్ తదితరులు పాల్గొన్నారు.

## వెనుకబాటుతనానికి సంబంధించిన వివరాలు అందించండి

ప్రభుత్వానికి బీసీ కమిషన్ విజ్ఞప్తి





హైదరాబాద్ : గురువారం హైదరాబాద్‌లోని బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ సమావేశమై వివిధ అంశాల పట్ల సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల వివరాల సేకరణ పై సమీక్ష సమావేశం జరిగింది . ఇందులో భాగంగా గడువులోగా సమాచారం సమర్పించనటువంటి వివిధ శాఖల కార్యదర్శులతో కమిషన్ సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈనెల 9, 10 మరియు 11 తేదీలలో తొలగించబడిన 26 కులాల విషయంలో కమిషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది. సుప్రీం కోర్ట్ కు కమిషన్ నివేదిక సమర్పించాల్సిన అవసరం ఉన్నందున తొలగించిన కులాల విషయంలో కులగణనలో నమోదైన జనాభా మరియు సామాజిక ఆర్థిక, విద్య, వెనుకబాటుతనం వివరాలను అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కమిషన్ నిర్ణయించింది.నిజామాబాద్ జిల్లా తాళ్ళ రాంపూర్ గ్రామంలో గత నెల వెలుగులోకి వచ్చిన బీసీల గ్రామ బహిష్కరణ అంశంలో నిజామాబాద్ కలెక్టర్ సమర్పించిన నివేదికను పరిశీలించి జిల్లా యంత్రాంగం స్పందించిన తీరును కమిషన్ ప్రశంసించింది.కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చవలసిన నలభై కులాల విషయంలో త్వరగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించింది.

ఈ కార్యక్రమంలో చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, బాల మాయ దేవి సభ్య కార్యదర్శి, శ్రీనివాసరావు డిప్యూటీ డైరెక్టర్, సతీష్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ మరియు లక్ష్మీనారాయణ రిసెర్చ్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది.

## పార్టీ కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన కేటీఆర్

**ఆయన చొరవతో స్వగ్రామానికి చేరిన మృతదేహం**
**సౌదీలో మృతి చెందిన కార్యకర్త విస్లావత్ బాబ్య మృతదేహాన్ని స్వగ్రామానికి రప్పించడంలో ఇబ్బందులు పడ్డ కుటుంబం**
**విదేశాంగ శాఖ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించిన కేటీఆర్**

హైదరాబాద్ : బీఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు, వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చినా నేనున్నానని భరోసానిచ్చే కేటీఆర్, దేశం కాని దేశంలో గుండెపోటుతో మరణించిన కార్యకర్త మృతదేహాన్ని కుటుంబసభ్యుల చెంతకు చేర్చడంలో అండగా నిలిచారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకర్గంలోని హేమ్లానాయక్ తండాకు చెందిన విస్లావత్ బాబ్యకు బీఆర్ఎస్ పైనా, కేసీఆర్ గారి పైనా అంతులేని అభిమానం. ఓవైపు గులాబీ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూనే బతుకుదెరువు కోసం వ్యవసాయం చేసుకునేవారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి సాగుబడి కష్టంగా మారడంతో సొంతూర్లో ఉండలేక బతుకుదెరువు కోసం సంవత్సరం క్రితం సౌదీ అరేబియాకు వెళ్ళారు. దురదృష్టవశాత్తు గత నెల 27 నాడు తీవ్రమైన గుండెపోటు రావడంతో అక్కడే చనిపోయారు.సౌదీలో ఉండే కఠిన నిబంధనలతో మృతదేహాన్ని సొంతూరుకు రప్పించడంలో కుటుంబసభ్యులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. దీంతో విస్లావత్ బాబ్య ను కడసారైనా చూసుకోలేమంటూ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఈ విషయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు తెలియచేశారు.

విచారం వ్యక్తం చేసిన కేటీఆర్

భారత విదేశాంగ అధికారులతో మాట్లాడి మృతదేహాన్ని ఇండియాకు రప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేసేందుకు వారికి అవసరమైన సమాచారాన్ని దౌత్యకార్యలయానికి అందించారు. ఇంతేకాదు తాను విదేశీ పర్యటనలో ఉన్నా కూడా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు.కేటీఆర్ చొరవతో విస్లావత్ బాబ్య మృతదేహం రాత్రి స్వగ్రామానికి చేరడంతో ఇవాళ కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. చివరి చూపు నోచుకుంటామో లేదో అని ఆందోళన ఉన్న తమకు అండగా నిలిచిన కేటీఆర్, అంజయ్య యాదవ్ లకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇథనాల్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి

**రైతులను వెంటనే విడుదల చేయాలి -**
**-సీపీఐ (ఎం) డిమాండ్**

హైదరాబాద్ : గద్వాల జిల్లా రాజోలిమండలం పెద్దదన్వాడ గ్రామ శివారులో ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న 60 మందిని అక్రమంగా అరెస్ట్ చేసి, 12 మందిని రిమాండ్‌కు పంపడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ కంపెనీ నిర్మాణానికి తీసుకున్న భూమికి సమీపంలో ప్రభుత్వం దళితులకిచ్చిన భూములు మరియు ఇంటి స్థలాలు ఉండడం వల్ల వివిధ రకాల కాలుష్యం ఏర్పడుతందని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ నెలల తరబడి ఆందోళనలు చేస్తున్నారు. గ్రామసభల తీర్మానం, గ్రామపంచాయితీ అనుమతి లేకపోయినా కంపెనీ యాజమాన్యం జేసీబీలు, టిప్పర్లు, కంటైనర్లతో పాటు, బయటినుండి కూలీలను తెచ్చి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. దీన్ని వ్యతిరేకించిన రైతులపై, మహిళలు, ప్రజలపై పోలీసులు లాఠీఛార్జీచేసింది. స్థానికంగా రైతుల, ప్రజల ఆమోదం లేకుండా, వారి అనుమతి లేకుండా పరిశ్రమను ఏర్పాటు చేయడం సరైంది కాదు. ఎన్నికల సమయంలో ఇథనాల్ కంపెనీని ఏర్పాటు చేయబోమని కాంగ్రెస్ హామీ ఇచ్చినా, ప్రస్తుతం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. తక్షణమే రిమాండ్ చేసిన వారిని విడుదల చేసి, అక్రమంగా బనాయించిన కేసులన్నింటినీ ఎత్తివేసి, ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వెంటనే ఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది.

రెవెన్యూ సదస్సులను శాంతియుతంగా జరపాలి...యేళ్ళ తరబడి అధికారుల చుట్టూ తిరిగినా తమ భూసమస్యలు పరిష్కారం కాకపోవడంతో చలామంది రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ హొరెవెన్యూ సదస్సులో తమ సమస్య చెప్పడానికి వచ్చిన వృద్ధరైతు అల్లెపు వెంకటిని మెడపట్టి గెంటేసిన పోలీస్ అధికారిని సస్పెండ్ చేసే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాపితంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ఎలాంటి అవాంచనీయ సంఘటనలు, ఘర్షణలు జరగకుండా శాంతియుత వాతావరణంలో జరిపి, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) కోరుతున్నది.

## దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

న్యూ ఢిల్లీ జూన్ 5 : దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతున్నాయి. 24 గంటల్లోనే 1,238 కొత్త కరోనా కేసులు నమోదుకాగా ఏడుగురు మృతి చెందారు. భారత్‌లో ప్రస్తుతం 4,866 యాక్టివ్ కేసులున్నాయని పేర్కొన్నారు. కరోనాతో మహారాష్ట్రలో ముగ్గురు, ఢిల్లీలో ఇద్దరు, కర్నాటకలో ఇద్దరు చనిపోయారు. చాపకింద నీరులా దేశ వ్యాప్తంగా కరోనా వైరస్ మళ్లీ విస్తరిస్తోంది. అనంతపురం జిల్లాలో తొలి కరోనా కేసు నమోదైంది. పాతూరుకి చెందిన ఓ మహిళకు కరోనా వైరస్ సోకగా ఆస్పత్రిలో చేర్చాలని వైద్యుల సూచించారు. హోమ్ ఐసోలేషన్‌లో ఉంటానని వైద్యులకు సదరు మహిళ చెప్పింది.

# సంపాదకీయం

## స్వదేశీ నినాదం దేని కోసం?

"ఆత్మశుద్ధి లేని యాచారమదియేల? భాండశుద్ధి లేని పాకమేల? చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా? విశ్వదాభిరామ వినురవేమ". ఏనాడో వేమన చెప్పిన ఈ పద్య తాత్పర్యాన్ని పెడచెవిన పెట్టడమే కాదు, "ఆచరించనిదే ఆడంబర మదియేల, అనుసరించనిదే యట్టి ప్రచార మదియేల" అని చెప్పించుకునే స్థితిలో నేతల ప్రవర్తనలున్నవి. ఆపరేషన్ సింధూర్ అనంతరం ఇప్పుడు స్వదేశీ వస్తువుల వినియోగంపై నేతల పెద్దపెద్ద ప్రగల్భాల ప్రసంగాలు వినిపిస్తున్నాయి. పాపం ఈ ప్రసంగాలు నిజమనుకుని సాధారణ ప్రజానీకం సోషల్ మీడియా ఆయుధంతో విస్తృతప్రచారానికి గురవుతున్నారు. ఈ స్వదేశీ నినాదం వినిపించే నాయకులను అడగవలసిన అనేక ప్రశ్నలు ఉన్నవి. మొట్టమొదటిది, విదేశీ వస్తువులని మన దేశంలోకి ఆహ్వానిస్తున్నది ఎవరు? విదేశీ వస్తువులు మాకు కావాలి అని ఎక్కడైనా పోరాటాలు లేదా అభ్యర్ధనలు ప్రజలనుండి జరిగాయా? వస్తు సేవలను వినియోగిస్తున్న వారందరూ స్వదేశానివి వద్దు విదేశీవి మాకే కావాలని ఎక్కడైనా పట్టు బట్టారా? ఇట్లాంటి మౌలిక అంశాలను పరిశీలిస్తే "విదేశీ వస్తువులను బహిష్కరించండి, చివరికి చిన్న చిన్న వినాయకుల విగ్రహాలను కూడా విదేశాల్లో తయారు చేయబడిన వాటిని వినియోగిస్తున్నారు" అంటూ ప్రజలను ముద్దాయిలను చేసే ప్రసంగాలు అర్థరహితమైనవి. చిన్న చిన్న వినాయక విగ్రహాలు కూడా 3300 కోట్ల రూపాయల ప్రాజెక్ట్‌గా చెప్పబడుతున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని తయారు చేసింది కూడా విదేశీ సంస్థలేనన్న విషయం ప్రజలకు తెలియదనుకుంటే ఎలా? స్వదేశీ నినాదం కేవలం రాజకీయ లబ్ధి కోసం, ఓట్లు దండుకోవడం కోసం లేదా చైనాను పరోక్షంగా విమర్శించడం కోసం చేసే కుటిల ప్రయత్నాలే తప్ప చిత్తశుద్ధి ఎక్కడా లేదు. నూతన ఆర్థిక విధానాలకు ద్వారా తలుపులు తెరిచి, విదేశీ సంస్థలు తమ ఇష్టానుసారం తమ వస్తువులను ప్రపంచ మంతా అమ్ముకోవచ్చని, భారతదేశం అందరికీ ఆహ్వానం పలుకుతున్నదని చెప్పినది ప్రభుత్వాలా లేక ప్రజలా? ఇప్పటికి కూడా ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎఫ్‌డిఐ)లకి అర్రులు చాస్తూ ఆహ్వానిస్తున్నది ప్రజలా, ప్రభుత్వాలా? భారతదేశంలో తయారైన సి విటమిన్ ట్యాబ్లెట్లు కూడా అమెరికా హెచ్చరిస్తే ఇక్కడ అవసరాలను ఏమాత్రం అంచనా వేయకుండా అమెరికాకు ఎగుమతి చేసింది ప్రభుత్వాలా, ప్రజలా? ఈరోజు విదేశీ నిల్వలు దేశాల ఆర్థిక పటిష్టతకు ఆనవాళ్లుగా మారిపోయాయి. ఈవిదేశీ నిల్వల కోసం ఆరాటపడుతున్నది ప్రజలా ప్రభుత్వాలా? "డిపార్ట్మెంట్ అఫ్ కామర్స్" అనుమతిలేనిదే విదేశీ వస్తువుల దిగుమతి జరుగుతుందా? "డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్" వారి అనుమతి లేనిదే విదేశీ వస్తువుల దిగుమతిపై నియమ నిబంధనలు రూపొందించ పడుతున్నాయా? వాటి నాణ్యతను అవసరాన్ని ధ్రువీకరిస్తున్నది ఈ డీజీఎఫ్‌టీ కదా? మారిన పరిస్థితుల్లో ఆన్‌లైన్ వ్యాపారాలు పెరగడం వల్ల "అంతర్జాతీయ ఆన్‌లైన్ సప్లింగ్ స్టోర్స్"ని ఏర్పాటు చేసింది భారతదేశ ప్రభుత్వమా లేక ప్రజలా? ఇలాంటి వ్యాపార అభివృద్ధి కోసం "ఇండియా ట్రేడ్ ప్రమోషన్ ఆర్గనైజేషన్" స్థాపించింది మన ప్రభుత్వం కాదా! దీనికోసం"ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్" అనే సంస్థను ఏర్పాటుచేసింది మన ప్రభుత్వమేగా! వీటన్నిటినీ మించి కస్టమ్స్ డిపార్ట్మెంట్ ప్రభుత్వానికి రావాల్సిన నిధుల కోసం ఎక్స్‌పోర్ట్స్ అండ్ ఇంపోర్ట్స్ వ్యవహారాలను చక్కబెట్టడం లేదా? ప్రభుత్వాలు అంతర్జాతీయ ప్రమాణాలను పాటించాల్సిన దుస్థితి ఏర్పడింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తమ దేశానికి ఎవరైనా, ఏవైనా వస్తువులను పంపించాలంటే అనేక షరతులు విధిస్తూ, టారిఫ్ పెంచుతూ గెంతులు వేస్తున్నాడు. వాటిని కాదనలేని స్థితిలో చాలా దేశాలతో పాటు భారత్ కూడా ఉన్నది. అనేక వస్తువులను దిగుమతి చేసుకోనిదే పూట గడిచే పరిస్థితి లేని పరస్పర ఆధారిత ఆర్థిక వ్యవస్థలుగా దేశాల పరిస్థితి ఉన్నది.భారత దేశంనుంచి అనేక వస్తువుల మరియు సేవల ఎగుమతి మనం అనుమతించే దిగుమతులపై ఆధారపడి ఉన్నది. చమురు దిగుమతి చేసుకోనిదే దీపం వెలిగే పరిస్థితి లేదు. అది విదేశీ వస్తు కదా అని నిషేదించగలమా? మేక్ ఇన్ ఇండియా పేరు మీద భారత వాయుసేనకు,మిలిటరీకి ఉపయోగపడే యుద్ధ సామాగ్రిని పదేళ్లలో మనం పెంచుకోవాలని పూనిన ప్రతిజ్ఞలన్నీ ఏమైనట్లు? తాజాగా కూడా రఫేల్ యుద్ధ విమానాల కోసం ఫ్రాన్సుకి దరఖాస్తు పెట్టుకోవాల్సి వచ్చింది? ఇలా చేయమని ప్రజలెవరైనా కోరుతున్నారా? పాలనుండి మొదలు బీఫ్ వరకు, గోధుమల నుండి మొదలు కాటన్ వరకు, పువ్వుల నుండి మొదలు చేపల వరకు అనేక ఆహారపదార్థాలను ఎగుమతి చేస్తున్నాం. అదే సందర్భంలో వ్యవసాయోత్పత్తులను ఉండి మొదలు కర్మాగారాలకు అవసరమయ్యే పారిశ్రామిక ఉత్పత్తులను దిగుమతి చేసు కోవాల్సిన పరిస్థితి కూడా ఉన్నది. సాంకేతికత పెరిగిన తర్వాత చేతివృత్తులు దాదాపు కనుమరుగైపోయాయి. ప్రతీ పనిముట్టు యాంత్రీకరణ ద్వారా తయారవుతుంది.ఆపిల్ కంపెనీ భారతదేశంలో తమ యూనిట్‌ను నెలకొల్పి ఐఫోన్‌లు తయారు చేస్తామని ముందుకు వస్తుంటే అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బాహాటంగా వ్యతిరేకిస్తూ ఆపిల్ కంపెనీ యాజమాన్యాన్ని బెదిరిస్తున్నాడు. దీనిపై ఇక్కడి అధికారులు ఏ మాత్రం స్పందించక పోవడం దేనికి సంకేతం? అనేక కంపెనీలకు చైనా అమెరికాలు స్థావరంగా ఉన్నవి. అక్కడ పనిచేస్తున్న సాంకేతిక నిపుణులలో అత్యధిక శాతం భారత సంతతియే. మరి అలాంటి నైపుణ్యం గల భారతీయులను ఇక్కడ వినియోగించడానికి తీసుకుంటున్న చర్యలు శూన్యం! ఇక్కడి మేధో సంపత్తి మొత్తం వలసెళ్తూనే ఉన్నది. విద్యా విధానాన్ని సరిదిద్దుకుని, అంతర్జాతీయ విద్యాసంస్థలను ఏర్పాటుచేసి, వృత్తివిద్యాకోర్సులను విపరీతంగా అమలు పరిచి, సహజసంపదను వినిమయ రూపంలోకి మార్చే ప్రయత్నాలు చేయనప్పుడు దేశ ప్రజలకు కావాల్సిన వస్తువులన్నీ ఈ దేశంలోనే తయారయ్యే అవకాశం ఎక్కడుంది! విచిత్రమేమంటే స్వదేశీ నినాదాన్ని సభా వేదికల ద్వారా వినిపించే నాయకులు వినియోగించే కార్ల నుండి కళ్లద్దాలవరకు విదేశాల్లో తయారైతే తప్ప దిక్కులేదు. స్వదేశీ నినాదం భారత ప్రజలను బాగా ఆకర్షిస్తుంది. దీనికి కారణమేమంటే స్వాతంత్రోద్యమంలో పాటించిన ఈ స్వదేశీ నినాదం బాగా సఫలమైంది. అనేక సినిమాలు విదేశీ వస్తు బహిష్కరణ స్వాతంత్రోద్యమకారులు ఏ విధంగా పాటించారో చూపించి భావోద్వేగాలను తట్టిలేపారు. ఈ స్వదేశీ నినాదానికి సంబంధించిన చరిత్రను ఒకసారి గమనిస్తే 1905లోనే ఈ స్వదేశీ నినాదం బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా ఉవ్వెత్తున ఎగసిపడింది. ఆ తర్వాత బ్రిటిష్ అణచివేతకు, మొదటి ప్రపంచ యుద్ధ ప్రభావానికి అది సద్దుమణిగింది. 1922లో మహాత్మాగాంధీ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా మళ్లీ ఈ స్వదేశీ నినాదం బహు ప్రాచుర్యంలోకి వచ్చి, విదేశీ వస్తువులన్నింటినీ బహిష్కరించాలని పిలుపునే భారత ప్రజలందరూ పాటించారు. ముఖ్యంగా బ్రిటిష్ వారి నుండి దిగుమతి అయ్యే వస్త్రాలు, లిక్కర్, ఉప్పు వంటివాటిని పూర్తిగా వ్యతిరేకించారు. ఉప్పు తయారీ కోసం ఉప్పు సత్యాగ్రహం అనే పెద్ద ఉద్యమాన్నే గాంధీజీ ఆధ్వర్యంలో చేపట్టాల్సి వచ్చింది. ఆర్థిక స్వయం సమృద్ధి సాధిస్తే దేశం దానంతటదే రాజకీయ స్వేచ్ఛ సాధించే అవకాశం ఉన్నదని నాటి స్వాతంత్ర్య సమరయోధులు భావించి, దానికోసం స్వదేశీ నినాదాన్ని దేశ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చారు. స్వదేశంలో అన్ని సమకూరాలంటే యువతకి ప్రత్యామ్నాయ ఉపాధి వృత్తివిద్యా కోర్సుల ద్వారా అందించాలని అప్పటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు ఇంజనీరింగ్ తప్ప ఇతర ఒకేషనల్ కోర్సులు ఏవి ప్రత్యామ్నాయంగా అందుబాటులో లేవు. ప్రభుత్వాలు ఆ వైపు దృష్టి పెట్టడమే లేదు. స్వాతంత్ర్యానంతరం కూడా స్వదేశీ నినాదాన్ని విడిచిపెట్టలేదు. జవహర్‌లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో విదేశీ కంపెనీలన్నింటినీ విలీనం చేసి స్వదేశీ సంస్థలుగా ఏర్పాటు చేశారు. ఇనుము, ఉక్కు కర్మాగారాలు, చమురుశుద్ధి కర్మాగారాలు స్థాపించుకోకపోతే మనుగడ అసాధ్యమని భావించి, బ్రిటన్, రష్యా, వెస్ట్ జర్మనీ వంటి దేశాల సహకారంతో మన దేశంలో స్థాపించారు, గనుకనే ఇప్పుడు ఉక్కును ఎగుమతి చేసే దేశాల్లో భారత్ అగ్రగామిగా ఉంది. "మంగళ్ యాన్ మిషన్" సక్సెస్ ఫుల్‌గా ప్రయోగిస్తున్న నేటి భారత్ 1962 నాటి స్వదేశీ విధానంలో నిర్ణయమేనని మర్చిపోకూడదు. దీన్ని బట్టి అర్ధమవుతున్నదేమంటే పాలకులు విదేశీ వస్తువులను బహిష్కరించమని ఇవ్వాల్సింది నినాదాలు కాదు, స్వదేశంలో వస్తుత్పత్తులు తయారయ్యే పరిస్థితులు ఏర్పరచాలి, ప్రోత్సహించాలి. తద్వారా విదేశీ వస్తువులు తమంతటవే దిగుమతి కావడం ఆగిపోతాయి. అనేక దేశాలు అంతర్జాతీయ మార్కెట్‌లో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని తమ దేశంలోని నైపుణ్యాలను వివిధ రూపాల్లో వినియోగించుకుంటూ యువతకు ప్రోత్సాహకాన్ని ఇవ్వడం వలన అత్యంత చౌకగా మరింత నాణ్యత కలిగిన వస్తువులను తయారు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నారు. "చిన్న గణేష్ బొమ్మను కూడా విదేశాల్లో తయారైన దాన్ని వాడుతున్నారు" అని ప్రజలపై పడి ఏడవడం ప్రభుత్వ పెద్దల అసమర్థతకు నిదర్శనం.

# హైందవ సామ్రాజ్య నిర్మాత శివాజీ

పుణ్యభూమి అయిన భారతావనిలో అనేకానేక దేశ భక్తులు తమ జీవితమే ధర్మంగా, ధర్మ ప్రతిష్టాపనే లక్ష్యంగా, కర్తవ్య పరాయణత్వమే ధ్యేయంగా జీవించి ధన్యులైనారు. వారిలో నిత్య స్మరణీయుడు శివాజీ. శాలివాహన శకం 1596 ఆనంద నామ సంవత్సరం జ్యేష్ఠ శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్ పూర్వం మూడు ఘడియల ముహూర్తాన 1674 జూన్ 6న, చత్రపతి శివాజీ సింహాసనాన్ని అధిష్టించాడు. తద్వారా తొలి స్వరాజ్య సంస్థాపకుడైనాడు. అందుకే జ్యేష్ఠ శుక్ల త్రయోదశిని "హిందూ సామ్రాజ్య దినం"గా జరుపు కుంటారు. నేలకొరిగిన హిందూ ధ్వజాన్ని, మళ్లీ ఉత్తుంగ శిఖరాలలో ఎగురవేసి, మృతప్రాయమై ఉన్న హిందుత్వంలో అమృతాన్ని నింపి, ప్రాణప్రతిష్ట చేసిన మహనీయుడు శివాజీ. అతి సామాన్య బాల్యం, సాహసోపేత యవ్వనం, ప్రదర్శిత ధైర్యం, రాజనీతిజ్ఞత, చతురత, హిందువులలో మేల్కొల్పిన ఆ పూర్ణ దేశభక్తి అజరామరాలు. మహారాష్ట్ర ప్రాంతంలో, యాదవులు స్థాపించిన హిందూ సామ్రాజ్యం, 1307 మార్చి 24 తో ఢిల్లీ సుల్తాను ఖిల్జీ ద్వారా నాశనము చేయబడగా, 350 ఏళ్ళ వరకు మరియొక ఒక హిందూ సామ్రాజ్యమే లేకుండెను. ఔరంగాబాద్ సమీపాన వేరూడ్ గ్రామానికి చెందిన మాలోజీ రావు అహ్మద్ నగర్ సుల్తాన్ నిజాం షాహీ కొలువులో ఉద్యోగియై, శక్తియుక్తులతో పూనా జాగీరును సంపాదించాడు. మొగలులతో యుద్ధం చేస్తూ 1605 లో మరణించాడు. అప్పటికి మాలోజి రావుకు 5ఏళ్ల శహాజీ, 3 ఏళ్ల అరిఫ్ జీ కుమారులు ఉండిరి. మాలోజీ తమ్ముడగు విటోజీ వద్ద పెరగగా, నాటి నిజాం షాహీ కొలువులోని సర్దార్ లఖుజీ రావు కూతురు జిజియాబాయితో శహాజీ వివాహం జరిగింది. చిన్నతనంలోనే అత్త వారి ఇంటికి వచ్చిన జియాకు దేశ పరిస్థితులపై పూర్తి అవగాహన కలిగింది. గోవధలు, దేవాలయాలు విగ్రహాల ధ్వంసాలు, ఆస్తుల దోపిడీలు, ఇళ్ల దహనాలు చూశాక ఆమెలో జుగుప్స రేగింది. బాల్యముననే రామాయణ, భారతాది గ్రంథాల పఠనం మూలంగా, విదేశీ పాలన నుండి విముక్తి కలిగి, రామరాజ్య స్థాపన కావాలనే కోరిక ప్రబలమైన నిలిచింది. జిజియాబాయి తండ్రి లఖుజీ రావు కు ముగ్గురు కుమారులు కాగా, వారి పలుకుబడులు నిజాం షాహికి కన్నెర్ర గావించగా, తన రాజధాని యగు దౌలతాబాద్ కు, ఆయన కుమారులను పథకం ప్రకారం పిలిపించి, నలుగురిని 1629 జూలై 25 ఆషాడ పౌర్ణమి నాడు హత్య గావించాడు. శహాజీ మొగలుల వద్ద పనిచేస్తున్న సమయాన, 1630 ఫిబ్రవరి 19వ తేదీన, "భావి హైందవసామ్రాజ్య నిర్మాత" అయిన శివాజీ జన్మించాడు. శహాజీ తన జాగీరు పాలనా నిర్వహణకై, పండితుడు, పాలనాదక్షుడు "దాదాజీ కొండదేవ్" అనే బ్రాహ్మణుని నియమించుకోగా, జిజియాబాయి, కుమారునితో సహా ఆయన పర్యవేక్షణలో ఉండిరి. దాదాజీ కొండదేవ్, శివాజీకి వయసుకు తగ్గ విద్యలు, చక్కని శిక్షణనిచ్చి, పదవ ఏట వివాహం కూడా చేశాడు. వివాహానికి రాలేని తండ్రిని కలవడానికి బెంగళూరు వెళ్ళిన శివాజీకి, తండ్రి బీజాపూర్ ను చూపించగా, తురుష్కుల వల్ల ఉజ్వలమైన విజయనగర సామ్రాజ్యం విధ్వంసం, ఫలితంగా కొల్లగొట్ట బడిన ధనముతో వారు ఆనందంతో తులతూగే సంఘటనలు, హృదయంలో ప్రతిష్ఠితాలైనాయి. శివాజీ స్వాతంత్ర్య భావాలను గ్రహించిన శహాజీ, తన కుమారుని పూనాకు పంపుతూ, శాం రావు రాంఘెకర్ అనే అనుభవజ్ఞుని పీష్వా గా నియమించాడు. దేశభక్తి ఉగ్గుపాలతోనే రంగరించుకున్న శివాజీకి, తల్లి శిక్షణ లోనే రామరాజ్యం వంటి హైందవ సామ్రాజ్యము నిర్మాణం చేయాలని కోరిక స్థిరపడింది. శివాజీ జాగీరు లో రాంఝూ గ్రామపు పటేలు, ఒక స్త్రీని బలత్కారం చేయగా, శివాజీ 1645 జనవరి 28న పటేల్ ను బంధించ, వధించి, కాళ్లు చేతులు నరికించి శిక్షించాడు. అలా క్రమంగా ప్రజల అభిమాన పాత్రుడయ్యాడు. కాశ్మీరం నుండి కావేరి వరకు మధ్యనున్న చాందా గోండు వనం వదిలి, మిగిలిన దేశమంతా తురుష్కుల ఆధీనంలో ఉండెను. దేవగిరి, విజయనగరం రాజ్యాలు స్థాపించాక, రెండుసార్లు శహాజీ చేసిన ప్రయత్నాలు విఫలం కాగా, శివాజీ మిత్రులందరితో భవిష్యత్ సామ్రాజ్య నిర్మాణం కోసం పాటుపడిన దేవాలయం, కొండ గుహ, కీకారణ్యం, ఇసుక తిన్నె లాంటి ప్రదేశాలలో చర్చోప చర్చలు జరిపేవాడు. మొదట బీజాపూర్ సుల్తాన్ చే నిర్లక్ష్యం కాబడిన "కాన" లోయలోని "తోరణ దుర్గాన్ని" జయించి, హిందూ సామ్రాజ్య నిర్మాణానికి తోరణం కట్టాడు. అందు లభించిన నిధితో, తోరణ దుర్గానికి ఎదురుగా ఉన్న "మురుంబ దేవ" గిరి పై, కొత్త కోటను నిర్మించి "రాజ్ గఢ్" అని పేరు పెట్టాడు. తర్వాత "కువారి" కోటను వశం చేసుకున్నాడు. ఇవన్నీ పదహారేళ్ళ ముక్కు పచ్చలారని ప్రాయంలో శివాజీ చేసిన గొప్ప పనులు. తర్వాత "కొండనా కోట"ను తన స్వరాజ్యంలో కలుపు కున్నాడు. "శివరళ", "సుభాను మంగళి" దుర్గాలను వశపరచు కున్నాడు. ఇంతలో 1648 జూలై 25న శహాజీ, వజీరు ముస్తఫా, బాజీ ఘోర్పడెలు సైన్యంతో శహాజీ బంధించాడు. బీజాపూర్ సుల్తాన్ ను శరణు వేయడమా? తండ్రి ప్రాణమా? స్వరాజ్యమా? అనే ప్రశ్నలకు తల్లి జిజియాబాయి, తన మాంగల్యం కన్నా దేశభక్తిని ప్రోత్సహించి సమాధానం లభింప జేసింది. పురంధర కోటలో ఉన్న శివాజీ, కొద్ది సైన్యానికి ఫతేఖాను సైన్యానికి భీకర యుద్ధం జరగగా, శివాజీకే విజయం చేకూరి, చివరకు 1648 ఆగస్టు 8న ఫతేఖాను ఓడింప బడ్డాడు. పురంధర దుర్గంలో ఫతేఖాను, బెంగళూరులో ఫరాదఖాన్ ఓటమి పాలు కాగా, బీజాపూర్ లో శహాజీ కూడా 1649 మే 16న జేష్ఠ లేక పౌర్ణమి నాడు బంధ విముక్తుడైనాడు. 1654 మే 23న బీజాపూర్ సుల్తాన్ మహారాజ్ పంత్ మరణించగా, ఆయన నలుగురు కుమారుల తగవుల కారణంగా, శివాజీ వారిని బంధించి ఉచిత పదవులు కట్టబెట్టి, నేతాజీ పాల్కర్ అనే సర్దార్ ను అధికారిగా నియమించాడు. కృష్ణానది సమీప టావలి అధిపతి దౌలత్ రావు మృతి చెందగా, ఆయనకు సంతానం లేక పోగా, ఆయన భార్య దత్త పుత్రునిగా యశ్వంత రావు కు పదవిని ఇచ్చాడు. ఆయన శివాజీ అధికారానికి ఇష్టపడని కారణాన, 1656 లో యుద్ధంలో ఓడించి స్వరాజ్యంలో కలుపు కున్నాడు. దీనిలో అంతర్భాగంగా కొండ ప్రాంతమైన "రాయగిరి" కోట నే కొన్నాళ్ళకు శివాజీ రాజధానిగా "రాయగడ దుర్గం"గా ఏర్పడింది. 1956 నవంబర్ 2న బీజాపూర్ సుల్తాన్ ఆదిల్ షా చనిపోగా, మొగలు సామ్రాజ్య దక్షిణ సుబేదార్ ఐన, ఔరంగజేబు అనుమతిని పొంది, 1957 ఏప్రిల్ 23న రాజ్యంలో కలుపు కున్నాడు. బీజాపూర్ ప్రాంతంనుండి కోండ్వానా, కొంకణ, దండ రాజపురి, భీమండి, కళ్యాణి, మాహు తదితర కోటలను, పోర్చుగీసు వారి నుండి చోళ ప్రాంతాన్ని చేయించాడు. కటావ్, మయని, అష్టి, ఖరాహడ్, సుపే, కొల్హాపూర్, పనాలిఘడ్,ఎగావ్ తదితర కోటలను జయించాడు. ఔరంగజేబు సలహాదారులైన కార తలబ్ ఖాన్, నామదర్ ఖాన్, ఇనాయత్ ఖాన్, షహిస్త ఖాన్, భావ సింహ, జస్వంత్ సింహ తదితరులను ఓడించాడు. అహ్మద్ నగర్, సూరత్ నగరాలను లూటీ చేశాడు. అలా సాగిన శివాజీ జైత్రయాత్ర ఫలితంగా శాలివాహన శక 1596 ఆనంద నామ సంవత్సర జ్యేష్ట శుక్ల త్రయోదశి శనివారం సూర్యోదయాత్పూర్వ మూడు ఘడియల సుముహూర్తాన 1674 జూన్ 6 న సింహాసనాన్ని అధిష్టించాడు. రాజ్యాభిషేక అనంతరం రాజ్యారోహణం జరిగింది. ఆంగ్లేయుల రాయబారి హెన్రీ ఆక్సెండర్ మహారాజుకు ప్రణమిల్లి, 1600 రూపములను కానుకగా సమర్పించాడు. తన రాజ్యానికి అష్ట ప్రధానుల పారశీక నామాలను మార్చి, "సంస్కృత పేర్లు" పెట్టాడు. ప్రభుత్వ యంత్రాంగం సంస్కృతంలోనే సాగాలని రాజ్య వ్యవహార కోశము ను తయారు చేయించాడు. 30 సంవత్సరాలు శివాజీ ఆయన అనుచరులు చూపిన పరాక్రమాలు, కర్తృత్వ శక్తి, త్యాగశీలత, ధ్యేయ నిష్ఠ, హిందువులలో నూతనోత్తేజం నింపి, సార్వభౌమాధికార యుక్త స్వరాజ్యం స్థాపించ బడినది. 50 ఏళ్ల సామ్రాజ్య నిర్మాణ కృషి ఫలితంగా, దేహం పూర్తిగా అలసి పోగా, ఆరోగ్యం క్షీణించి, 1680 ఏప్రిల్ 3న చైత్ర శుక్ల పాడ్యమి నాడు శివాజీ తుది శ్వాస వదిలాడు.

# సైద్ధాంతిక నిబద్ధతకు నిలువుటద్దం

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యునిస్టు నిస్వార్ధ పోరాట యోధుడు చండ్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చండ్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్ధులపై చండ్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితో నైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్ధించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన.పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి, దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరపున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది.బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి.అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు.

కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు.

ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు... ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు. భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినపుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూ ఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ ఉద్యమం విజయవంతం కావడంలో రాజేశ్వరరావు పాత్ర గణనీయం. ఆయన పిత్రార్జిత ఆస్తిలో తన వాటాను పూర్తిగా పార్టీకోసం వెచ్చించారు. పార్టీకి ఆయన విరాళంగా ఇచ్చిన లక్షలాది రూపాయిలతో ఆరోజుల్లో వందలాది ఎకరాలను కొనగలిగి ఉండేవారనేది వాస్తవం.ఆయన ఢిల్లీ వెళ్ళినా,ఎక్కడికి వెళ్ళినా పార్టీ కార్యాలయాల్లోనే బస చేయడం, తన బట్టలను తానే ఉతు క్కోవడం నిరాడంబర జీవితం తానికి ప్రబల నిదర్శనాలు. అక్టోబర్ విప్లవం 60వ వార్షికోత్సవాల సందర్భంగా భటిండాలో జరిగిన పార్టీ మహాసభలో ఆమోదించిన తీర్మానం చరిత్రాత్మకమైనది. రాజేశ్వరరావు సోవియట్ యూనియన్‌లో గోర్బాచెవ్ ప్రవేశపెట్టిన సహకార వ్యవసాయం, కాంట్రాక్ట్ సేద్య విధానాలను రాజేశ్వరరావు సమర్ధించారు. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తరువాత సంభవించిన పరిణామాల పట్ల ఆయన చివరి రోజుల్లో ఎంతో కలత చెందారు. ప్రపంచంలో ఎక్కడ ప్రగతి శీల పోరాటాలు జరిగినా వాటికి ఆయన మద్దతు ప్రకటించేవారు. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు అనేక సమస్యలపై ఒకే అభిప్రాయాన్ని కలిగి ఉన్నప్పటికీ, సిపిఎం వ్యతిరేక ధోరణి వల్ల ఉభయ కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ ప్రక్రియ ఆలస్యమవుతోందని ఆవేదన చెందేవారు. ఆయన ఎన్నో పురస్కారాలను పొందినా,1994 లో పొందిన సోవియట్ యూనియన్ ఆర్డర్ ఆఫ్ లెనిన్ పురస్కారం అత్యంత ప్రతిష్ఠాకరమైనది. సుదీర్ఘకాలం పార్టీకోసం అహర్నిశలు కృషిచేసిన రాజేశ్వరరావు 80 వ ఏట 1994 ఏప్రిల్ 9వ తేదీన హైదరాబాద్‌లో కన్నుమూశారు.

# నీటి పారుదల రంగానికి కెఎల్ రావు ఎనలేని సేవలు

నీటిపారుదల రంగంలో అపర భగీరథుడిగా కీర్తించబడే తెలుగు ప్రజలు గర్వించ దగిన డా. కానూరి లక్ష్మణరావు (జూన్ 6, 1902 – మే 18, 1986) భారత దేశం లోనే గాక ప్రపంచ వ్యాప్తంగా నీటిపారుదల రంగంలో విప్లవాత్మకమైన పనులు చేసిన గొప్ప ఇంజనీరు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య తర్వాత గొప్ప వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు.1902 జూలై 14న కృష్ణా జిల్లా కంకిపాడు గ్రామంలో జన్మించిన కె.ఎల్.రావు మద్రాసు విశ్వ విద్యాలయములో ఇంజ నీరింగు (బీ.ఈ) డిగ్రీ పూర్తి చేసి, గిండీ ఇంజనీరింగు కళాశాల నుండి పోస్టుగ్రాడ్యుయేషన్ చేసి, మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఇంజ నీరింగులో మాస్టరు డిగ్రీ (ఎం.ఎస్.సి ఇన్ ఇంజనీరింగ్) పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. చదువు పూర్తయిన తర్వాత విశాఖ జిల్లా బోర్డు అసిస్టెంట్ ఇంజనీరుగా పని చేశారు. తదనంతరం రంగూన్ కూడా ఉద్యోగం చేశారు. కొంత కాలం తర్వాత రావు గారు గిండీ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశోధ కుడిగా చేరారు. ఇంగ్లండ్ లోని బర్నింగ్ హోమ్ విశ్వ విద్యాలయం నుండి 1939 లో డాక్టరేట్ డిగ్రీ పొందారు. కొంత కాలం పాటు ఇంగ్లాండ్ లో ప్రొఫెసర్ గా పనిచేసిన ఆయన 1946లో భారత దేశం తిరిగి వచ్చి మద్రాసు ప్రభుత్వంలో డిజైన్ ఇంజనీర్ గా చేరారు. 1950 – 54 మధ్యకాలంలో భారత ప్రభుత్వంలో చీఫ్ ఇంజనీర్ గా పని చేశారు.ప్రభుత్వంలో ఇంజనీర్ గా పని చేస్తున్న సమయాన, దేశం లోని అనేక నీటిపారుదల ప్రాజెక్టు లకు నమూనాలు తయారు చేశారు.నాగార్జునసాగర్, పులిచింతల, శ్రీశైలం, శ్రీరాంసాగర్ వంటి ఎన్నో సుప్రసిద్ధ నీటిపారుదల పథకాలకు రూపకల్పన చేశారు. గంగా, బ్రహ్మపుత్ర తదితర నదుల వరదల నివారణకై అనేక సూచనలు సలహాలు ఇచ్చారు. అందులో భాగంగానే గాంధీ సాగర్ , జవహర్ సాగర్ రాణాప్రతాప్ సాగర్ వంటి నిర్మాణాలు సిద్ధం చేశారు.నాటి ప్రభుత్వం నాగార్జున సాగర్, భాక్రానంగల్ ప్రాజెక్ట్, హిరాకుడ్ ప్రాజెక్ట్ విషయంలో పిలిపించిన విదేశీ ఇంజనీర్లు కూడా రావు ను సంప్రదించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. ఇంజనీరింగ్ విషయాలకు సంబంధించి ఈయన రాసిన "ఇండియాస్ వాటర్ వెల్త్" అనే పుస్తకం నేటి తరాల శాస్త్రవేత్తలకు ప్రామాణిక గ్రంథంగా ఉంది. ఉద్యోగ విరమణ అనంతరం నాటి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి పిలుపు మేరకు 1962, 1967 ,1971 లో విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేసి గెలిచారు. నెహ్రూ, శాస్త్రి, ఇందిరా గాంధీ, నేతృత్వంలోని ప్రభుత్వంలో కేంద్ర జలవనరుల శాఖ మంత్రిగా పని చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే గంగా బ్రహ్మపుత్ర నదిలో వర్షాకాలంలో చేరుతున్న నీటిని నిల్వ ఉంచి భారతదేశంలో క్షామ ప్రాంతాలైన మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నీటి సౌకర్యం కల్పించే "నేషనల్ వాటర్ గ్రిడ్" పథకానికి రూపకల్పన చేశారు. 1963లో పద్మభూషణ్, రూర్కీ, ఆంధ్రా మరియు జే ఎన్ టీ విశ్వ విద్యాలయాల డాక్టరేట్లు పొందారు, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ పవర్, అలాగే ఆల్ ఇండియా ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ సాయిల్ మెకానిక్స్ అండ్ జియోటెక్నికల్ ఇంజనీరింగ్ (ఆసియా) వైస్ ప్రెసిడెంట్ గా, రంగూన్ (బర్మా, ఇప్పుడు మయన్మార్)లో ప్రొఫెసర్‌గా, యునైటెడ్ కింగ్‌డమ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేశారు.

# రూఫ్ గార్డెనింగ్ చేద్దాం..!

పర్యావరణ విధ్వంసం కొనసాగుతోంది. భూమాతను కాలుష్య భూతం చుట్టేస్తున్నది. ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాత ఊపిరులను ఆపేస్తున్నాయి. భూమాతకు ప్రకృతి కట్టిన హరిత చీరలు పలుచబడుతున్నాయి. అడవులు తరిగి పోతున్నాయి. కార్చిచ్చులు కమ్మేస్తున్నాయి. గాలి కాలుష్యం ఊపిరితిత్తులను బాధిస్తోంది. నేలంతా నిస్సారమై ఎడారీకరణకు దారులు పడుతున్నాయి. జల వనరులు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండుతున్నాయి. ఇలాగే నేటి తరం నిర్లక్ష్యం చేస్తే రేపటి తరాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని మరిచిపోతున్నాం. మనం చేయవలసిన చిన్న చిన్న పర్యావరణ హిత చర్యలకు శ్రీకారం చుడదాం. మన ఇంటిని కూడా హరిత చీరలతో కప్పేద్దాం. ఇంటి ముందు లేదా ఇంటి వెనక లేదా పైకప్పు (రూఫ్)ను కూడా మొక్కలు నాటి మన గృహాన్ని నందనవనంగా మార్చడానికి కార్యాచరణ మొదలు పెడదాం. ప్రతి ఒక్క గృహ యజమాని విధిగా తన ఇంటి పైకప్పు ప్రాంతంలో మొక్కలు నాటి బహుళ ప్రయోజనాలు పొందాలనే అవగాహన కలిపించడానికి ప్రతి ఏట 06 జూన్ రోజున "ప్రపంచ హరిత పైకప్పు దినం" లేదా ''వరల్డ్ గ్రీన్ రూఫ్ డే''ను పాటించుట ఆనవాయితీగా మారింది. 05 జూన్ రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్న వేళ మరుసటి రోజుననే ప్రపంచ హరిత పైకప్పు దినం రావడం విశేషంగా గుర్తు చేసుకోవాలి. రూఫ్ గార్డెనింగ్‌తో వాతావరణ ప్రతికూల మార్పులను అరికట్టడం, పట్టణాల్లో ఉష్ణోగ్రతలను తగ్గించడం, ఇల్లంతా చల్లదనం ఆవహించడం, పలు రకాల జీవులను ఆవాసాలు ఏర్పడడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం, ఇళ్ల సౌందర్యంగా మారి మానసిక ఉల్లాసం కలగడం, కూరగాయలు లేదా పండ్లు లేదా పూల మొక్కలతో ఆర్థిక వెసులుబాటు కలగడం,కార్బన్ ఉద్గారాల తగ్గడంతో భూతాప అదుపుకు మార్గం సుగమం కావడం, గాలి నాణ్యత పెరగడం, ఎక్కువైన నీటిని తీసుకోవడం, దుమ్ము దూళిని అడ్డుకోవడం, గార్డెనింగ్ పనులతో వ్యక్తిగత ఆరోగ్యం పరిరక్షించబడడం, కార్బన్ డై ఆక్సైడ్‌ను పీల్చుకోవడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి.ఇప్పటికే తమ ఇంటి పైకప్పుల్లో మొక్కలు నాటిన వారు మరింత శ్రద్ధ తీసుకోవాలని, మొదలు పెట్టని వారు నేడే రూఫ్ గార్డెనింగ్ పనులకు శ్రీకారం చుట్టాలని కోరుకుందాం. మన ఇంటి పైకప్పు లేదా రూఫ్‌ను హరిత చీరలతో కప్పేద్దాం. గృహ నిర్మాణ సమయంలోనే రూఫ్ గార్డెనింగ్‌కు అనుకూలంగా నిర్మాణాలు చేపడదాం. మన ఇంటిని నందనవనంగా మార్చుకుందాం. మన ఇంట్లోనే ఆరోగ్యకర కూరగాయలు/పండ్లు/పూలను పండిద్దాం. ప్రతి రోజు మన ఇంటి పైకప్పులో ఉన్న మొక్కలతో ముచ్చట పెడదాం, మానసిక ఆనందాన్ని పొందుదాం, ఇరుగు పొరుగుకు ఆదర్శంగా నిలుద్దాం

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



నారాయణపేట టౌన్ జూన్ 5(వుదయం ప్రతినిధి) రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం లో భాగం గా నారాయణ పేట మండలం లోని ఎక్లస్పూర్ గ్రామం లో రైతు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్రవేత్త డా. జె డి సరిత మాట్లాడుతూ రైతులు వ్యవసాయం లో రసాయణాల వినియోగం తగ్గించుకోవాలని సూచించారు. వాటి స్థానం లో పచ్చిరొట్ట, వానపాముల ఎరువు, జీవన ఎరువులు వాడాలని సూచించారు. పప్పు జాతి పంటల తో పంట మార్పిడి చేయడం ద్వారా అధిక ఆదాయం తో పాటు భూసారం పెంచుకోవచ్చున్నారు. రైతులు రషీదు లను భద్రపరచుకోవడం ద్వారా కష్ట కాలం లో నష్ట పరిహారం పొందవచ్చు అని తెలిపారు. కార్యక్రమం లో నారాయణ పేట ఎంఏఓ బాల దినకర్, ఏవో, బి. రాజేష్,50 మందికి పైగా రైతులు హాజరయ్యారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**: బిజెపి జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు**



మధిర జూన్ 5 (వుదయం ప్రతినిధి) అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిర పట్టణ బీజేపీ అధ్యక్షులు శివరాజు సుమంత్ ఆధ్వర్యంలో గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా మాతృమూర్తి పేరిట మొక్కలు నాటే కార్యక్రమం లో భాగంగా మధిర పట్టణంలో జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరావు శక్తి కేంద్ర పరిధిలో17వ వార్డు లో మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరిట మొక్కలు నాటి వాటిని వ రి ర క్షి న న్రా , వ ర్యా వ ర ణా న్ని కాపాడవలసిందిగా ఖమ్మం జిల్లా బిజెపి జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు, జిల్లా మన్కిబాద్ కన్వీనర్ మర్సకట్ల స్వర్ణకర్, జిల్లా నాయకులు పాపట్ల రమేష్, రఘురామ్ రెడ్డి,పగడాల నాగేంద్రబాబు,బియ్యవరపు రామకృష్ణ, మాదిరాజు సాయిరాం, ఎస్.కె గౌసిద్దీన్, పింజారి ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం...

చంద్రుగొండ,జూన్05వుదయం ప్రతినిధి): పర్యావరణ పరిరక్షణ ప్రతి యొక్కరి బాధ్యత అని చంద్రుగొండ అటవీశాఖ రేంజర్ ఎల్లయ్య స్పష్టం చేశాడు. గురువారం ప్రవంచ వర్యావరణ దినోత్సవం సందర్భంగా రేంజ్ కార్యాలయంలో మొక్కలు నాటి, l ప్రధాన సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజర్ ఎల్లయ్య మాట్లాడుతూ..... ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, కట్టెలతో వంటలు వండే విధనాన్ని పూర్తిగా బంద్ చేయాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మిద్దామని, కాలుష్యం వల్ల అన్ని రకాలుగా



పర్యావరణ దెబ్బతింటోందన్నారు. అనంతరం వృత్తిలో మంచిగా పనిచేసిన విఎస్ఎస్ బాధ్యులను ఘనంగా ఆయన సన్మానించాడు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, విఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు...

# ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలి

**మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి..**

**సిపిఐ,సిపిఎం జిల్లా కార్యదర్శిలు కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు**

**వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో ధర్నా, నిరసన.**



భూపాలపల్లి జూన్05వుదయం ప్రతినిధి): దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బందు సాయిలు డిమాండ్ చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆపరేష న్ కగార్ ను నిలిపివేయాలని కోరుతూ సిపిఐ, సిపిఎం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఉగ్రవాదులతో చర్చలు జరిపిన ప్రభుత్వం అసమానతల కోసం పోరాటం చేస్తున్న మావోయిస్టులను అతి కిరాతకంగా ఎన్కౌంటర్ లో చంపడం దుర్మార్గం అని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకొని మావోయిస్టుల తో శాంతి చర్చలు జరిపి జనజీవన స్రవంతిలో కలిసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే అందుకే మావోయిస్టులను అంతం చేయాలని చూస్తుందని అన్నారు. 2026 లో ఆపరేషన్ కాగర్ పేరుతో మావోయిస్టు లను అంతం చేయాలనే దురుద్దేశంతో బిజెపి ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన చర్యకు పాల్పడుతుందని ఆరోపించారు. మావోయిస్టులు ఈ దేశ పౌరులేనని భారత రాజ్యాంగంలో జీవించే హక్కు ప్రతి మనిషికి కల్పించిందని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి మనిషిని మనిషి చంపుకోవడం ఏంటని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కోరుతున్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో వామపక్ష నాయకులు సోతుకు ప్రవీణ్ కుమార్, క్యాతరాజు సతీష్,వెలిశెట్టి రాజయ్య నేరెళ్ల జోసెఫ్ మాతంగి రామచందర్,శేఖర్, పొన్నగంటి లావణ్య,గోమాత,శ్రావణి,స్వరూప ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జయలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి జూన్05వుదయం ప్రతినిధి): అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జయలక్ష్మి ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు మరియు హాస్పిటల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలకు గ్రామాలలో కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతుల



గురించి శాశ్వత పద్ధతుల గురించి నవ దంపతులకు మరియు ఒక్క బిడ్డ తల్లులకు వేరు వేరు పద్ధతుల గురించి అవగాహన కల్పించాలని సూచించినారు వర్షాకాలం ప్రారంభం అవుతుంది కనుక ఇంటి పరిసరాల్లోని వీధుల్లో నీటి నిల్వలు ఉన్నట్లయితే పంచాయతీ వారికి సమాచారం ఇచ్చి దోమలు మరియు దోమల లార్వాలు నిర్మూలన చర్యలు తీసుకోవాలని . గ్రామస్థాయిలో ఆశా కార్యకర్త కీలకమైన పాత్ర అని తెలియ జేశారు. ఆరోగ్య ఉప కేంద్రాలలో ఆరోగ్య కార్యకర్తలు రక్తపోటు మధుమేహం వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించుటకు గ్రామాలలో విస్తృతంగా క్యాంపులు నిర్వహించాలని తెలియజేసినారు ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ ను సందర్శించి అక్కడ రక్త నమూనాలు టీబి హబ్ కి త్వరగా పంపాలని ల్యాబ్ టెక్నీషియన్ తెలియజేశారు ప్రతి మంగళవారం జరిగే ఆరోగ్య మహిళ క్లినిక్ నందు మండల పరిధిలోని మహిళలందరూ వినియోగించుకునే లాగా అందరికీ సమాచారం అందేలా చూడాలని తెలియజేసినారు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయ్యేలాగా తగు చర్యలు ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు ఇక్కడ అందుతున్న సేవలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేసినారు .

ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ తన్మయి , సిహెచ్ సోమ్లా నాయక్ , డిపిఎమ్ఓ వెంకటేశ్వరరావు, పి హెచ్ ఎన్ ఎస్తేరు రాణి , హెల్త్ ఎడ్యుకేటర్ జయలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ ప్రకాష్ రావు ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు...

# త్రివిధ దళాలకు వందనం తెలుపుతూ మధిర పట్టణంలో తిరంగా ర్యాలీ



మధిర జూన్ 5 (వుదయం ప్రతినిధి) త్రివిధ దళాలు కు వందనం తెలియజేస్తూ దేశావ్యాప్తంగాతిరంగా ర్యాలీలు జరుగుతున్న నేపథ్యంలో మధిర పట్టణంలో పెద్ద ఎత్తున తిరంగ ర్యాలీలో పాల్గొన్న జాతీయవాదులు పురప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయవాదులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మతమడిగి 27మందిని పర్యాటకులను కాల్చి చంపిన ఉగ్ర ముఖలను ఆపిరేషన్ సిందూర్ పేరుతొ శేతృ శిభిరాను ద్వాంసం చేసి, ఉగ్రముఖలను మట్టు పెట్టిన భారత త్రివిధ దళాలు కు వందనం తెలియజేసారు. అదేవిదంగా పురప్రముఖులు డాక్టర్ ఏ.కొండలరావు మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులను మట్టుపెట్టిన సైనికులు కు సెల్యూట్ చేసి భారత్ జోలికొస్తే ఏవిదంగా ఉంటాదో చూపించిన భారత్ సైనికులను అభినందించారు. జాతీయవాదులు గల్లా సత్యనారాయణ, నెల్లూరు కోటేశ్వరరావు, ఎస్కే మహమ్మద్ ముజాయిదిన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ వాదులు ఏలూరి నాగేశ్వరావు, చావా వేణు, చేరుకూరి కృష్ణారావు, రషీద్, గాలిమ్, కురువెళ్ల కృష్ణ, చారుగుండ్ల నరసింహామూర్తి, పల్లపోతు కృష్ణారావు,వంగవీటి రాజశేఖర్, గద్దల నాగరాజు ఆర్మీ,చిలివేరు సాంబశివరావు, వేణు గోపాలరెడ్డి, చంద్రశేఖర్, మండదపు సుబ్బారావు, జ్వాలా నరసింహారావు, రామిశెట్టి నాగేశ్వరావు, శివరాజు సుమంత్,గడ్డం శ్రీహరి, కృష్ణారావు, నూతక్కి నరసింహారావు,కుంచం కృష్ణారావు, మర్సకట్ల స్వర్ణకర్,పాపట్ల రమేష్ వివిధ సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కొత్త లంకపల్లిలో రైతు సదస్సు



సత్తుపల్లి / పెనుబల్లి జూన్ 5 (వుదయం ప్రతినిధి) పెనుబల్లి మండల పరిధిలోని కొత్తలంక పల్లి గ్రామపంచాయతీలో రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆర్ ఐ 2 భాస్కర్ భూ సమస్యల పై భూభారతి కి సాదాబయి నామ సంబంధించి రైతుల వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ అజీజ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ పరిధిలో వనమహొత్సవము



మధిర జూన్ 5 (వుదయం ప్రతినిధి) 100 రోజులు కార్యాచరణ ప్రణాళికలో భాగముగా మరియు ఈ రోజు వరల్డ్ ఎన్విరాన్మెంటల్ రోజు సందర్భంగా వనమహొత్సవం కార్యక్రమం మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంబారుపేట చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ డిఇఇ నరేష్ రెడ్డి, టిఎంసి ఉపేంద్రమ్మ గారు, మెప్మా ఆర్పీ లు, ఎస్ హెచ్ జి సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేట ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు

నారాయణపేట జూన్ 5(వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రంలోని సఖి సెంటర్ ఆవరణలో పర్యావరణ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి సెక్రటరీ వింధ్య నాయక్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం జూన్ 5 రాగానే ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు



చెబుతుంటారు. ఎందుకంటే మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉ ండడం తప్పనిసరి అన్నారు.

కాలుష్యాన్ని తగ్గించాలంటే ఏం చెయ్యాలి? అనే అంశాలపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. సోలార్ పవర్ ఉత్పత్తి పెంచుకోవాలన్నారు. ఇళ్లలో ఎల్ఈడి లైట్ల వాడకం పెరగాలన్నారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్ పక్కాగా అమలు చేసి అడవుల్ని పెంచాలన్నారు. చెట్లను నరికేవాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సఖి సెంటర్ ఆవరణలో న్యాయమూర్తి ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో నందు నామాజీ సీనియర్ అడ్వకేట్ , లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ లక్ష్మిపతి గౌడ్ ,నాగేశ్వరి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ తిరుపతయ్య, ఫారెస్ట్ ఆఫీసర్ ప్రసాద్, షీ టీం భరోసా సెంటర్, పారా లీగల్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ పై అవగాహన సదస్సు



సత్తుపల్లి /పెనుబల్లి జూన్ 5 (వుదయం ప్రతినిధి) పెనుబల్లి రైతు వేదికలో వర్షాకాలం ప్రారంభమవుతున్న సందర్భంగా డిజాస్టర్ పై అవగాహన సదస్సు కార్యక్రమం అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు వర్షాకాలంలో తుఫాన్లు వరదలు వచ్చే అవకాశం ఉందని విద్యుత్ లైను , శానిటేషన్, ముంపు ప్రాంతాలను ముందుగా గుర్తించి ప్రజలకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని, నీటి కలుషితం జరగకుండా చూడాలని, కలరా మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ఆర్డబ్ల్యూఎస్ డీఈ జయలక్ష్మి ఎంపీడీవో డి అన్నపూర్ణ తాసిల్దార్ ఎం పి ఓ ఉపేంద్రయ్య ఏపిఎం జ్యోతి ప్రసన్న ఇంచార్జ్ ఏపీవో మధుసూదన్ మండల వైద్యాధికారులు కిరణ్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు ఏఎన్ఎంలు అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# రైతు ప్రాణం తీసిన పశువుల మేత

నారాయణఖేడ్, జూన్05వుదయం ప్రతినిధి): సదాశివపేటలో దారుణం చోటుచేసుకుంది. కరెంట్ షాక్ తో రైతు గురువారం మృతి చెందాడు. స్థానికుల ప్రకారం.. మెలి లిగిరిపేటకు చెందిన రాజా రెడ్డి తన సొంత పొలంలో డైరీ ఫామ్ ఉన్నందున పశువులకు మేత కోస్తున్నాడు. ఈ క్రమంలో విద్యుత్ సర్వీసు వైరు తెగి పడటంతో రాజారెడ్డికి గాయాలయ్యాయి. గమనించిన చుట్టుపక్కల వారు కుటుంబ సభ్యులకు సమాచారంతో అందించారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్లగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# తల్లిదండ్రులను గౌరవించాలి



నారాయణపేట జూన్ 5(వుదయం ప్రతినిధి) తల్లి తండ్రిని మించిన దైవం లేదని ప్రతి ఒక్క రు తల్లి తండ్రిని గౌరవించి వారి సేవాలు చేసిన వారి జన్మ సార్థకమవుతుందని శ్రీ రాజవిద్యా ఆశ్రమ పిఠాదిపతి వాసు దేవ నంద సరస్వతి స్వామి అన్నారు. గురువారం తెలుగు దేశం పార్టీ నాయకులు గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆయన నూతన స్వగృహంలో స్వామి వారిని పూల మాల శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రామాయణం మహా బారతం భగవద్గీత హనుమాన్ చాలీసాను నిత్యం పఠనం చేసి దర్మ మార్గంలో నడుచుకోన్నప్పుడే మానవ జన్మకు సార్థకత లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పార్లమెంట్ ఇంచార్జ్ వినయ్ మిత్ర యాదవ్, యాదవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శశి కాంత్ యాదవ్, మొగులప్ప, వీరన్న గౌడ్, గడ్డం రాములు, రమేష్,లా లప్ప, సూర్యకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బుచ్చయ్యపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు పంపిణీ

మంచిర్యాల, జూన్05వుదయం ప్రతినిధి): బుచ్చయ్య పల్లి గ్రామపంచాయతీలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచంద్ర సహకారంతో గురువారం కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు పంపిణీ పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్న మల్లయ్య, కర్ణాటక ఓదెలు, జంబోజి రాజ్ కుమార్, జంబోది సాయి, భూడిమే ఓదెలు, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ జాడ మహేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 10 సప్లమెంటరీ పరీక్షలకు 23 మంది గైర్హాజరు

చెన్నూరు, జూన్05వుదయం ప్రతినిధి): పదవ తరగతి సప్లమెంటరీ పరీక్ష రెండో రోజు ప్రశాంతంగా సాగింది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో సెకండ్ లాంగ్వేజ్ కు సంబంధించిన పరీక్షను నిర్వహించారు. ఇందులో 29 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా ఆరుగురు హాజరయ్యారు. మిగతా 23 మంది గైర్హాజరయ్యారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష ముగిసిందని డీఈవో యాదయ్య తెలిపారు.

# పచ్చదనం కోసం ప్రతి అడుగు, ప్రకృతికి మారు పేరు చెట్టు,

**పర్యావరణ పరిరక్షణలో ప్రజల పాత్ర అనివార్యం,**
**మొక్కలు నాటడం, పెంచడం జీవిత చర్యల్లో భాగం చేయాలి,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**

నాగర్ కర్నూల్ జూన్ 05 (వుదయం ప్రతినిధి) ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాగర్ కర్నూల్ పురపాలక సంఘం, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన, ఒక మార్పు – అభివృద్ధికి మలుపు – స్వచ్ఛత పై తొలి అడుగు అనే నినాదంతో గురువారం నాగర్ కర్నూల్ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ ను అరికట్టాలన్న ప్రధాన థీమ్ తో నాగర్ కర్నూల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఒక మార్పు – అభివృద్ధికి మలుపు – స్వచ్ఛత పై తొలి అడుగు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ%ొ% నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకుంటున్నమని,చెట్లు నీడ ఇవ్వడంతో పాటు ఆక్సిజన్ అందిస్తాయని అన్నారు. చెట్లను పెంచడం నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ లో వచ్చే తరం ఆక్సిజన్ పెట్టుకునే స్థాయికి వస్తుందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని అన్నారు. చెట్టు నీడతోపాటు ప్రకృతి సహజమైన ఆక్సిజన్ ను అందిస్తుందని,చెట్టు నీడ వెలకట్టలేనిదని చెట్లు ప్రగతికి మెట్లని ప్రతి ఒక్కరూ చెట్టు ను నాటి సమాజంలో మార్పు తీసుకురావాలని అన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒకేసారి వినియోగించే ప్లాస్టిక్ ను వాడే బదులు జూట్ బ్యాగులను వాడాలన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమి వేసినప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్లాస్టిక్ వినియోగం పై ప్రజలందరూ అవగాహన కల్పించుకొని క్రమక్రమంగా వాడకం తగ్గించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. గుడ్డ సంచులు జ్యూట్ సంచుల వాడకంతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని స్పష్టం చేశారు. ర్యాలీకి హాజరైన మహిళలకు జ్యూట్ సంచులను కలెక్టర్ బహుకరించారు. అధిక సంఖ్యలో మహిళలు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణకు 100,రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి పట్టణంలో మొక్కల పెంపకం తో పాటు ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రకృతి కి మారు పేరుగా ఉండాలంటే ఇక్కడ మనం చెట్లు నాడాలని,కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, పొల్యూషన్ బోర్డ్ కంట్రోల్ అధికారి దివ్య, మెప్మా మేనేజర్ సోఫియా, వివిధ శాఖల అధికారులు స్వయం సహాయక మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని ప్రేమిస్తూ పరిరక్షించుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం ప్రతినిధి) భవిష్యత్ తరాల కోసం పర్యావరణాన్ని ప్రేమిస్తూ పర్యావరణ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహదేవపూర్ ఎఫ్ఆర్ఓ రవి డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ అన్నారు గురువారం మహాదేవపూర్ మండల కేంద్రంలో మహాదేవపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కల్పన ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు దానిలో భాగంగా జాతీయ రహదారిపై ప్లాస్టిక్ ని నివారించాలంటూ ప్లాస్టిక్ వేషధారణతో ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు అనంతరం పంచాయతీరాజ్ అటవీశాఖ రెవెన్యూ శాఖల అధికారులు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ రవి, డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతని పర్యావరణాన్ని ప్రేమిస్తూ రాబోయే తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించే విధంగా కృషి చేయాలని అన్నారు ప్రకృతికి మానవుడికి అవినాభావ సంబంధం ఉందని. అది ఎంత దగ్గర సంబంధమంటే మనిషి ప్రకృతిలో పుడతాడు. ప్రకృతిలో ఆడుతూ పాడుతూ పెరుగుతాడు అని ప్రకృతిని ఉపయోగించుకుంటూ ఎదుగుతాడు అని అన్నారు చివరకు తన స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేయడానికి కూడా సిద్ధపడుతున్నాడని తెలిపారు ఈ వినాశానికి అడ్డుకట్ట వేయడానికే ప్రపంచ దేశాలు ఒక వేదిక మీదకు వచ్చి ఒక్కో సంవత్సరం ఒక్కో దేశంలో మానవ వినాశనానికి గురైన పర్యావరణాన్ని కాపాడడానికి చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించాలని నిర్ణయించిందని దానిలో భాగంగానే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేకించి ఒక రోజు ఏర్పాటు చేస్తే మంచిదన్న ఉద్దేశ్యంతో జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవాలని ప్రపంచ దేశాలు నిర్ణయించాయి అని అన్నారు రాబోయే తరానికి స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంరక్షించాలని, మొక్కలే జీవకోటికి ప్రాణాధారం అని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో డిఆర్ఓ రాజేశ్వర్, ఎఫ్ ఎస్ ఓ వరుణ్,ఆనంద్,తిరుపతి సుమన్, హసన్ ఖాన్, ఫయాజ్ అహ్మద్, అఫ్జల్,ఎఫ్ బి ఓ లు సదానందం, దిలీప్, అంజయ్య, విటల్,సురేందర్ సంజీవ్ అనిల్ రాజశేఖర్ త్రివేణు, గ్రామపంచాయతీ సిబ్బంది రమేష్, ఉజర్ ఖాన్, కేసరి సింగ్, ఖురీబ్, సంతు, అంజి,తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి చేపట్టిన నూతనఆర్ఓఆర్ భూభారతి చట్టం-2025 అమలులో భాగంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.





రంగారెడ్డి జిల్లా జూన్05(వుదయం ప్రతినిధి): గురువారం శంషాబాద్ మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్సి. నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతులతో ముఖాముఖి మాట్లాడివారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంలోని అంశాలనువివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి,రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే ప్రభుత్వం భూభారతిచట్టం అమలు చేస్తోందని కలెక్టర్ స్పష్టం చేశారు. భూ రికార్డులలో పేరుతప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావంతప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామాకేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్–బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణకేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు సదస్సులలో స్వీకరించిభూభారతి కొత్త ఆర్. ఓ. ఆర్ 2025 చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలోవిచారణ జరిపి, నిర్దేశిత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందనితెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఆగస్టు 14వ తేదీ లోపు భుభారతికింద వచ్చిన అన్ని అర్జీలను పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని కలెక్టర్తెలిపారు. నిర్ణీత షెడ్యూల్ ను అనుసరిస్తూ అధికారులు ఉదయం నుండి సాయంత్రంవరకు గ్రామాలలో అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసినదరఖాస్తులను అందజేయడం జరుగుతుందని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ పూర్తయినఅనంతరం క్షేత్రస్థాయి పరిశీలన, విచారణ కోసం వచ్చే రెవెన్యూ బృందాలకురైతులు, ప్రజలు సహకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డులరిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు,సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలుచేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులుతలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీతప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రాజేందర్ నగర్ వెంకట్రెడ్డి, తహసీల్దార్ రవీందర్, రెవిన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల వరకూ రెవెన్యూ సేవలు,

**భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజల అర్జీలపై కలెక్టర్ ప్రత్యక్ష సమీక్ష,**
**భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా రెవెన్యూ సదస్సులు,**
**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



నాగర్ కర్నూల్ జూన్ 05(వుదయం ప్రతినిధి) జిల్లాలోనికల్వకుర్తి మండలం లోని పంజగుల గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును గురువారం ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులను స్వయంగా సందర్శించి, అక్కడ వచ్చిన ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు. అర్జీదారులతో ముఖాముఖిగా చర్చలు జరిపిన కలెక్టర్, వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను సవివరంగా తెలుసుకొని, తక్షణమే పరిష్కరించాల్సిన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, %ొ%. భూ భారతి రెవెన్యూ సదస్సు లో ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయో, అవి ఆన్లైన్లో నమోదు అవుతున్నాయా?, అనే అంశాలపై అధికారులను ప్రశ్నించారు. దరఖాస్తుల నమోదు ప్రక్రియలో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రసీదులు ఇవ్వాలని, సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సదస్సుల హెల్ప్ డెస్క్ లను, నమోదు పత్రాలను, విభజన విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, సమస్యల ప్రకారంగా దరఖాస్తులను వర్గీకరించి, పక్కాగా రికార్డులు తయారుచేయాలని సూచించారు. తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని చెప్పారు. జూన్ 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. భూములపై సమస్యలు ఉన్న ప్రజలు ఈ సదస్సులను వినియోగించుకొని, తమ అర్జీలను సమర్పించాలని ఆయన సూచించారు. భూ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూసే ప్రజలందరూ హాజరై, భూ భారతి రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు, ఏదైనా సమస్య పరిష్కారానికి నిబంధనలు అనుమతించని పక్షంలో, దాని కారణాన్ని దరఖాస్తుదారుడికి స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చూసుకోవాలని ఆదేశించారు రెవెన్యూ సదస్సుల అనంతరం క్షేత్రస్థాయిలో విచారణ అవసరం ఉండే సమస్యలపైనా నిశితంగా దృష్టి పెట్టాలని, వివరాల నమోదు సరిగ్గా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన వారికి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలన్నారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చే ఆర్జీదారులతో సౌమ్యంగా వ్యవహరించాలని, చొరవ తీసుకొని వారికి అవసరమైన సలహాలు, సూచనలను అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి అన్నారు.



మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా జూన్05(వుదయం ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గురువారం శామీర్పేట్ మండలంలోని పొన్నాల గ్రామంలో నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సును కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డితో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారంలో ఎలాంటి అలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించి రైతులకు ప్రభుత్వం పై భరోసా కల్పించాలని, భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించాలని అన్నారు. సదస్సులో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే ఆన్లైన్ లో నమోదు చేయాలని, సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి, సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు. ఈ సదస్సుల ద్వారా రెవెన్యూ రికార్డ్ లను సక్రమంగా నిర్వహించుటకు అవకాశం కలుగుతుందని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులు ఏవిధంగా ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆర్జీలను నిర్దేశిత కోడ్లలో నమోదు చేయాలని, రైతులకు సంబందిత డాక్యుమెంట్లను జతచేయాలని తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురి అయినట్లు దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకోని, ప్రభుత్వ భూముల పరిరక్షణకై పాటుపడాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ఆర్జీలు సమర్పించిన ప్రతి దరఖాస్తుదానికి రశీదులు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ తహాసీల్దారు యాదగిరిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం ఒకే సారి పంపిణీ చేయనున్నందున రేషన్ కార్డ్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్రెడ్డి రేషన్ డీలర్లకు సూచించారు.





మేడ్చల్–మల్కాజ్గిరి జిల్లా. జూన్05(వుదయం ప్రతినిధి): గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని చౌకధరల దుకాణాన్ని పరిశీలించి డీలరు టోకెన్ వ్యవస్థను అనుసరించాలని, ఎంఎల్ఎస్ పాయింట్ల సమన్వయంతో బియ్యం నిల్వల ముందస్తు స్థానాన్ని అనుసరించాలని సూచించారు. మూడు నెలల కాలానికి ఒకేసారి పంపిణీ చేస్తున్నందున ప్రతి షాపులో తగినంత స్టాకును నిల్వలు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని , సరిపడా స్టాక్ లేని యెడల సత్వరమే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి, తెప్పించుకోనుటకు చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం కేశవరం గ్రామంలోని వరి కేంద్రాన్ని, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఈనెల 27న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సర్వసభ్య సమావేశము



నాగర్ కర్నూల్ జూన్ 05 (వుదయం ప్రతినిధి) ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నాగర్ కర్నూల్ జిల్లా సర్వసభ్య సమావేశము జిల్లా కలెక్టర్ మరియు ప్రెసిడెంట్ ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీన జిల్లా కేంద్రంలో జిల్లా సర్వసభ్య సమావేశమును నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి గురువారం నాడుఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా మావేశ మందిరము నందు ఏర్పాటు చేయుటకు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేయనైనది. కావున నాగర్ కర్నూల్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నందు శాశ్వత సభ్యత్వం కలిగిన అందరు సభ్యులు మరియు ప్యాట్రన్, వైస్ ప్యాట్రన్, లైఫ్ అసోసియేట్ సభ్యత్వం కలిగిన సభ్యులందరూ సమావేశమునకు హాజరు కాగలరు.

ఈ సమావేశము నందు రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి జిల్లా చైర్మన్ సూచనలతో కార్యదర్శి రెడ్ క్రాస్ కార్యక్రమాల గురించి వివరించడం జరుగుతుంది. సభ్యులందరూ ఈ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సర్వసభ్య సమావేశానికి విధిగా హాజరై సూచనలు, సలహాలు ఇచ్చి జిల్లా రెడ్ క్రాస్ అభివృద్ధికి సహకరించి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని ఆయన తెలిపారు

# వీర నాగమ్మ దేవాలయ అభివృద్ధికి 80000 విరాళం

**మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్**



వెల్దండ జూన్ 5 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని పొతేపల్లి గ్రామంలో నిర్మించిన వీర నాగమ్మ గుడికి కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ 80,000/–ఎనబై వేల రూపాయలను ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వావిల్ల వెంకటమ్మ,మాజీ ఉపసర్పంచ్ పెద్ద సైదయ్య,గొడ్డేటి సత్యనారాయణ, పత్తి వెంకటయ్య, కొమ్ము వెంకటయ్య, ఉప్పు రాములు, తొడుగుల యాదగిరి,అక్కి తిరుపతయ్య, అక్కి శ్రీనయ్య, అక్కి అల్లాజీ, అక్కి నాగయ్య, అక్కి వెంకటయ్య, అక్కి అంజయ్య, అక్కి శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# సైదాపూర్ ఘటనపై చర్య తీసుకున్న పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్



హుస్నాబాద్ సైదాపూర్ జూన్05(ప్రుదయం ప్రతినిధి): గత నెల 08వ తేదీన సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ గారు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన నివేదిక ఆధారంగా సంబంధిత పోలీస్ సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారుగత నెల 08వ తేదీన సైదాపూర్ పోలీస్ స్టేషన్ ప్రొబెషనరీ ఎస్సై అగస్త్య భార్గవ్ మరియు కానిస్టేబుళ్లు ఆకాష్, అజయ్ రోజువారి విధుల్లో భాగంగా సైదాపూర్ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో హుస్నాబాద్‌కు చెందిన బత్తుల మహేందర్ (తండ్రి మల్లయ్య) ద్విచక్ర వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, మహేందర్ పోలీసులతో వాదనకు దిగి, దుర్భాషలాడుతూ విధులకు ఆటంకం కలిగించాడని కానిస్టేబుల్ అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందిఅదేవిధంగా, వాహనదారుడు బత్తుల మహేందర్ ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ గారికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఏసీపీ హుజురాబాద్‌ను పూర్తి స్థాయిలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి నివేదిక సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు.ఏసీపీ హుజురాబాద్ సమర్పించిన నివేదిక ఆధారంగా, వాహన తనిఖీలు జరుగుతున్నప్పుడు వాహనదారుడు బత్తుల మహేందర్ తన వాహనాన్ని ఎందుకు ఆపారని ప్రశ్నిస్తూ, పోలీసులను దూషిస్తూ, విధులకు ఆటంకం కలిగించారని, ఈ క్రమంలో పోలీసులు మరియు వాహనదారుడికి మధ్య వాగ్వివాదం చోటుచేసుకుందని, పరిస్థితిని అదుపు చేయడానికి పోలీసులు అవసరానికి మించి బలప్రయోగం చేసారని తేలిందన్నారుఅయితే, బాధితుడి నుంచి అందిన ఫిర్యాదు మేరకు బాధితుడికి న్యాయం చేసేందుకు గాను, ఆ రోజు విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు ఆకాష్ మరియు అజయ్‌లపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా వారికి ఛార్జ్ మెమో జారీ చేసి పోలీస్ స్టేషన్ విధులనుండి తప్పిస్తూ హెడ్ క్వార్టర్స్‌కు అటాచ్ చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. ఇక ట్రైనీ ఎస్సై అగస్త్య భార్గవ్‌పై క్రమశిక్షణా చర్యల నిమిత్తం మల్టీ జోన్ ఐజీపీ గారికి నివేదిక కూడా పంపినట్లు తెలిపారుఈ ఘటనపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వార్తల్లో వస్తున్న కథనం పూర్తి అవాస్తవం అని కమిషనర్ స్పష్టం చేశారు. చట్టం ముందు అందరూ సమానమేనని, తప్పు చేసిన వారికీ శిక్ష తప్పదని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ పునరుద్ఘాటించారు.

# న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో మొక్కల నాటిన న్యాయమూర్తి డి వరూధిని.



నర్సంపేట జూన్05(ప్రుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని కోర్ట్ ఆవరణలో 05.06.2025 రోజున పర్యవరణ దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ నర్సంపేట ఆధ్వర్యంలో మండల న్యాయ సేవ సంస్థ చైర్మన్, సబ్ జడ్జి డి.వరూధిని అధ్యక్షతన కోర్ట్ ఆవరణంలో మొక్కలు నాటినారు.

ఈ కార్యక్రమంలో జడ్జి వరూధిని మాట్లాడుతూ అందరు తప్పనిసరిగా మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని నేడు మీరు నాటే మొక్క రేపటి తరాల వారికి ఆరోగ్యాన్ని కాపాడే సంజీవిని అవుతుందని పర్యావరణ సమతుల్య తను కాపాడేది మొక్కలే అని ప్రకృతి బాగున్నప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని సమాజ శ్రేయస్కృతం ప్రతి ఒక్కరు ప్రతి ఇంటిలో ఒక మొక్కను తప్పనిసరిగా పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కే.సంజయ్ కుమార్, కార్యదర్శి మోటూరి రవి, న్యాయవాదులు దాసి రమేష్ , పుట్టపాక రవి, టి.సునీత మరియు కోర్ట్ సిబ్బందీ తదితులు పాల్గొన్నారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్





అందోల్ , జూన్05(ప్రుదయం ప్రతినిధి): ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని సీతానగర్ గ్రామంలో గురువారం మొక్కలు నాటిన మెదక్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎం నగేష్ , ఎంపీడీఓ ఎన్ చంద్రశేఖర్ , తహసిల్దార్ డి మల్లయ్య వారితో కలిసి గ్రామంలో మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, జైపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సుస్మిత డెంటల్, ఫేసియల్ ట్రామా సెంటర్ ను ప్రారంభించిన నాయిని

**–అతిథిగా హాజరైన టీపీసీసీ సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు**





హనుమకొండ, జూన్ 05(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : హనుమకొండలో విజయ టాకీస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సుస్మిత డెంటల్ మరియు ఫేసియల్ ట్రామా సెంటర్ ను గురువారం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అంగరంగ వైభవంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్. మాడిశెట్టి సుస్మిత, డాక్టర్. తోట నాగరాజు దంపతులు తమ వైద్య విద్యను ప్రజాసేవకు అంకితం చేయాలని సంకల్పించడమే అభినందనీయం. వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృక్పథంతో పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలన్న భావన అభినందనీయం అని పేర్కొన్నారు.క్లినిక్ ప్రారంభోత్సవం సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని పూలగజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఈ.వి. శ్రీనివాసరావు,బత్తిని శ్రీనివాస్ రావు ,ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న,కాంగ్రెస్ నేతలు చీకటి ఆనంద్, గోదాసి చిన్న, గోదాసి వీరేశం,మాడిశెట్టి రవి,రాజ్ కుమార్,పోలబోయిన భరత్,బైకని శ్రీధర్, గట్టి కొప్పుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగాపురంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

జనగామ,జూన్05(ప్రుదయం ప్రతినిధి): జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండల పరిధిలోని నర్సింగాపురం గ్రామంలో గురువారం గ్రామ కార్యదర్శి గంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ మరియు ప్లాస్టిక్ నిషేధం కార్యక్రమం నిర్వహించారు. కార్యదర్శి ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్ధాలను వివరించాడు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, వివో ఏలు, నాయకులు, మహిళలు, అంగన్వాడి టీచర్లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ములుగు జిల్లాలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

ములుగు, జూన్05(ప్రుదయం ప్రతినిధి): ములుగు జిల్లాలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు ఫారెస్ట్ అధికారులు ఘనంగా నిర్వహించారు. ములుగు డి. ఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అడవుల పెంపకంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

# కులగణన పారితోషికం ఇవ్వాలని అంగన్వాడీలు ధర్నా



వేంసూరు,జూన్05, (ప్రుదయం ప్రతనిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కులగణన సర్వేను నూటికి నూరుశాతం క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్స్ చేశారు.చేసిన వారికి ఒక్కొకరికి 10 వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన రెమ్యునరేషన్(పారితోషికం) సొమ్ము నెలలు గడిచినా ఇవ్వలేదని,కొన్ని జిల్లాలో ఇచ్చి ఖమ్మంజిల్లా లో,వేంసూరు మండలంలో ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.కార్యాలయంలో అధికారులు భూభారతి గ్రామ సదస్సులలో ఉండటం చేత కార్యాలయ సిబ్బంది శారద కు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో:– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్స్%ఢ% హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సింగపోగు జీవమ్మ, వరకా సుశీల,ఎలిజబెత్, శాంతామణి, నాగేశ్వరీ,రమాదేవి,బానోతు లక్ష్మి,గూగులోతు లక్ష్మి, రత్నకుమారి,పార్వతి, కళావతి,ధనలక్ష్మి,యు. మారేసు,జయకుమారి, ఆనందకుమారి,శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్య నిల్వలపై జిల్లా కలెక్టర్ ఆరా,

**రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన,**

**ధాన్య దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయండి,**

**వర్షాలకు ముందే ధాన్యం దిగుమతి పూర్తి చేయాలి,**

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



కల్వకుర్తి జూన్ 05 (ప్రుదయం ప్రతినిధి) గురువారం నాడు పట్టణంలోని శ్రీ సద్గురు రాఘవేంద్ర పారాబైల్డ్ రైస్ మిల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ %ఔ%.. రైస్ మిల్లు కు రోజుకు ఎంత ధాన్యం చేరుతుందని, రోజు ఎంత మొత్తంలో వచ్చిన వరి ధాన్యాన్ని బియ్యం గా మారుస్తాన్నారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ఉన్న బియ్యం నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. పెండింగ్ ఉన్న సీఎంఆర్ రైస్ ను పెండింగ్ లేకుండా ఎఫ్ సి ఐ కి తరలించాలని యాజమాన్యానికి కలెక్టర్ ఆదేశించారు.
మిల్లకు కొనుగోలు కేంద్రాల నుండి ఎన్ని లారీల ధాన్యం పంపించారు, వాటిని దిగుమతి చేసుకున్నారా, ఎంత పరిమాణంలో మిల్లింగ్ జరిపారు, మిల్లింగ్ చేసిన బియ్యాన్ని ఎలా భద్రపరుస్తున్నారు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. మిల్లులో ఏమైనా తరుగు తీస్తున్నారా అని కలెక్టర్ ఆరా తీశారు. ముందస్తుగానే రుతు పవనాల ప్రవేశంతో వర్షాలు కురుస్తున్నందున ధాన్యాన్ని వెంట వెంట దిగుమతి చేసుకోవాలని మిల్లర్లకు సూచించారు. ధాన్యం నిల్వలను సకాలంలో దించుకోకపోతే వర్షాల వల్ల తడసిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఇప్పటికే 90 శాతానికి పైగా ధాన్యం సేకరణ ప్రక్రియ పూర్తయ్యిందని, చివరి దశలో మిగిలిన ధాన్యం నిల్వలను కూడా సకాలంలో దిగుమతి చేసుకుని సామర్థ్యం మేరకు పూర్తి స్థాయిలో మిల్లింగ్ ప్రక్రియను చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లింగ్ చేసిన బియ్యాన్ని జాగ్రత్తగా భద్రపర్చాలని సూచించారు. మిల్లుల వద్ద ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునే విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం, మిల్లు యజమాని జూలూరి రమేష్ బాబు తదితరులు ఉన్నారు.

# భూ భారతి సదస్సునుపరిశీలించిన కలెక్టర్ మను చౌదరి

హుస్నాబాద్ జూన్05(ప్రుదయం ప్రతినిధి): హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సును జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.
ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూభూ సమస్య కలిగిన ప్రతి ఒక్కరూ మీ గ్రామంలో సదస్సు నిర్వహించే రోజున అర్జీ పెట్టుకోవాలని తెలిపారు. సదస్సులో రెవెన్యూ అధికారులకు మీ సమస్య ఏదైనా సరే క్లుప్తంగా వివరిస్తే సమస్య ఎలా, ఎప్పుడూ, ఎన్ని రోజుల్లో పరిష్కారం అవుతుందో అనే విషయాలను భూ భారతి చట్టం లో పొందుపర్చిన అంశాలు అన్నీ తెలియజేసి సమస్య పరిష్కరిస్తారని తెలిపారు. జిల్లాలో ఈ నెల 20 వరకు నిర్వహిస్తున్న సదస్సుల్లో భూ సమస్య ఉన్న ప్రతి ఒక్కరు పాల్గొనాలని తెలిపారు. భూ స్వాములతో మాట్లాడుతూ వారి సమస్య విని చట్టం ప్రకారం అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భూ సమస్య కలిగిన ఎవ్వరు అధైర్య



పడవద్దని నూతన అర్ ఓ అర్ చట్టం లో ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందనీ సూచించారు.కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో రామ్మూర్తి, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిట్టెం అభిజయ రెడ్డి జన్మదిన వేడుకలు



మరికల్ ధన్వాడ జూన్05(ప్రుదయం ప్రతినిధి): మండల కేంద్రాలలో ఘనంగా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ పిసిసి మెంబర్ చిట్టెం అభి జయ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మరియు చిట్టెం మాధవరెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు మరియు అనంతరం అభి జయ రెడ్డి మొక్కలు నాటారు పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి తమ్ముడు మరియు పేట జిల్లా కాంగ్రెస్ మాజీఅధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ముద్దుల మేనల్లుడు చిట్టెం అభిజయ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి వచ్చి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్యమండల నాయకులు వీరన్న మండల యువ నాయకుడు ఆంజనేయులు పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్ ఆంజనేయులు రామకృష్ణారెడ్డి రాఘవేందర్ మాజీ ఎంపిటిసి సీమ గోపాల్ అంజిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి పాటు అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# మొక్కలతోనే మానవాళి మనుగడ

రామగుండం, జూన్05(ప్రుదయం ప్రతినిధి): మొక్కల ద్వారా మానవాళి మనుగడ సాధ్యమని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ పేర్కొన్నారు. గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా వన మహోత్సవం ర్యాలీ నిర్వహించారు.
మున్సిపల్ కార్యాలయం నుండి తెలంగాణ చౌరస్తా మీదుగా బస్టాండ్ పెద్ద చెరువు కట్ట వరకు ర్యాలీ సాగింది. అనంతరం స్థానిక బస్టాండ్, చెరువు కట్ట వద్ద 200 మొక్కలు నాటారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

సిర్పూర్, జూన్05(ప్రుదయం ప్రతినిధి): పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు గురువారం మొక్కలు నాటారు. ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్పి చిత్తరంజన్, వారి సతీమణి, జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు.

# రైతు మహోత్సవ కార్యక్రమంలో రైతులందరూ భాగస్వామి కావాలి

**కలెక్టర్ మను చౌదరి**

హుస్నాబాద్ జూన్05(ప్రుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో రైతు మహోత్సవం కార్యక్రమంలో రైతులు పెద్ద మొత్తంలో భాగస్వాములై వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు తెలుసుకొని అధిక దిగుబడులు, రాబడిని సాధించే మెలకువలను తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి పిలుపునిచ్చార ఈనెల 6, 7, 8 తేదీలలో రైతు మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించే హుస్నాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీనిలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లానే కాకుండా కరీంనగర్, హనుమకొండ, జనగామ జిల్లాల నుండి రైతులను ఈ కార్యక్రమానికి తీసుకువచ్చి సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానం, సాంకేతికత కూడిన వ్యవసాయం ఏ విధంగా చేయాలి, వాణిజ్య పంటలు ఏ విధంగా ఉంటాయి. ఆయిల్ ఫామ్ పంటలు పండించడం ఎలా అనేవి వర్క్ షాప్స్, డెమో ద్వారా రైతులకు వివరించడం





జరుగుతుందని అన్నారు. ఇలా రైతులే కాకుండా ఫార్మర్స్ ప్రొడ్యూసింగ్ ఆర్గనైజేషన్స్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ కాలేజీల నుండి ప్రొఫెసర్స్, వివిధ వ్యవసాయ సంబంధిత కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ, పశుసంవర్ధక శాఖల అధికారులందరూ ఇందులో భాగస్వాములు అవుతున్నారన్నారు. మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతు వేదిక క్లస్టర్ల నుండి జిల్లాలోని అన్ని రైతు వేదికల ద్వారా రైతులను మొబలైజ్ చేసి 6,7,8 తేదీలలో నిర్వహించే ఈ కార్యక్రమానికి బస్సుల ద్వారా రైతులను తీసుకురావడానికి ఏర్పాట్లు చేస్తున్నాము. అదేవిధంగా ఇక్కడ 134 స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నాము. 6, 7, 8 తేదీలలో రైతులు రాగానే వాటిని సందర్శించి అవగాహన పెంచుకొని, ఫామ్ మెకానైజేషన్ కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయడం జరిగింది. లేటెస్ట్ టెక్నాలజీ పై రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 1000 నుండి 1500 మంది రైతులు సౌకర్యం వంతంగా కూర్చునే సీటింగ్, ఎల్ఈడి స్క్రీన్స్, కూలర్లు, ఏసీ సౌకర్యంతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన రైన్ ప్రూఫ్ జర్మన్ హాంగర్ టెంట్ లో ప్రతి అరగంటకు ఒక సెక్షన్ చొప్పున వర్క్ షాప్ నిర్వహించి వ్యవసాయ సంబంధిత వివిధ అంశాల పైన ఆయా నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు డెమో చూపించడం వారికి అర్థమయ్యే రీతిలో చెప్పడం జరుగుతుందని, రైతులకు త్రాగునీరు, మరుగుదొడ్డి, మధ్యాహ్న భోజనం సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని, వేల మంది రైతులు మరియు ఇతరులు ఈ కార్యక్రమానికి వస్తున్నందున ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా పోలీస్ శాఖకు సూచనలు ఇవ్వడం జరిగింది. విద్యుత్ సరఫరా లో సమస్య రాకుండా విద్యుత్ శాఖ వారికి, ముందస్తు జాగ్రత్తల కోసం ఫైర్ సర్వీస్ వారికి, త్రాగునీరు కోసం ఆర్ డబ్ల్యూఎస్ వారికి, శానిటేషన్ పనుల కోసం మున్సిపాలిటీ, ప్లాస్టిక్ నియంత్రణ కొరకు స్టీల్ ప్లేట్లు మరియు స్టీల్ ప్లేట్లను ఏర్పాటుకు పంచాయతీ సిబ్బందికి, భోజనాల కోసం డిఆర్డిఏ ను ఆదేశించడం జరిగిందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం అందరూ ఈ కార్యక్రమానికి సహకరించి రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు.

మొదటిరోజు 6 ఆరవ తేదీ నాడు 4500 మంది రైతులతో పాటుగా శాస్త్రవేత్తలు, తదితరులు మొత్తం 6500 మంది పాల్గొంటారని, ఏడవ తేదీ నాడు 4,000 మంది, 8 తేదీ నాడు 4000 మందిని అంచనా వేస్తున్నామని, ఈ కార్యక్రమానికి ఇప్పటికే రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా వస్తున్నారని వారితోపాటు ఇతర ప్రజా ప్రతినిధులను కూడా వ్యక్తిగతంగా ఆహ్వానం పలికామని వారి వీలును బట్టి వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, హుస్నాబాద్ ఏసీపి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వ్యవసాయ శాఖ జయింట్ డైరెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు సంబంధిత శాఖల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాసిపేట మోడల్ స్కూల్ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కాసిపేట జూన్ 5 (ప్రుదయం విలేకరి)కాసిపేట మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6 నుండి 9వ తరగతి లో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లలో ప్రవేశాలకు ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ తెలిపారు. 6 నుండి 9వ తరగతులలో ప్రవేశానికి ఆఫ్ లైన్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇతర మండలాల్లోని మోడల్ స్కూల్ లకు ప్రవేశ పరీక్ష రాసి సీటు రాని విద్యార్థులకు కూడా అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇంటర్మీడియట్ లో ఎంపీసీ, బైపీసి, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా ఇంటర్మీడియట్ లో ఎంపిక ఉంటుందని తెలిపారు.

ఇంటర్మీడియట్ బాలికలకు ఉచిత హాస్టల్ వసతి ఉంటుందని, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 13వ తేదీ లోపు నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్యే రేవూరిని మర్యాదపూర్వకంగా కలిసిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కమిటీ.




పరకాల జూన్ 5 (ప్రుదయం ప్రతినిధి): పరకాల మండల ఎరువులు పురుగుమందులు మరియు విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ పరకాల అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని హనుమకొండ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నూతన కమిటీ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లుని ప్రధాన కార్యదర్శి నవత బ్రదర్స్ శివాజీని కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ గార్లని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ... విత్తనాలు ఎరువులు పురుగు మందులు వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించే విధంగా నాణ్యత ప్రమాణాలతో తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని స్థానిక ఎమ్మెల్యేగా నా సహాయ సహకారాలు మీకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ సీడ్స్ వ్యాపారస్తులు పలువురు పాల్గొనడం జరిగింది.

## పేదింటి అమ్మాయి పెళ్లికి 20 వేలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి జూన్ 5 (ప్రుదయం ప్రతినిధి ): మండల కేంద్రం కేసీఆర్ కాలనీలో తన బాల్య మిత్రుడు కోట బిక్షపతి కూతురు హేమలత – శివ వివాహం జరుగుతుండగా, నూతన వధువరులను ఆశీర్వదించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ఆ ధ్వర్యంలో 20000 రూపాయలు ఆర్థిక సహాయం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, సుధాకర్, రామ్, ఫౌండేషన్ ప్రతినిధిలు గాదె రవీందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, చెరుకు రవి, అయిత సారయ్య వెంకటేశం, శ్రీనివాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంట్ సిమెంట్ కంపెనీలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు



కాసిపేట జూన్ 5 (ప్రుదయం విలేకరి)

ప్రపంచ పర్యావరణ దినోత్సవాని పురస్కరించుకుని గురువారం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ (ఆదాని సిమెంట్) వారు కార్మికులతో కలిసి మొక్కలు నాటారు, కాటన్ చేతి సంచులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీ బాల గిరిధర్ మాట్లాడుతూ, ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్లాస్టిక్ నిర్మూలన అనే అంశం తో జరుపుకుంటున్నాము అని, ప్లాస్టిక్ వేస్ట్ అనేది ఒక పెను భూతంగా మారింది అని, దానిని సారి అయిన విదంగా నిర్వహించకపోతే, భవిష్యత్ తరాలకు ఇంకా ప్రమాదం పొంచి ఉంది అని పేర్కొన్నారు. అందరూ తమ వంతుగా తక్కువగా ప్లాస్టిక్ ని ఉపయోగించాలని, మార్కెట్ కి వెళ్ళినపుడు తప్పనిసరిగా చేతి సంచిని తీసుకెళ్లాలని సూచించారు.

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షునికి పరామర్శ

వేములవాడ, జూన్05ప్రుదయం ప్రతినిధి): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షులు మజీద్ గత నెల 12వ తేదీన ప్రమాదవశాత్తు పడిపోయి కుడి కాలు ఫ్రాక్చర్ కావడంతో గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా డబ్ల్యూడబ్ల్యూజే ( ఐజేయు) అధ్యక్షులు దండి సంతోష్ కుమార్ తో పాటు జిల్లా పాలకవర్గం పరామర్శించారు. రాజన్న సిరిసిల్ల ల్లాలోని జర్నలిస్టులు అందరూ బాగుండాలని కోరుకుంటున్నామన్నారు.

## శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.

పరకాల జూన్ 5 (ప్రుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండలం లింగమడుగు పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆరె సంక్షేమ సంఘం కమిటీ సభ్యులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత దూకిరే హంసరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఆరే సంక్షేమ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు.



అంతకుముందు డీజే, కోలాటాలతో ర్యాలీని నిర్వహించారు. శివాజీ మహరాజ్ తన పాలనలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించి, మరాఠా ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించారనిఅన్నారు. భారతదేశ చరిత్రలో ఒక ఆదర్శవంతమైన పాలకుడిగా, అనవమానమైన వ్యూహకర్తగా చిరస్మరణీయుడు అని తెలిపారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశ చరిత్రలో గొప్ప రాజులలో ఒకరు అని,ఆయన కేవలం యుద్ధతంత్రాలలోనే కాకుండా, పరిపాలనా విధానంలో కూడా గొప్ప సంస్కర్త అన్నారు. శివాజీ ప్రజల పాలకుడిగా వ్యవహరించాడు. పరకాల నియోజకవర్గం లో ఆరే సంక్షేమ భవనానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇచ్చాడు. వ్యక్తిగత విలాసాలకు దూరంగా ఉంటూ, ప్రజల శ్రేయస్సు కోసమే కృషి చేశారని,సరళమైన, సమర్థవంతమైన పాలన కొనసాగించాడు అన్నారు.

## విత్తనాల రేట్లు తగ్గించాలంటూ వినతి



జన్నారం, జూన్ 5(ప్రుదయం విలేకరి) విత్తనాల రేట్లు తగ్గించాలంటూ జన్నారం ఏవో సంగీతకు జన్నారం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జాడి గంగాధర్ గురువారం రోజున వినతి పత్రం అందజేశారు. పచ్చి రోటే ఎరువులు,జనుములు, జీలుగులు, పెసర్లు తదితర విత్తనాల రేట్లు ఒకేసారి పెంచడం వల్ల రైతులపై మరింత భారం పడుతుందని వెంటనే పెంచినరేట్లను తగ్గించి రైతులను ఆదుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఆయా రకాల విత్తనాల రేట్లు అధికంగా ఉండడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరల రేట్లను పెంచడం సిగ్గుచేటని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో కొత్తపేట,

హాస్టల్ తండా మాజీ సర్పంచ్ లు మలావత్ ప్రేమ్ సింగ్, బానావత్ సంతోష్, జనుగూరు మల్లయ్య ఉన్నారు.

## బడిబాట కార్యక్రమానీ విజయవంతం చేయాలి మండల స్పెషల్ ఆఫీసర్ అజ్మీర పురుషోత్తం నాయక్

కాసిపేట జూన్ 5 (ప్రుదయం విలేకరి) నేటి నుండి ఈనెల 19వ తేదీ వరకు జరిగే బడిబాట కార్యక్రమానీ విజయవంతం చేయాలని కాసిపేట మండల ప్రత్యేక అధికారి అజ్మీర పురుషోత్తం నాయక్ అన్నారు గురువారం మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన అన్ని శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడి ఈడు గల పిల్లలందరినీ బడిలో చేర్పించేందుకు అందరి కృషి చేయాలని ముఖ్యంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు గ్రామస్థాయిలో కృషి చేయాలని అన్నారు మండల తహసిల్దార్ బోజ్జన్న మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ప్రభుత్వం చేపట్టిన అత్యంత ప్రాధాన్యత గల కార్యక్రమముగా భావించి అన్ని శాఖల వారు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడానికి తమ బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని అన్నారుమండల విద్యాధికారి మాట్లాడుతూ ఈసారి ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల వసతులతో పాటు ఉన్నత పాఠశాలలో డిజిటల్ తరగతులు నిర్వహించబడుతున్నవి అని అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలల్లో



చేర్పించినట్లయితే విద్యార్థులు ఒత్తిడి లేని ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాభ్యసించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు జూన్ 6 వ తేదీ నుండి 19వ తేదీ వరకు నిర్వహించే బడిబాట లో రోజువారీ కార్యక్రమాలను తప్పనిసరిగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్వహించాలని సూచించారు అదేవిధంగా ఉపాధ్యాయులు ఇంటింటి సర్వే నిర్వహించి బడిఈడు గల పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో ఐసిడిఎస్ ఐకెపి శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## టీజీ ఆర్జేసీసెట్ లో ప్రతిభ కనబరిచిన మల్కేపల్లి విద్యార్థులు





కాసిపేట జూన్ 5 (ప్రుదయం విలేకరి) తేలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 35 గురుకుల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికిగానూ ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన టీజీ ఆర్జేసీసెట్ 2025 ఫలితాలు తాజాగా విడుదల కాగా కాసిపేట మండలంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, మాల్కేపల్లి కి చెందిన విద్యార్థులు ఇ. హరీష్ టి. అరవింద్ లు టీజీ ఆర్జేసీ పెద్దపురం క్యాంప్ కోరుట్ల కళాశాల లో సీటును సాధించారు. విద్యార్థులను పాఠశాల హెచ్ఎం ,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు

## ఆసుపత్రి తరలింపు పై సిపిఐఎంఎల్ ఉద్యమం

**పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ**

నారాయణపేట జూన్ 5(ప్రుదయం ప్రతినిధి) జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తరలింపుపై సీపీఐఎంఎల్ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని ఆ పార్టీ మాస్ లైన్ పట్టణ కార్యదర్శి కెంచి నారాయణ అన్నారు. ప్రజలకు అనుకూలంగా ఉండవలసిన ప్రభుత్వ ఆసుపత్రిని దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉంచడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. కాగా జిల్లా కేంద్రంలోనే ఉండవలసిన ఆసుపత్రులను జిల్లా దాటించి దాదాపు పది కిలోమీటర్ల దూరంలో ఉంచడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేద ప్రజలకు వైద్యం దూరం చేసే విధంగా పాలకవర్గం వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లా




ఆసుపత్రిని జిల్లాను దాటించి ఏర్పాటు చేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రి అంటే ప్రజలకు అనుకూలంగా జిల్లా కేంద్రంలోని ఉంచాలని అలాంటిది జిల్లా దాటించి ప్రజలకు వైద్య సౌకర్యాలను దూరం చేస్తుందని ఆయన అన్నారు. నారాయణపేట జిల్లా చుట్టూ పక్కల ఉన్న వివిధ గ్రామాలకు అనుకూలంగా ఉన్న ఈ ఆస్పత్రికి తరలించడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా నడి సెంటర్లో ఉన్న ఆసుపత్రిని అర్ధరాత్రి వేళల్లో అత్యవసర సమయంలో అందరికీ అనుకూలంగా ఆసుపత్రి ఉండేదని ఇప్పుడు అత్యవసర సమయంలో దాదాపు పది కిలోమీటర్ల దూరంలో రోగులను తీసుకువెళ్తే మధ్యలోనే వారి ప్రాణాలు హరించే పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. అత్యవసర సమయంలో చిన్న పిల్లలను రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నీలోఫర్ ఆసుపత్రికి రిఫర్ చేసేవారని అలాంటి పరిస్థితి రాకుండా గతంలో చిన్న పిల్లల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని చిన్నపిల్లల ఆసుపత్రిని తరలించడంతో తీవ్ర ఇబ్బందులు సైతం ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ప్రైవేట్ ఆసుపత్రులను సందర్శించే పరిస్థితి దాపురించిందని ఆయన అన్నారు. నిరుపేదలు ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించి వైద్యం చేయించుకున్న పరిస్థితుల్లో లేరని ఆయన అన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కేంద్రంలో చిన్నపిల్లల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని గమనించని పాలకవర్గం చిన్నపిల్లల ఆసుపత్రి ని సైతం తరలించి తల్లిదండ్రులకు తీరని ఆవేదన చేకూరుస్తుందని ఆయన అన్నారు. అంతేకాక జిల్లాలోని అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వారి నిర్ణయాలు తీసుకున్న తర్వాతనే ఆసుపత్రిని తరలించాల్సి ఉండేదని కానీ అలాంటి నియమ నిబంధనలు పాటించకుండా పాలకవర్గం ఏకపక్ష నిర్ణయాన్ని తీసుకొని ప్రజలకు వ్యతిరేకంగా ఆసుపత్రిలు తరలించి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం వెంటనే స్పందించి జిల్లా ఆసుపత్రి తిరిగి యధా స్థానంలో ఉంచాలని ఆయన కోరారు. లేదంటే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఉద్యమాలు పడతామని ఆయన ఈ సందర్భంగా పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఎమ్మెల్యేకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోత్నక్

భువనగిరి, జూన్05ప్రుదయం (ప్రతినిధి): ఏఐసిసి అబ్జర్వర్, హర్యానా ఇంచార్జ్, మాజీ కల్వకుర్తి ఎమ్మెల్యే, జై బాబు జై భీమ్ జై సబిదాం రాష్ట్ర ఇంచార్జ్ డాక్టర్ వంశీ రెడ్డికి భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్లు ఆయుర్ ఆరోగ్యాలతో ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు ఎదగాలని శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దీవెనలు ఎల్లవేళలా మీపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

### ప్రభుత్వ పథకాలను పేదలకు పారదర్శకంగా అందిస్తాం

మహేశ్వరం,జూన్05ప్రుదయం (ప్రతినిధి): అర్హులైన ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. గురువారం ఆమనగల్లు పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేసి నిర్మాణం పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పేదలకు గూడు కల్పించడమే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని చేపట్టినట్లు వివరించారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్...



కుత్బుల్లాపూర్, జూన్ 5,(వుదయం ప్రతినిధి),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ 191 లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పుచ్చలపల్లిలీలా సుందరయ్య ఫంక్షన్ హాల్ లో పగడాల శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి కుమార్తె రిషితారెడ్డి, కుమారుడు రామి రెడ్డి, పగడాల నాగి రెడ్డి, వసంత కుమార్లు మణికంఠ రెడ్డి, రాచిత్ రెడ్డి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సాంబ శివరెడ్డి, కురుమూర్తి, 191 ఎన్టీఆర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,191 ఎన్టీఆర్ నగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలి.

### ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ.

### మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు.



ఖానాపురం జూన్05(వుదయం ప్రతినిధి): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిర్మించుకోవాలని నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు తెలిపారు. మండలంలోని అయోధ్యనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ%శీ% నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం గ్రామంలోని నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు గుండ్ల యాకన్న, సొసైటీ పర్సన్ మెంబర్ జాడి అచితం, నాయకులు మండల ప్రసాదరావు, జగన్, పెండ్లి రాజు, కార్దురి రాజు, వరద రాజు ఇందిరమ్మ కమిటీ సభ్యులు కోదండ రామాలయం అర్చక స్వామి మాధవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి.



పరకాల జూన్ 5 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండలం అక్కంపేట, పెద్దాపూర్, నీరుకుల్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు మొక్కుపోసే కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

## నేటి నుంచి బడిబాట కార్యక్రమం

మరికల్ మండలజూన్05(వుదయం ప్రతినిధి): కేంద్రంలోని గురువారం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ నేటి నుంచి బడిబాట కార్యక్రమం ఉదయం 9 గంటల ప్రాంతంలో బాలుర ఉన్నంత పాఠశాలలో గ్రామ సభ జరుగుతుందని ఆమె అన్నారు గ్రామస్తులు యువకులు అఖిలపక్ష నాయకులు యువకమండలి వారు అంగన్వాడి టీచర్లు మహిళా గ్రూపులు తోపాటు గ్రామస్తులు అందరు పాల్గొనాలని ఆమె కోరారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ వైస్ చైర్మన్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు.



ఖానాపురం జూన్ 5 వుదయం ప్రతినిధి.

మండలంలోని రాగంపేట గ్రామానికి చెందిన మామిడాల సదయ్యలలిత దంపతుల కుమార్తె వివాహానికి నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు లావణ్యమహేష్ లపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ యూత్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, మాజీ వార్డ్ సభ్యుడు కందుల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిది



జన్నారం, జూన్ 5(వుదయం విలేకరి) ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఇందనపల్లి రేంజ్ అధికారి కారం శ్రీనివాస్ అన్నారు. గురువారం రోజున ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జన్నారం మండలంలోని ఇంధనపల్లి గ్రామంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను అటవీ అధికారులు సేకరించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ మాట్లాడుతూ ప్రజలు పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ కాపాడుకోవాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవతల పునఃప్రతిష్ఠ...

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో గ్రామదేవతల పునఃప్రతిష్ఠ కార్యక్రమం గురువారం అంగరంగవైభవంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈసందర్భంగా విచ్చేసిన గ్రామ ప్రజలు జువ్వాడి కృష్ణారావును శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జనార్ధన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎల్లేటి మహిపాల్ రెడ్డి ఆశిరెడ్డి రాజేశం కృష్ణారెడ్డి సత్తిరెడ్డి దొమ్మటి నరేందర్ దొమ్మటి తిరుపతి అక్షయ్ రాజశేఖర్ రాంమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా "డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్" జన్మదిన వేడుకలు



తుంగతుర్తి/ శాలిగౌరారం, జూన్05(వుదయం ప్రతినిధి): నల్లగొండ జిల్లా , శాలిగౌరారం మండల పరిధిలోని తుడిమిడి గ్రామానికి చెందిన ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్, పవన్ సాయి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, బిసి ఇంటలెక్చువల్ ఫోరం జనరల్ సెక్రెటరీ డాక్టర్ "ఆలేటి శ్రీనివాస్ గౌడ్" జన్మదిన వేడుకలను శాలిగౌరారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అభిమానులు మాట్లాడుతూ..అది తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించి పేదల మన్ననలు పొందుతున్నాడని, అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు చేరువైనడని అన్నారు. ఈ కార్యక్రమంలో బాకీ వెంకటయ్య, సిరుపంగి రాములు, బట్ట సైదులు, వెలమకంటి గిరి, చిలుకూరి స్వామి, బండారు శేఖర్, చలకాని కొమరయ్య, బొల్లికొండ గణేష్, మాధగోని సైదులు, కుంభం నర్సింహ, నరేష్ ,గణేష్, రంగు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం ప్రతినిధి) విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో జూన్ 6 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో "బడిబాట" కార్యక్రమాన్ని జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియచెప్పి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా, అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు. బడిబాటలో నమోదు అయిన విద్యార్థులు వివరాలు ప్రతి రోజు ఆన్లైన్ చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో ఇంచార్జ్ లను నియమించాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిల్లో బడి బాట డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల జాభితా సేకరించి బడి ఈడు వయసున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సమాఖ్యలు సమావేశంలో అవగహన కల్పించాలని, తద్వారా ప్రభుత్వ బడులల్లో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవి రాజేందర్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, రాజరత్నం, వైద్యశాఖ అధికారి డా మధు సూదన్, కార్మిక శాఖ అధికారి వినోదా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేశ్వరి, మండల విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి.



పరకాల జూన్ 5 (వుదయం ప్రతినిధి): ఆత్మకూరు మండలం అక్కంపేట, పెద్దాపూర్, నీరుకుల్ల గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు మొక్కుపోసే కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంతకాల నెరవేరుతుందని, లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చూసుకోవాలని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచిత ఇసుకను పంపిణీ చేస్తామని,ప్రభుత్వ నిబంధన మేరకు సూచించిన విధంగా వివిధ దశలకు ఇంటి నిర్మాణం బిల్లులను చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకోవచ్చని అన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను పంపిణీ చేస్తామనితెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వద్దని, ఎవరైనా తీసుకుంటే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని, పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు.

## పేదవారి ఆత్మగౌరవనికి ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు...

### మల్లాపూర్ మండలం రాఘవపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ...

### పేదవారికి సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం...

### ప్రజాభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం కృషి చేస్తుంది...

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు



కోరుట్ల జూన్ 05 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండల కేంద్రంలో మల్లాపూర్ రాఘవపేట ముత్యంపేట సిర్పూర్ నడికుడ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ పేదవారి ఆత్మగౌరవ ప్రతీక సొంత ఇంటి కల అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అనునిత్యం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజల సొంతింటి కల సహకారం చేయడం కోసమే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం అన్నారు గ్రామాలలో జనాభా ప్రాతిపదికన అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు ప్రొసీడింగ్ పత్రాలు అందుకున్న ప్రతి ఒక్కరూ త్వరగా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని కోరారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్నామన్నారు పేదవారు కూడా సన్న బియ్యంతో కడుపునిండా తినాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తుందన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలన చేసి ఒక్క రేషన్ కార్డును కూడా మంజూరు చేయలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 18 నెలల వ్యవధిలోనే అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు కావున ప్రజలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శాంతియుత వాతావరణం లో బక్రీద్ వేడుకలను నిర్వహించుకోవాలి

### కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి





జయశంకర్ భూపాలపల్లి జూన్ 05(వుదయం ప్రతినిధి)శాంతియుత వాతావరణం లో బక్రీద్ పండుగ వేడుకలను జరుపుకోవాలని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి అన్నారు గురువారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్ లో మహాదేవపూర్ ఎస్సై కే పవన్ కుమార్ ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో పీస్ మీటింగ్ నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బక్రీద్ పండుగ వేడుకలను సంతోషంగా జరుపు కోవాలి అని, పండుగ సందర్భంగా ఎలాంటి హింసకు తావు లేకుండా, శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ నాయకులు ఇర్షాద్, ముజాహిద్ ఖాన్, అస్మత్, అబ్దుల్ మజీద్, తాజుద్దీన్, తో పాటు పలువురు పాల్గొన్నారు.




# బిజినెస్



## భారత్‌కు స్టార్‌లింక్ ఎప్పుడు వస్తుంది?

ఎలోన్ మస్క్ ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రాజెక్టుకు ఆపరేటింగ్ లైసెన్స్ ఆమోదం త్వరలో లభించనుందని కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. ఎలోన్ మస్క్ స్టార్‌లింక్ భారతదేశానికి వస్తుందని చాలా కాలంగా చర్చ జరుగుతోంది. భారతదేశంలో స్టార్‌లింక్ ప్రారంభం గురించి చాలా కాలంగా ఊహాగానాలు ఉన్నాయి. అయితే ఇప్పుడు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా దీనిపై క్లారిటీ ఇచ్చారు. స్టార్‌లింక్ భారతదేశంలో ఎప్పుడు వస్తుంది? దీని గురించి సింధియా ఏం చెప్పారు? ఒక వేళ అందుబాటులోకి వస్తు దీని ధర ఎంత? ఎలోన్ మస్క్ ఉపగ్రహ ఇంటర్నెట్ ప్రాజెక్టుకు ఆపరేటింగ్ లైసెన్స్ ఆమోదం త్వరలో లభించనుందని కమ్యూనికేషన్ శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. టెలికమ్యూనికేషన్ల శాఖ ఇప్పటికే స్టార్‌లింక్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ జారీ చేసిందని ఆయన అన్నారు. ఇప్పుడు ఇండియన్ నేషనల్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్‌నుండి తుది ఆమోదం కోసం మాత్రమే వేచి ఉంది. ప్రస్తుతం రెండు కంపెనీలు వన్ వెబ్, రిలయన్స్ ఉపగ్రహ కనెక్టివిటీ కోసం లైసెన్స్‌లను పొందాయని కేంద్ర మంత్రి అన్నారు. స్టార్‌లింక్ ప్రక్రియ కూడా దాదాపు పూర్తయింది. ఎల్ఓఐ జారీ చేసిన, స్టార్‌లింక్ త్వరలో లైసెన్స్ పొందుతుందని ఆయన నమ్మకంగా ఉన్నారు.

SpaceX భారతదేశంలో తన స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవను ప్రారంభించనుంది. ప్రారంభ ప్రమోషనల్ ఆఫర్ నెలకు $10 కంటే తక్కువ (సుమారు రూ. 840) నుండి అపరిమిత డేటా ప్లాన్‌లను అందిస్తుంది. స్టార్‌లింక్ ఈ చౌకైన ప్లాన్ భారతదేశంలో కస్టమర్లను త్వరగా తీసుకురానుంది. ఇది దాని పోటీదారులైన వన్‌వెబ్, రిలయన్స్ జియో, గ్లోబల్‌స్టార్ వంటి వాటిపై పోటీ పడనుంది. ఈ కంపెనీలన్నీ భారతదేశంలో తమ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి సిద్ధమవుతున్నాయి.స్టార్‌లింక్ అనేది స్పేస్‌ఎక్స్ కంపెనీ ప్రాజెక్ట్. ఇది మొత్తం ప్రపంచానికి హై-స్పీడ్ ఇంటర్నెట్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భూమి దిగువ కక్ష్యలో వందలాది చిన్న ఉపగ్రహాల నెట్‌వర్క్ ద్వారా పనిచేస్తుంది. స్టార్‌లింక్ సేవ సాంప్రదాయ ఉపగ్రహ ఇంటర్నెట్ కంటే వేగవంతమైనది. నమ్మదగినది. ఎందుకంటే దాని ఉపగ్రహాలు భూమికి చాలా దగ్గరగా ఉంటాయి. ఈ సాంకేతికత ముఖ్యంగా గ్రామాలు, మారుమూల ప్రాంతాలలో ఫైబర్ నెట్‌వర్క్‌లు లేదా మొబైల్ టవర్లు చేరుకోలేని ప్రాంతాల్లో ఉపయోగపడుతుంది. సాధారణంగా ఇంటర్నెట్ సౌకర్యం లేని ప్రాంతాలలో కూడా వేగవంతమైన, స్థిరమైన ఇంటర్నెట్‌ను అందించడం స్టార్‌లింక్ లక్ష్యం.






## అమెరికా వృద్ధికి ట్రంప్ దెబ్బ

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆర్థిక విధానాలు ఆ దేశ వృద్ధితో పాటు ప్రపంచ జీడీపీపైనా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ) వెల్లడించింది. ట్రంప్ టారిఫ్‌లతో ఈ ఏడాది ప్రపంచ ఆర్థిక వృద్ధి నెమ్మదిస్తోందని ఓ రిపోర్ట్‌లో తెలిపింది. 2025లో అమెరికా ఆర్థిక వ్యవస్థ పెరుగుదల 1.6 శాతానికే పరిమితం కానుందని అంచనా వేసింది. 2026లో మరింత తగ్గి 1.5 శాతంగా ఉండొచ్చని విశ్లేషించింది. ఇంతక్రితం మార్చిలోని 2.2 శాతం వృద్ధి అంచనాలతో పోల్చితే ఇది చాలా తక్కువ కావడం విశేషం. 2025, 2026లో ప్రపంచ వృద్ధి రేటు 2.9 శాతానికి మందగించొచ్చని తెలిపింది. ఇంతక్రితం ఈ అంచనా వరుసగా 3.1 శాతం, 3 శాతంగా ఉంది. ముఖ్యంగా అమెరికా, కెనడా, మెక్సికో లాంటి ప్రధాన ఆర్థిక వ్యవస్థలు నెమ్మదించడం ద్వారా గ్లోబల్ వృద్ధిపై ప్రతికూల ప్రభావం పడనుంది. "ప్రపంచ దృక్పథం, భవిష్యతు మరింత సవాలుగా మారుతోంది. ప్రస్తుత హెచ్చు సుంకాల స్థాయిలు కొనసాగితే అవి వృద్ధి అవకాశాలను మరింత క్షీణింపజేస్తాయి. పెరుగుతున్న వాణిజ్య అడ్డంకులు, పడిపోతున్న వినిమయం, వ్యాపార విశ్వాసం, కఠినమైన ఆర్థిక పరిస్థితులు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై మరింత భారాన్ని మోపనున్నాయి." అని ఓఈసీడీ పేర్కొంది. ఇటీవలి వారాల్లో అమెరికా వాణిజ్య విధానంలో మరింత గందరగోళం చోటు చేసుకుంది. ఉక్కు సుంకాలను 50 శాతం రెట్టింపు చేయాలని ట్రంప్ నిర్ణయించిన విషయాన్ని గుర్తు చేసింది. "యూఎస్ వాణిజ్య విధాన అనిశ్చితి తీవ్ర స్థాయికి చేరింది. దీంతో ప్రతీ దేశంపై ప్రభావం పడటంతో గ్లోబల్ వృద్ధి రేటు అంచనాలకు కోత పెట్టాం. ఇది బలహీనమైన పెట్టుబడి, వినియోగానికి దారితీసింది మొత్తం ఆర్థిక కార్యకలాపాల సూచికలు దెబ్బతిన్నాయి.
ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతున్నాయి." అని ఓఈసీడీ చీఫ్ ఎకనామిస్ట్ అల్వరో పెరియిరా పేర్కొన్నారు.

## మార్కెట్ కుప్పకూలడం ఖాయం..

### రాబర్ట్ కియోసాకి వార్నింగ్

రచయిత రాబర్ట్ కియోసాకి ఈ వేసవిలో "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" సంభవించే అవకాశం ఉందని హెచ్చరించారు. స్టాక్‌లు, బాండ్లకు బదులుగా బంగారం, వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తులలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. సాంప్రదాయ ఆర్థిక వ్యవస్థ నుండి దూరంగా ఉండి, స్వావలంబన పొందడంపై ఆయన దృష్టి సారించారు. అత్యధికంగా అమ్ముడైన వ్యక్తిగత ఫైనాన్స్ పుస్తకం రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత రాబర్ట్ కియోసాకి "చరిత్రలో అతిపెద్ద మార్కెట్ క్రాష్" ఈ వేసవిలో ప్రారంభమవుతుందని హెచ్చరించారు. పెట్టుబడిదారులను స్టాక్‌లు, బాండ్ల నుండి బయటకు వెళ్లి బంగారం , వెండి, బిట్‌కాయిన్ వంటి ప్రత్యామ్నాయ ఆస్తుల్లో పెట్టుబడి పెట్టుకోవాలని కోరారు. ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ.. "నేను హెచ్చరించలేదని చెప్పకండి. నా పుస్తకం రిచ్ డాడ్స్ ప్రాఫసీ (2013)లో ఊహించినట్లుగా చరిత్రలో అతిపెద్ద క్రాష్ రాబోతోంది. క్రాష్ సమయం ఇప్పుడు, ఈ వేసవి అంతా ఉంటుందని నేను భయపడుతున్నాను." "స్టాక్, బాండ్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు లక్షలాది మంది, ముఖ్యంగా నా తరం బూమర్లు తుడిచిపెట్టుకుపోతారు" అని కియోసాకి హెచ్చరించారు. అదే సమయంలో "ముందుకు సాగే లక్షలాది మంది చాలా ధనవంతులు కావచ్చు, మీకు తెలిసినట్లుగా.. మీరు చాలా ధనవంతులు అయ్యే వారిలో ఒకరిగా ఉండాలని నేను కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. ఈ తిరోగమనం ఈక్విటీలు, బాండ్లకే పరిమితం కాదని కియోసాకి అన్నారు. "ఈ వేసవిలో, స్టాక్, బాండ్, రియల్ ఎస్టేట్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు.. బిలియన్ల మంది బంగారం, వెండి, బిట్‌కాయిన్‌ల వైపు చూస్తారు" అని ఆయన రాశారు. కాగితపు పెట్టుబడుల కంటే భౌతిక ఆస్తులకే తన ప్రాధాన్యతను పునరుద్ఘాటిస్తూ.. రేపు నేను నా స్థానిక బంగారం, వెండి డీలర్ వద్దకు వెళ్లి నిజమైన వెండిని కొనుగోలు చేస్తానని అన్నారు. కియోసాకి తన అనుచరులను తక్షణ చర్య తీసుకోవాలని కోరారు. "వెండి ధర ఔన్సుకు దాదాపు 35 డాలర్లుగా ఉంది, అంటే ప్రపంచంలో ఎక్కడైనా దాదాపు ప్రతి ఒక్కరూ.. ధనవంతులు అయ్యే అవకాశం ఉంది.. లక్షలాది మంది పేదలు అవుతారు." "రేపు మీరు ఏమి చేయబోతున్నారు.. ధనవంతులు అవుతారా లేదా పేదవారు అవుతారా? దయచేసి ధనవంతులు కావడానికి ఎంచుకోండి.

జాగ్రత్తగా ఉండండి." అని అన్నారు. సాంప్రదాయ ఆర్థిక వ్యూహాల నుండి దూరంగా ఉండాలని పిలుపునిస్తూ, ఆస్తుల సేకరణ వ్యవస్థాపకత ద్వారా వ్యక్తులు స్వావలంబన పొందాలని ఆయన కోరారు.




## స్టీల్ 50 శాతం టారిఫ్‌లపై ట్రంప్ సంతకం

అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ చెప్పినంత పని చేస్తున్నారు. తన వాణిజ్య యుద్ధంతో ప్రపంచ దేశాలను బెంబేలెత్తిస్తున్నారు. ఇందులో భాగంగానే స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవలే ప్రకటించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ట్రంప్ బుధవారం సంతకాలు చేశారు. ఇవి తక్షణమే అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. బ్రిటన్‌తో వాణిజ్య ఒప్పందం అమలులో ఉన్న నేపథ్యంలో ఆ దేశానికి మాత్రం 25 శాతం సుంకాలు వర్తిస్తాయని అక్కడి అధికార వర్గాలు తెలిపాయి. స్వదేశీ స్టీల్ పరిశ్రమను బలోపేతం చేయాలన్న ఉద్దేశంతో స్టీల్, అల్యూమినియంపై దిగుమతి సుంకాన్ని 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు గత వారం ట్రంప్ ప్రకటించారు. తమ ప్రభుత్వం నిర్ణయం వల్ల స్థానిక స్టీల్ పరిశ్రమకు మద్దతు లభించనుందన్నారు. అమెరికా స్టీల్ పరిశ్రమ అభివృద్ధి కోసం 14 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెట్టనున్నట్లు చెప్పారు. జపాన్‌కు చెందిన నిప్పాన్ స్టీల్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. స్టీల్ పరిశ్రమలో ఇక నుంచి ఉద్యోగులు తీసివేత ఉండదని, ఔట్ సోర్సింగ్ ఉండదన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఏడాదికి 5 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.40వేల కోట్ల పైగా) విలువ చేసే స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులను భారత్ ఎగుమతి చేస్తోంది. అమెరికా చర్యలు భారత ఉత్పత్తిదారులు,
ఎగుమతిదారుల లాభదాయకతను దెబ్బతీస్తుందని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జిటిఆర్ఐ) వ్యవస్థాపకుడు అజరు శ్రీవాస్తవ ఇంతక్రితం ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్, ఆల్యూమినియంపై ట్రంప్ ప్రతిపాదిత 50 శాతం సుంకాలు ఈ రంగాన్ని దెబ్బతీయనున్నాయని ఇంజనీరింగ్ ఎక్స్‌ఫోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఇఇపిసి) తెలిపింది. బ్రిటన్ నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, స్టీల్‌పై ఉన్న 25 శాతం సుంకాన్ని అమెరికా మినహాయించిన విషయాన్ని ఇవిపిసి అధ్యక్షుడు చద్దా గుర్తు చేశారు. భారత్ కూడా ద్వైపాక్షిక చర్చల ద్వారా ఇలాంటి సానుకూల మినహాయింపును కోరాలని సూచించారు.



## మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు..



ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. పసిడి, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు ఒక్కోసారి తగ్గితే.. మరికొన్ని సార్లు పెరుగుతూ వస్తుంటాయి.. అయితే.. ఇటీవల కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు భారీగా పెరిగాయి.. ఏప్రిల్ నెలలో ఏకంగా లక్ష దాటిన పసిడి ధరలు.. ఆ తర్వాత తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల కాలంలో లక్ష నుంచి 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. ఆ తర్వాత కొన్ని రోజుల్లోనే 99 వేలు దాటింది. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి.. జూన్ 05 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 99,180 ఉండగా.. 22 క్యారెట్ల ధర 90,910 గా ఉంది. 10గ్రాముల గోల్డ్ ధరపై రూ.10 మేర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,02,100లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.99,180గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,13,100లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,180 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.90,910లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,13,100 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,330, 22 క్యారెట్ల ధర రూ.91,060 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,02,100లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,13,100లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.99,180, 22 క్యారెట్ల ధర రూ.90,910 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,02,100 లుగా ఉంది.

## అదానీ ఎయిర్‌పోర్ట్స్ హెూల్డింగ్స్‌కు రూ. 6400 కోట్ల నిధులు

తదుపరి దశ విస్తరణ కోసం వివిధ అంతర్జాతీయ ఆర్థిక సంస్థల కన్సార్షియం నుంచి 75 కోట్ల డాలర్ల (రూ.6,400 కోట్లు) నిధులు సమీకరించినట్టు అదానీ ఎయిర్‌పోర్ట్స్ హెూల్డింగ్స్ లిమిటెడ్ (ఏఏహెచ్ఎల్) ప్రకటించింది. కన్సార్షియంలో ఫస్ట్ అబూ దభీ బ్యాంక్, బార్‌క్లేస్, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకులున్నాయి. 40 కోట్ల డాలర్ల (రూ.3,400 కోట్లు) ప్రస్తుత రుణభారం తగ్గించుకోవడంతో పాటు విమానాశ్రయాల వ్యాపారం, ఈ వ్యాపారానికి అనుబంధంగా గల నాన్ ఏరో వ్యాపారాల విస్తరణకు ఈ నిధులు ఉపయోగించుకోనున్నట్టు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధానంగా అహ్మదాబాద్, లఖ్‌నవ్, మంగళూరు, జైపూర్, గువాహటి, తిరువనంతపురం విమానాశ్రయాలను విస్తరించనున్నట్టు పేర్కొంది. ప్రస్తుతం తమ నిర్వహణలోని విమానాశ్రయాల వార్షిక ప్రయాణికుల రవాణా సామర్థ్యం 9.4 కోట్లుండగా దాన్ని 11 కోట్లకు పెంచుతామని తెలియచేసింది. 2040 నాటికి దశలవారీగా ఈ సామర్థ్యాన్ని 30 కోట్లకు పెంచడం తమ లక్ష్యమని కంపెనీ సీఈఓ అరుణ్ బన్సల్ తెలిపారు. త్వరలోనే ప్రారంభం కానున్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం సామర్థ్యం తొలి దశలో రెండు కోట్లుంటుందని, దశలవారీగా దాన్ని 9 కోట్లకు చేర్చాలనుకుంటున్నామని ఆయన చెప్పారు.



# జాతీయం – అంతర్జాతీయం

## రాహుల్ గాంధీని మందలించిన అలహాబాద్ హైకోర్టు



భారత్ జోడో యాత్ర సందర్భంగా భారతీయ సైనికులను కించపరచే విధంగా వ్యాఖ్యలు చేసినందుకు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని అలహాబాద్ హైకోర్టు బుధవారం నాడు మెత్తగా మందలించింది. 2022లో భారత్ జోడో యాత్ర సందర్భంగా భారత సైన్యం పరువు కు భంగం కలిగించే విధంగా చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లక్నో కోర్టు జారీ చేసిన సమన్లను సవాల్ చేస్తూ రాహుల్ గాంధీ దాఖలు చేసిన పిటిషన్ ను తిరస్కరిస్తూ, అలహాబాద్ హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ఆర్టికల్ 19కింద వాక్ స్వాతంత్రం, భావ ప్రకటనా స్వేచ్ఛకు హామీ ఇస్తుంది.అయితే ఆ స్వేచ్ఛకూ కాస్త పరిమితి ఉంటుంది. భారత సైన్యానికి పరువు నష్టం కలిగించే ప్రకటనలు చేసే స్వేచ్ఛ అందులో లేదని కోర్టు స్పష్టం చేసింది.2022లో రాజస్థాన్ లో మీడియా సమావేశంలో రాహుల్ ప్రసంగిస్తూ, అరుణాచల్ ప్రదేశ్ లో భారత సైనికులను చైనా దళాలు దెబ్బతీస్తున్నాయని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపైనే ఆయనపై పరువునష్టం దావా వేశారు.భారత్ జోడో యాత్ర గురించి ప్రజలు అడుగుతారని, కాంగ్రెస్ పార్టీలో లుకలుకలు, గెహ్లాల్, సచిన్ పైలెట్ గురించి, అడుగుతారని, చైనా 2వేల చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని, 20 మంది భారతసైనికులను చంపిందని, అరుణాచల్ ప్రదేశ్ లో చైనా సైనికులు భారత సైనికులను దెబ్బతీశారని ఈ విషయాలపై ఒక ప్రశ్నకూడా అడగరని, భారతీయ పత్రికలు దీనిని ప్రశ్నించవని రాహుల్ గాంధీ అప్పట్లో మీడియా సమావేశంలో వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఉత్తరప్రదేశ్ లో రాహుల్ పై పరువునష్టం కేసు దాఖలైంది. కింది కోర్టు ఆయనకు సమన్లు జారీ చేసింది. దీంతో రాహుల్ అలహాబాద్ హైకోర్టు ను ఆశ్రయించి, విచారణను, సమన్లను రద్దుచేయాలని కోరారు. బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ ఓ) మాజీ డైరెక్టర్ ఉదయ్ శంకర్ శ్రీవాస్తవ ఈ పరువునష్టం కేసు దాఖలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్ లై చైనా సైన్యం మన సైనికులను దెబ్బతీస్తోందని రాహుల్ గాంధీ పదేపదే చాలా అవమానకరమైన రీతిలో పేర్కొన్నారని ఆయన తెలిపారు. రాహుల్ తన పిటిషన్ లో ఫిర్యాదు చేసినవ్యక్తి భారత సైన్యానికి చెందిన అధికారి కాదని, అందువల్ల బాధితుడు కాదని వాదించారు. అయితే ఆ వాదనను కోర్టు తోసిపుచ్చింది. అతడు కల్నల్ హోదాతో సమానమైన బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ రిటైర్డ్ డైరెక్టర్ కాబట్టి, అతడు ఈ నేరం వల్ల బాధపడిన వ్యక్తి అని కోర్టు అభిప్రాయపడింది.

## జులై 21 నుంచి పార్లమెంట్

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 21 నుంచి ఆగస్టు 12వ తేదీ వరకూ జరుగుతాయి. ఈ విషయాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెణ్ రిజిజూ బుధవారం విలేకరులకు తెలిపారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఈ తేదీలను సిఫార్సు చేసిందని,ఈ మేరకు సమావేశాలను ఖరారు చేశామని ఆయన వివరించారు. ఆపరేషన్ సిందూర్ ఇతర వీషయాలను చర్చించేందుకు వెంటనే పార్లమెంట్ ప్రత్యేక సెషన్ ఏర్పాటు జరగాలని ప్రతిపక్షాలు, ప్రత్యేకించి కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఈ దశలోనే విపక్షాల డిమాండ్ గురించి ఏమి చెప్పకుండా ప్రభుత్వం పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను వెల్లడించింది. మరి ప్రతిపక్షాల డిమాండ్ గురించి ఏం చెపుతారు? అని విలేకరులు ప్రశ్నించగా , అన్ని విషయాలను పార్లమెంటరీ నిబంధనల మేరకు వర్షాకాల సమావేశాల్లోనే చర్చించవచ్చునని మంత్రి జవాబు ఇచ్చారు.

## యూఎస్ అణు ప్రతిపాదనకు ఇరాన్ తిరస్కరణ

అమెరికా అణు ఒప్పంద ప్రతిపాదనను ఇరాన్ సుప్రీం నేత అయాతుల్లా ఖామినేని బుధవారం తిరస్కరించారు. ఇది ఇరాన్ జాతీయ ప్రయోజనాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. తమ దేశం యురేనియం సుసంపన్నతను వదులుకోదని ఉద్ఘాటించారు. అమెరికా మరియు ఇరాన్ మధ్య చర్చల్లో యురేనియం కీలకాంశంగా మారిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణు కార్యక్రమానికి యురేనియం సంపద కీలకమని అన్నారు. దశాబ్దాల నాటి అణు వివాదాన్ని ముగించాలనే అమెరికా ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించడానికి సిద్ధంగా ఉందని సోమవారం ఇరాన్ దౌత్యవేత్త ఒకరు ప్రకటించారు. యురేనియం సంపదపై అమెరికా వైఖరిని సున్నితంగా చేయడం లేదా ఇరాన్ ప్రయోజనాలను పరిష్కరించడంలో విఫలమయ్యే 'ప్రారంభించనిది' అని తోసిపుచ్చారు. శాంతియుత ప్రయోజనాల కోసం అణుసాంకేతికలో ప్రావీణ్యం సంపాదించాలని భావిస్తున్నట్లు ఇరాన్ పేర్కొంటోంది. అయితే ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తోందన్న పాశ్చాత్యదేశాల ఆరోపణలను తోసిపుచ్చింది.

## ఉక్రెయిన్‌కు అండగా బ్రిటన్.. లక్ష డ్రోన్లు అందజేత

ఉక్రెయిన్– రష్యా మధ్య ఉద్రిక్తలు తారాస్థాయికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉక్రెయిన్ దేశానికి బ్రిటన్ అండగా నిలుస్తోంది. 2026 ఏప్రిల్ నాటికి ఉక్రెయిన్‌కు లక్ష డ్రోన్లు అందజేస్తామని హామీ ఇచ్చింది. ఉక్రెయిన్ కు 4.5 బిలియన్ పౌండ్ల మిలిటరీ మద్దతు ఇస్తామని గతంలోనే బ్రిటన్ ప్రకటించింది. అందులో భాగమే ఈ 350 మిలియన్ పౌండ్ల డ్రోన్ ప్యాకేజీ భాగమని పేర్కొంది. స్వతంత్రంగా ఉత్పత్తి చేసిన స్ట్రాటజిక్ డిఫెన్స్ రివ్యూను బ్రిటన్ ప్రభుత్వం ఆమోదించింది. రష్యన్ దురాక్రమణతో సహా ఇతర ముప్పులను ఎదుర్కోవడానికి కీవ్‌కు మిలిటరీ మద్దతు ఇస్తున్నట్లు బ్రిటన్ తెలిపింది. బ్రస్సెల్స్‌లో నిర్వహించనున్న 50 దేశాల ఉక్రెయిన్ డిఫెన్స్ కాంటాక్ట్ గ్రూప్ సమావేశంలో బ్రిటన్ రక్షణ కార్యదర్శి జాన్ హీలీ ఈ ప్రకటన చేయనున్నారు. ఇటీవలే రష్యాలోని వైమానిక స్థావరాలే లక్ష్యంగా ఉక్రెయిన్ భారీగా డ్రోన్ దాడులకు పాల్పడడంతో మాస్కోకు చెందిన 41 యుద్ధ విమానాలు ధ్వంసమయ్యాయి.



## పాకిస్తాన్ ముస్లిం కార్డును తిరస్కరించిన మలేషియా

మీదీ ఇస్లామిక్ దేశమే, మాదీ ఇస్తామిక్ దేశమే అంటూ ముస్లిం కార్డును ప్లే చేసేందుకు పాకిస్తాన్ చేసిన ప్రయత్నాన్ని మలేషియా తిరస్కరించింది. ఆపరేషన్ సింధూర్, టెర్రరిస్ట్ కార్యకలాపాలకు పాక్ మద్దతు ఇస్తున్న విషయాన్ని వివరించేందుకు మలేషియాకు వెళ్లిన సంజయ్ ఝా నేతృత్వంలోని ప్రతినిధి బృందం కార్యక్రమాలను రద్దు చేయాలని మలేషియాపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నించింది. అందుకోసం ముస్లిం కార్డును వాడుకునే యత్నం చేసింది. భారతీయ ప్రతినిధి వర్గం చెబుతున్న విషయాలను పట్టించుకోవద్దని మలేషియాకు నచ్చచెప్పే యత్నం చేసింది పాక్. అయితే మలేషియా ప్రభుత్వం భారత ప్రతినిధివర్గం చేపట్టిన పది కార్యక్రమాలకూ ఆమోదం తెలిపింది. కశ్మీర్ విషయం ఐక్యరాజ్యసమితిలో ఉందని పేర్కొంటూ, ఆపరేషన్ సిందూర్ తో పాటు భారత ప్రతినిధివర్గం చేపట్టే అన్నికార్యక్రమాలను రద్దు చేయాలని పాకిస్తాన్ చేసిన అభ్యర్థనను మలేషియా ప్రభుత్వం పట్టించుకోలేదని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మలేషియాలోని పాక్ రాయబార కార్యాలయం ఇందుకు తీవ్రంగా కృషి చేసింది.సంజయ్ ఝా నేతృత్వంలోని ప్రతినిధివర్గం జపాన్, దక్షిణకొరియా, సింగపూర్, మలేషియాలలో పర్యటన పూర్తి చేసుకుని చివరిగా మలేషియాకు శనివారం నాడు చేరుకుంది.జేడీయూ ఎంపీ సంజయ్ ఝా ఆధ్వర్యంలో మలేషియాకు వెళ్లిన బృందంలో బీజేపీ ఎంపీలు అపరాజిత సారంగి, బ్రిజ్ లాల్, ప్రధాన్ బారుహ్ , హేమంగ్ జోషి, తృణమూల్ కాంగ్రెస్ కు చెందిన అభిషేక్ బెనర్జీ, సీపీఎం ప్రతినిధఇ జాన్ బ్రిట్టాస్, కాంగ్రెస్ కు చెందిన సల్మాన్ కుర్షీద్, మోహన్ కుమార్, ఫ్రాన్స్ మాజీ రాయబారి ఉన్నారు. మాజీ ప్రధాని మహతీరి మొహమ్మద్ కేబినెట్ లోని మాజీ మంత్రి వైబి సిమ్ త్జిత్జిన్ ఆధ్వర్యంలి మలేషియా బృందాన్ని వారు కలిసి, ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణాలు, టెర్రరిజాన్ని నిర్మూలించేందుకు భారత్ సంకల్పాలను వారికి వివరించారు.

## మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌లకు సమన్లు


న్యూఢిల్లీ : ఢిల్లీలోని పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణాల్లో అవినీతికి పాల్పడ్డారంటూ ఇటీవల ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు మనీశ్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లపై కేసు నమోదైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో అవినీతి నిరోధక శాఖ వీరికి సమన్లు జారీ చేసింది. ఈనెల 6న సత్యేందర్, 9న సిసోడియా ఢిల్లీ లోని బ్యూరో కార్యాలయానికి రావాలని అందులో పేర్కొంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం .. ఆప్ ప్రభుత్వహయాంలో సిసోడియా విద్యాశాఖ మంత్రిగా, సత్యేందర్ జైన్ పబ్లిక్ వర్క్ డిపార్ట్‌మెంట్ (పీడబ్లుడీ ) మంత్రిగా ఉన్నారు. వారి నేతృత్వంలో ఢిల్లీలో 12,748 పాఠశాల భవనాలు, తరగతి గదుల నిర్మాణం తలపెట్టారు. ఈ నిర్మాణంలో రూ. 2 వేల కోట్ల అక్రమాలు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. 34 మందికి దీని కాంట్రాక్టులు దక్కగా, వారిలో చాలా మందికి ఆప్‌తో దగ్గర సంబందాలు ఉన్నట్టు తేలింది. నిర్ణీత గడువులోగా నిర్మాణాలు పూర్తి కాకపోగా, భారీగా ఖర్చు చేశారు. తరగతి గదులను 30 సంవత్సరాలు



ఉండేలా కడితే , వాటికి అయిన ఖర్చు మాత్రం చాలా ఎక్కువగా ఉంది. గడువు ప్రక్రియను పాటించకుండా కన్సల్టెంట్లు, ఆర్కిటెక్ట్ లను నియమించుకోవడంతో వ్యయం దాదాపు ఐదు రెట్లు పెరిగిపోయింది.

ఇటీవల సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) ఇచ్చిన నివేదికలో తరగతి గదుల నిర్మాణ ప్రాజెక్టులో అవకతవకలు జరిగాయని పేర్కొంది. కొత్త టెండర్లు తీసుకోకపోవడంతో ఈ ప్రాజెక్టు వ్యయం రూ. 326 కోట్లు పెరిగిందని రిపోర్టులో తెలిపింది. సిసోడియా, జైన్‌లను విచారించేందుకు మార్చిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలపడంతో ఏప్రిల్‌లో వీరిపై కేసు నమోదైంది.

## భారత్‌తో శాంతిచర్చలకు యూఎస్ మధ్యవర్తిత్వం కావాలి



పెహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్ ఉగ్రవాద దాడికి వ్యతిరేకంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్ ద్వారా భారత ఆర్మీ పాకిస్తాన్ ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఆ తర్వాత ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసి ప్రపంచ దేశాలకు తన గళాన్ని వినిపిస్తోంది. ఇప్పటికే పలు దేశాలు ఈ బృందాలు వెళ్లి ఉగ్రవాదంపై భారత వైఖరిని స్పష్టం చేశాయి. ఈ సందర్భంగా పలు దేశాలు భారత్‌కి మద్దతుగా నిలుస్తున్నాయి. ఈ తరుణంలో ఉగ్రవాదానికి కేంద్ర బిందువైన పాకిస్తాన్‌కి ఆందోళన మొదలైంది. ప్రపంచ దేశాలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలవడంతో.. పాకిస్తాన్ ప్రధాని భారత్‌తో సంప్రదింపులు జరిపేందుకు సిద్ధమయ్యారు. శాంతి చర్చల కోసం భారత్‌తో సంప్రదింపులు జరిపేందుకు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా సహాయాన్ని కోరుతున్నారు. ప్రస్తుతం పొరుగున్న భారత్‌తో తలెత్తిన ప్రస్తుత పరిస్థితులను చక్కదిద్దేందుకు ట్రంప్ సహాయాన్ని కోరినట్లు,

ఇరు దేశాల మధ్య సంప్రదింపులను సులభతరం చేయాలని అమెరికాను కోరినట్లు ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబార కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో షెహబాజ్ అన్నారని మీడియా పేర్కొంది.

## కమల్‌హాసన్ రాజ్యసభ నామినేషన్ వాయిదా



న్యూఢిల్లీ : థగ్‌లైఫ్ సినిమా ఈవెంట్‌లో కన్నడ భాషపై మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) పార్టీ అధినేత , ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలపై దుమారం రేగిన సంగతి తెలిసిందే. ఈ భాషా వివాదం నేపథ్యంలో ఆయన రాజ్యసభ స్థానానికి నామినేషన్ దాఖలు చేయడాన్ని వాయిదా వేసుకున్నట్టు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. త్వరలో విడుదల కాబోయే తన చిత్రం థగ్‌లైఫ్ వ్యవహారాలు పూర్తయిన తర్వాతే నామినేషన్ వేయాలని భావిస్తున్నట్టు తెలిపాయి. కమల్ 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. విపక్ష ఇండియా కూటమిలో ఇది భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరి లోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వం లోని కూటమి అంగీకరించింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఈ ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. దీంతో కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే విషయాన్ని డీఎంకే ఎంఎన్ఎం ఇటీవల ఖరారు చేశాయి. ఇటీవల నిర్వహించిన థగ్‌లైఫ్ సినిమా ఈవెంట్‌లో తమిళం నుంచే కన్నడ పుట్టిందని కమల్ వ్యాఖ్యానించడంతో భాషా వివాదం మొదలయ్యింది. కమల్ వ్యాఖ్యలను కన్నడ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో కర్ణాటకలో థగ్‌లైఫ్ చిత్రాన్ని నిషేధించాలని కోరుతూఏ ఆ రాష్ట్ర ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (కేఎఫ్‌సిసీ ) హైకోర్టును ఆశ్రయించింది. ఆ పిటిషన్‌ను మంగళవారం విచారించిన న్యాయస్థానం కమల్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షమాపణ చెబితే అన్నీ పరిష్కారమయ్యేవని వ్యాఖ్యానించింది.దీంతో ఈ చిత్రాన్ని కర్ణాటకలో ప్రస్తుతానికి విడుదల చేయకూడదని కమల్‌హాసన్ నిర్ణయించారు. అనంతరం తన వ్యాఖ్యలను అపార్థం చేసుకున్నారంటూ కేఎఫ్‌సీసీకి కమల్ లేఖ రాశారు. అయితే అందులోనూ సారీ చెప్పకపోవడం గమనార్హం.

### బ్రెజిల్ వేదికగా బ్రిక్స్ సమావేశం.. హాజరకానున్న ప్రధాని

వచ్చే నెలలో బ్రెజిల్‌లో జరిగే బ్రిక్స్ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హాజరుకానున్నారు. ఈ సమావేశానికి రష్యా అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షులు జిన్‌పింగ్‌లతో పాటు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇరాన్, ఈజిప్ట, ఇండోనేషియా నాయకులు హాజరవుతారని భావిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల కూటమి జి–7కు ప్రత్యామ్నాయంగా బ్రిక్స్‌ను అమెరికా భావిస్తోంది.

ఆపరేషన్ సిందూర్ తరువాత జరుగుతున్న ఈ కార్యక్రమానికి మోడీ హాజరుకావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ బ్రిక్స్ సమావేశంలో సీమాంతర ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఉమ్మడి ప్రకటన భారత్‌కు కీలకమైనదిగా అధికారులు భావిస్తున్నారు. బ్రిక్స్

## ఊహించని రీతిలో జనం వచ్చారు

ఊహించిన దానికన్నా ఎన్నోరెట్ల మంది జనం రావడం వల్లనే తొక్కిసలాట ఘటన చోటు చేసుకుందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మీడియా సమావేశంలో చెప్పారు. స్టేడియం కెపాసిటీ 35 వేలు కాగా 2 3లక్షల మంది జనం తమ అభిమాన క్రికెట్ జట్టు విజయోత్సవంలో పాల్గొనడానికి స్టేడియం వద్దకు చేరుకున్నారని ఆయన చెప్పారు. తొక్కిసలాటలో 11 మంది చనిపోయారని, మరో 33మంది తీవ్రంగా గాయపడ్డారని ముఖ్యమంత్రి చెప్పారు. 'ఇది చాలా తీవ్రమైన దుర్ఘటన. దాదాపు 14 మంది ఔట్‌పేషంట్లుగా చికిత్స తీసుకున్నారు. నేను బౌరింగ్ ఆస్పత్రిని సందర్శించి క్షతగాత్రులను పరామర్శించాను. ఇలాంటి ఘటన ఇంతకు ముందు ఎన్నడూ జరగలేదు. ఘటనపై ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేస్తోంది' అని ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో చేసిన ప్రకటనలో తెలిపారు. 'జనం ఊహించినదానికన్నా ఎన్నో రెట్లు ఎక్కువ మంది వచ్చారు. విధాన సౌధ ముందు దాదాపు లక్ష మంది జనం చేరారు. అయితే అక్కడ ఎలాంటి ఘటనా చోటు చేసుకోలేదు. అయితే చిన్నస్వామి స్టేడియం వద్దనే మరణాలు సంభవించాయి. కర్నాటక క్రికెట్ అసోసియేషన్ కానీ, ప్రభుత్వం కానీ ఎవరు కూడా ఇంత మంది జనం వస్తారని భావించలేదు. స్టేడియంలో 35 వేల సీటింగ్ కెపాసిటీ ఉంది. అంతకంటే కాస్త ఎక్కువ మంది వస్తారని మేము అనుకున్నాం. అయితే దాదాపు 2 3లక్షల మంది అక్కడ గుమికూడారు' అని ముఖ్యమంత్రి చెప్పారు.

## రెండు దశల్లో జనగణన
### జనగణనతోపాటే కులగణన కేంద్రం ప్రకటన

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన దేశ జన గణన బృహత్తర కార్యక్రమ ఆరంభ ప్రకటన వెలువరించింది. భారతదేశ 16వ జ నాభా లెక్కలు (సెన్సస్) ఈసారి కులాల వారి జనాభా లెక్కింపులతో పా టు చేపడుతారని బుధవారం నాటి అధికారిక ప్రకటనలో తెలిపారు. 20 27 జనవరి 1 నుంచి ఈ ప్రక్రియ చేపడుతారని వివరించారు. ఇక ఈ జనగణనకు పేర్ల నమోదు సంబంధిత రెఫరెన్స్ తేదీని 2026 అక్టోబర్ 1గా ఖరారు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంలో జనగణన అందులోనూ ఈసారి కులాల వారిగా లెక్కింపు అనేది అత్యంత కిలక పరిణామం కానుంది. రెండు దశల్లో ఈ కార్యక్రమం సాగుతుంది. మంచు ఎక్కువగా కురిసే లద్ధాక్ ఇతర ప్రాంతాలలో ఈ జనాభా లెక్కల కార్యక్రమాన్ని 2027 మార్చి 1 నుంచి వేసవి కాల ఆరంభ దశలో చేపడుతారని ప్రకటనలో తెలిపారు.

## 19 దేశాలకు షాకిచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్..

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన మొదటి పదవీకాలాన్ని గుర్తుకు తెస్తూ మరోసారి కీలక నిర్ణయం తీసుకున్నారు. జాతీయ భద్రతను ప్రధాన కారణంగా చూపుతూ, 19 దేశాల పౌరులు అమెరికాలోకి ప్రవేశించడంపై కొత్తగా కఠినమైన ప్రయాణ ఆంక్షలు విధిస్తూ బుధవారం ఉత్తర్వులపై ఆయన సంతకం చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం, 12 దేశాల పౌరులు అమెరికాలో ప్రవేశించడంపై పూర్తి నిషేధం అమల్లోకి రానుండగా, మరో 7 దేశాల వారికి పాక్షిక పరిమితులు వర్తిస్తాయి. పూర్తిస్థాయి ప్రయాణ ఆంక్షలు ఎదుర్కొంటున్న దేశాల జాబితాలో ఆఫ్ఘనిస్థాన్, బర్మా, చాద్, రిపబ్లిక్ ఆఫ్ కాంగో, ఈక్వటోరియల్ గినియా, ఎరిట్రియా, హైతీ, ఇరాన్, లిబియా, సోమాలియా, సుడాన్, యెమెన్ ఉన్నాయి. అలాగే బురుండి, క్యూబా, లావోస్, సియెర్రా లియోన్,



టోగో, తుర్క్‌మెనిస్థాన్, వెనిజులా దేశాల పౌరులు అమెరికాలోకి ప్రవేశించే విషయంలో పాక్షిక పరిమితులను ఎదుర్కోనున్నారు. 2025 జనవరి 20న ట్రంప్ తిరిగి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే జారీ చేసిన కార్యనిర్వాహక ఉత్తర్వు 14161 ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు శ్వేతసౌధం వెల్లడించింది. తీవ్రవాదం, జాతీయ భద్రతతో సహా వివిధ దేశాల వల్ల అమెరికాకు పొంచి ఉన్న ముప్పుపై సమగ్రమైన అంచనా వేసిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపింది. సందర్శకులు, వీసా దరఖాస్తుదారుల నేపథ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించడం అసాధ్యంగా ఉన్న దేశాలను గుర్తించాలని, అలాంటి దేశాలు జాతీయ భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉందని ఆ కార్యనిర్వాహక ఉత్తర్వు సంబంధిత ఏజెన్సీలను ఆదేశించింది.

# చక్కని ఆరోగ్యం

## ఈ రోగం తెలియకుండానే కాటేస్తుంది..


భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది.. కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు. భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫ్యాటీ లివర్ వ్యాధి కేసులు భారీగా పెరుగుతున్నాయి. చాలా సందర్భాలలో, ఫ్యాటీ లివర్ ప్రారంభ లక్షణాలు గుర్తించబడవు.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వ్యాధి తీవ్రమయ్యే అవకాశం పెరుగుతుంది.. కొన్ని సార్లు వైద్య అత్యవసర పరిస్థితి కూడా ఏర్పడవచ్చు.. ఫ్యాటీ లివర్ (కొవ్వు కాలేయం) అంటే కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం.. చాలా మందిలో దీని లక్షణాలను త్వరగా గుర్తించలేము.. కానీ కొన్నిసార్లు కడుపు నొప్పి, నీరసం, అలసట వంటి లక్షణాలు కనిపించవచ్చు. కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం వల్ల కాలేయం వాపుకు.. మచ్చలకు దారితీస్తుంది.. ఇది తీవ్రమైన సందర్భాల్లో కాలేయ వైఫల్యానికి దారితీయవచ్చు. అయితే.. ఫ్యాటీ లివర్ ను రెండు రకాలుగా విభజిస్తారు.. నాన్–ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది ఆల్కహాల్ తక్కువగా తీసుకోవడం లేదా తాగని వారిలో కనిపిస్తుంది.. ఇది



కాలేయంలో కొవ్వు పేరుకుపోవడానికి కారణమవుతుంది. ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్.. ఇది అధికంగా ఆల్కహాల్ తాగేవారిలో కనిపిస్తుంది. ఊబకాయం, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక ఆల్కహాల్ వినియోగం, కొన్ని రకాల మందులు దీనికి ప్రధాన కారణం.. ఫ్యాటీ లివర్ అనేది ఒక వ్యాధి.. కావున దీని ప్రారంభ లక్షణాలను తెలుసుకోవాలి. మీకు కడుపులో కుడి వైపున నొప్పి ఉండి, అది చాలా కాలం పాటు కొనసాగితే, అది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదంటున్నారు వైద్య నిపుణులు.. ఫ్యాటీ లివర్ యొక్క ప్రారంభ లక్షణాల గురించి మాట్లాడుకుంటే.. మొదట మీకు కడుపులో కుడి ఎగువ భాగంలో నొప్పి అనిపించవచ్చు. ఇది ప్రారంభంలో తేలికగా ఉంటుంది. కాలేయంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం వల్ల వాపు వస్తుంది.. దీనివల్ల కడుపులో కుడి ఎగువ భాగంలో తేలికపాటి లేదా మితమైన నొప్పి వస్తుంది. ఈ నొప్పి నిరంతరం కొనసాగవచ్చు లేదా అప్పుడప్పుడు పెరుగుతుంది. కొన్నిసార్లు సూది గుచ్చినట్లుగా నొప్పి కూడా అనిపించవచ్చు. మీ ఆకలి తగ్గిపోయి, మునుపటితో పోలిస్తే బరువు తక్కువగా ఉంటే.. ఇది ఫ్యాటీ లివర్ లక్షణం కావచ్చు. ఫ్యాటీ లివర్ జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. దీనివల్ల ఆకలి తగ్గుతుంది. దీనితో పాటు, బరువు తగ్గడం కూడా ఉండవచ్చు.. కానీ ఈ లక్షణం అందరికీ కనిపించదు. కొంతమందిలో ఫ్యాటీ లివర్ లక్షణాలు తీవ్రంగా ఉంటాయి. శరీరంలో బిలిరుబిన్ పెరుగుదల వల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. ఇది లివర్ హెపటైటిస్ ప్రారంభ లక్షణం కావచ్చు. దీనిని విస్మరించకూడదు. కొవ్వు కాలేయం (ఫ్యాటీ లివర్) కొంతమంది శరీరంలో ద్రవ సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీని వలన కాళ్ళలో వాపు వస్తుంది. ఒక వ్యక్తి కాళ్ళలో వాపు ఉండి.. అది సుధీర్ఘకాలంపాటు కొనసాగితే, ఈ సందర్భంలో వైద్యుడిని సంప్రదించాలి.

## ఊపిరితిత్తులలో కఫం క్లీన్ అవ్వాలా..

## ఈ ఇంటి చిట్కాలు పనిచేస్తాయి!



మారుతున్న వాతావరణం, అనారోగ్యం.. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతులో కఫం, శ్లేష్మం వంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. ఊపిరితిత్తుల్లో పేరుకుపోయిన కఫం శ్వాస తీసుకోవడాన్ని కష్టతరం చేస్తుంది. దీనికి తక్షణ ఉపశమనం పొందడానికి మందులతో పాటు కొన్ని అద్భుతమైన సహజ సిద్ధమైన ఇంటి చిట్కాలున్నాయి. మారుతున్న వాతావరణం మన ఆరోగ్యంపై నేరుగా ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా ఈ రోజుల్లో వాతావరణం తరచుగా వేడిగా, కొన్నిసార్లు అకస్మాత్తుగా వర్షాలు పడటంతో రోగనిరోధక శక్తి బలహీనపడి, త్వరగా అనారోగ్యానికి గురవుతున్నాం. ఉష్ణోగ్రతలో ఆకస్మిక మార్పులు శ్వాసకోశ వ్యవస్థను ప్రభావితం చేసి, జలుబు, ఫ్లూ వంటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతాయి. దీనివల్ల జలుబు, ముక్కు దిబ్బడ, గొంతు నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లాంటి సమస్యలు వస్తాయి. ఈ సమస్యలను సమర్థవంతంగా తగ్గించుకునేందుకు కొన్ని సహజ పద్ధతులు ఉన్నాయి. అల్లం: ఇది వాయుమార్గాల్లో వాపును తగ్గించి, కఫం పలుచబడటానికి సహాయపడుతుంది. పసుపు: దీనిలోని యాంటీఆక్సిడెంట్ గుణాలు శరీరంలో మంటను తగ్గించి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తేనె: తేనె సహజ కఫహర గుణాలను కలిగి ఉంటుంది. వెల్లుల్లి: ఇది శ్వాసకోశాన్ని శుభ్రం చేసే శక్తిని కలిగి ఉంది. మీ ఆహారంలో వెల్లుల్లిని చేర్చుకోవడం మంచిది. తేనె, నీళ్లతో చికిత్స: గోరువెచ్చని నీటిలో తేనె, చిటికెడు నల్ల మిరియాల పొడి, కొద్దిగా ఏలకుల పొడి కలిపి తాగడం వల్ల శరీరంలో పేరుకుపోయిన కఫం పలుచబడుతుంది. రోజుకు నాలుగు లేదా ఐదు సార్లు దీనిని తీసుకోవడం వల్ల గొంతు సమస్యలు, ఊపిరితిత్తులలో పేరుకుపోయిన కఫం తగ్గుతుంది. ఆవిరి పీల్చడం: ఆవిరి పీల్చడం వల్ల వాయునాళాలు తేమగా మారతాయి. దీంతో కఫం సులభంగా బయటకు వస్తుంది. వేడి నీటిలో కొన్ని చుక్కల యూకలిప్టస్ నూనె కలిపి ఆవిరి పీల్చడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. మూలికా టీ: పుదీనా, సేజ్ లాంటి మూలికలతో తయారుచేసిన టీ కఫం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. అవి శ్వాసకోశాన్ని శుభ్రం చేస్తాయి. కొవ్వు, చక్కెర, చల్లని ఆహార పదార్థాల తీసుకోవడం తగ్గించండి.

## ఆరోగ్య చింతలన్నీ తీర్చే చింతాకు..

వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ బాల్యంలో అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. మనలో చాలా మందికి చిన్న తనంలోని మధుర స్మృతుల్లో చింతకాయలకు ప్రత్యేకమైన స్థానం ఉంది. వేసవిలో చింత కాయలు కోసి జేబులో నింపుకుని తినడం.. ఆనక పళ్లు పులిసి భోజనం చేయలేక ఇబ్బంది పడటం దాదాపు ప్రతి ఒక్కరికీ అనుభవమే. అయితే చింతకాయలేకాదు. చింతాకు మీరెప్పుడైనా తిన్నారా? ముఖ్యంగా చింతాకు పలు రకాల ఆరోగ్య సమస్యలకు దివ్యౌషధంలా పనిచేస్తుందట. ముఖ్యంగా మలేరియా, డయాబెటిస్, రక్తహీనత వంటి పలు ఆరోగ్య సమస్యలను నివారించే శక్తి వీటికి ఉంటుంది. ఇక వచ్చేది వర్షాకాలం కాబట్టి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మందులకు బదులు



ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా సురక్షితంగా ఉండొచ్చు. చింతాకు వర్షాకాలంలో వచ్చే ఆరోగ్య చింతలన్నీ తీరుస్తుందని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. చింత ఆకుల రసం మలేరియాకు కారణమయ్యే ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి, ఈ ఆకుల రసాన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మలేరియా రాకుండా నిరోధించవచ్చు. మధుమేహం ఉన్నవారు తమ ఆహారంలో చింతాకులను చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. ఇందులో ఉండే సహజ పదార్థాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. చింతాకులు శరీరానికి ఉత్తేజాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయి. అవి రక్తహీనత, అలసట వల్ల కలిగే వ్యాధుల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాకుండా ఈ ఆకుల నుంచి తయారుచేసిన కషాయం లేదా రసం తాగడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చింతాకులలో విటమిన్ సి (ఆస్కార్బిక్ ఆమ్లం) పుష్కలంగా ఉంటుంది. ఇది స్కర్వీ అనే వ్యాధిని నివారిస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే మలినాలు, ఇన్ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. గాయాలు లేదా చర్మ ఇన్ఫెక్షన్లపై చింతపండు ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి వేగంగా నయం అవుతాయి. ఇందులో ఉండే క్రిమినాశక లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి. చింతపండు రసం తీసుకోవడం వల్ల పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తి పెరుగుతుంది. ఇది పాల నాణ్యతను కూడా మెరుగుపరుస్తుంది. ఇది శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలకు కూడా సహాయపడుతుంది. చింతపండు ఆకులు పీరియడ్స్ సమయంలో నొప్పి, అసౌకర్యం నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఈ ఆకులను ఆహారంలో తీసుకోవడం వల్ల గర్భాశయ నొప్పి కూడా తగ్గుతుంది. దీనితో పాటు చింతపండు ఆకులు మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఆకులు మూత్ర నాళాన్ని శుభ్రంగా ఉంచడంలో, మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడంలో సహాయపడతాయి. చింతపండు ఆకులు శరీరంలో వాయువు, పిత్తం, కఫం సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి.

## ఈ పండ్లను రాత్రిపూట ముట్టుకోకండి..?

ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు చాలా ముఖ్యమైనవి. కానీ అన్ని పండ్లను ఎప్పుడైనా తినొచ్చు అనుకోవడం తప్పు. ముఖ్యంగా రాత్రివేళల్లో కొన్ని పండ్లు తినడం వల్ల మన ఆరోగ్యానికి మంచిది కాదు. సిట్రస్ పండ్లు.. నారింజ, బత్తాయి, నిమ్మకాయ వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇవి మన శరీరానికి మంచి యాంటీఆక్సిడెంట్ లా పనిచేస్తాయి. కానీ రాత్రి పడుకునే ముందు తింటే ఎసిడిటీ ఎక్కువయ్యే అవకాశం ఉంది. కడుపులో మంటగా అనిపించవచ్చు. అందుకే వీటిని నిద్రపోయే ముందు తినకూడదు. పుచ్చకాయలో నీరు చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది వేసవిలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. కానీ రాత్రి సమయంలో తింటే నిద్రకు ఇబ్బంది కలగవచ్చు. మూత్రం ఎక్కువగా వస్తుంది కాబట్టి నిద్రలో లేవాల్సి వస్తుంది. దీనివల్ల నిద్ర సరిగ్గా పట్టదు. అరటి పండులో కార్బోహైడ్రేట్లు, సహజమైన చక్కెరలు ఎక్కువగా ఉంటాయి. ఇవి శక్తిని ఇస్తాయి. కానీ రాత్రివేళ తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల నిద్ర పట్టకపోవచ్చు. శరీరం ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోవాలంటే.. అరటి పండు వంటివి దూరంగా ఉంచడం మంచిది. చెర్రీలలో మెలటోనిన్ ఉండటం వల్ల నిద్రకు సహాయం చేస్తాయని అనుకుంటారు. కానీ వాటిలో ఉండే చక్కెరలు కొన్నిసార్లు అరుగుదలకు సమస్యలు కలిగించవచ్చు. కడుపులో ఇబ్బంది కలగవచ్చు. అందుకే చెర్రీలను రాత్రివేళల్లో తక్కువగా తినడం మంచిది. పైనాపిల్ తినడం వల్ల కడుపు శుభ్రంగా ఉండటం సహజమే. కానీ ఇది కొంతమందిలో గ్యాస్, అజీర్ణం



వంటి సమస్యలకు కారణం కావచ్చు. రాత్రి పడుకునే ముందు తింటే ఇది కడుపులో ఇబ్బందిని కలిగించే అవకాశం ఉంది. అలాంటి సమయంలో దీన్ని తినకపోవడం మంచిది. ద్రాక్ష పండ్లలో సహజంగా షుగర్ ఉంటుంది. ఇవి శరీరానికి కొద్దిగా శక్తిని ఇస్తాయి. అయితే నిద్రకు ముందు వీటిని తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగిపోవచ్చు. దీని వల్ల నిద్ర సరిగ్గా పట్టదు. వేసవిలో అందరూ ఇష్టపడే మామిడి పండ్లలో షుగర్ స్థాయి ఎక్కువగా ఉంటుంది. రాత్రిపూట ఈ పండ్లను ఎక్కువగా తీసుకుంటే శరీరంలో వేడి పెరగడం, షుగర్ స్థాయిలు పెరగడం వంటి సమస్యలు రావచ్చు. ఆరోగ్యంగా జీవించాలంటే సరైన సమయంలో సరైన ఆహారాన్ని తీసుకోవడం చాలా ముఖ్యం. రాత్రి వేళల్లో తేలికగా.. త్వరగా అరిగే ఆహారాన్నే తీసుకోవడం మంచిది. పైన చెప్పిన పండ్లను ఎక్కువగా లేదా తక్కువగా తినాలన్నా.. రాత్రి పడుకునే ముందు కాకుండా కొంచెం ముందుగానే తినడం మంచిది.

## ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు..!



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు.

ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ A, విటమిన్ C, కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రొటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి.

## ఖాళీ కడుపుతో ఈ నీళ్లు తాగండి..



ప్రతి రోజు పొద్దున్నే నిద్ర లేవగానే మన శరీరాన్ని శుభ్రం చేసుకోవడానికి కొన్ని సహజమైన పదార్థాలు తీసుకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి వాటిలో ఒకటి కొత్తిమీర. మన వంటగదిలో ఎప్పుడూ ఉండే ఈ కొత్తిమీర ఆకులను నీటిలో మరిగించి తాగితే చాలా ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని పరిశోధనలు చెబుతున్నాయి. కొత్తిమీర ఆకులలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఐరన్, పొటాషియం, ఫైబర్ వంటి చాలా ముఖ్యమైన పోషకాలు ఉన్నాయి. ఇవి మన శరీరానికి అవసరమైన శక్తిని ఇస్తాయి. ప్రతి రోజు ఉదయం కొత్తిమీర నీటిని తాగడం వల్ల మన శరీరంలోని క్లోమ గ్రంథులు సరిగ్గా పనిచేయడం మొదలవుతుంది. కొత్తిమీరను తక్కువ మంటపై నీటిలో మరిగించి.. ఆ నీటిని గోరువెచ్చగా ఉదయం ఖాళీ కడుపుతో తాగితే శరీరంలోని చెడు పదార్థాలను బయటకు పంపడంలో ఇది బాగా సహాయపడుతుంది. దీని వల్ల కిడ్నీలు బాగా పనిచేస్తాయి. విష పదార్థాలు తొందరగా బయటకు వెళ్లే అవకాశాలు పెరుగుతాయి. కొత్తిమీరకు సహజంగా మూత్రాన్ని ఎక్కువ చేసే గుణం ఉంటుంది. శరీరంలో నీరు నిలిచిపోవడం లేదా వాపులు ఉన్నవారికి కొత్తిమీర నీరు చాలా ఉపశమనాన్ని ఇస్తుంది. ముఖ్యంగా కిడ్నీలపై పడే ఒత్తిడిని తగ్గించే శక్తి ఈ ఆకులలో ఉంటుంది. కొంతమందికి కిడ్నీల్లో రాళ్లు వచ్చే అవకాశం ఉంటుంది. అలాంటి సమస్యలను ముందుగానే రాకుండా చూసుకోవాలంటే కొత్తిమీర నీటిని తరచూ తాగడం మంచిదని నిపుణులు అంటున్నారు. దీనిలోని సహజ గుణాలు మూత్రనాళాలను శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి. ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో కొత్తిమీర నీటిని తాగడం వల్ల శరీరం హైడ్రేట్ అవుతుంది. మూత్రం ద్వారా అనవసరమైన మలినాలు బయటకు వెళ్లిపోతాయి. ఫలితంగా శరీరం శుభ్రంగా ఉండి, మంచి ఆరోగ్యాన్ని ఇస్తుంది. పొద్దున్నే నిద్ర లేవగానే కొత్తిమీరతో చేసిన ఈ గోరువెచ్చని నీటిని తాగడం ఆరోగ్యానికి చాలా మంచిది. ఇది పూర్తిగా సహజమైన పద్ధతిలో పనిచేస్తుంది. అయితే ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు దీనిని తాగడం మొదలుపెట్టే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం చాలా ఉత్తమం.

# సినిమా





## బన్నీ వాస్‌తో చేతులు కలిపిన ప్రియదర్శి.. 'మిత్రమండలి' అంటూ కొత్త ప్రయాణం

'బలగం', 'కోర్టు', 'సారంగపాణి జాతకం' వంటి చిత్రాలతో నటుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్న ప్రియదర్శి ఇప్పుడు మరో కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. గీతా ఆర్ట్స్ 2 బాధ్యతల నుంచి విరామం తీసుకున్న నిర్మాత బన్నీ వాస్, తన సొంత బ్యానర్ బన్నీ వాస్ వర్క్స్‌ని ప్రారంభించి, దానిలో మొదటి సినిమాగా ఒక కొత్త ఎంటర్‌టైనర్‌ను నిర్మించబోతున్నారు. ఈ చిత్రానికి మిత్రమండలి అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ చిత్రంలో కథానాయకుడిగా నటిస్తున్నాడు ప్రియదర్శి. ఈ మూవీకి సంబంధించి అప్‌డేట్‌ను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇక ఈ సినిమాను బన్నీ వాస్‌తో పాటు, 'హాయ్ నాన్న' ఫేమ్ ఐరా ఎంటర్‌టైన్‌మెంట్స్ సప్త అశ్వ క్రియేషన్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మించబోతున్నాయి. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాతో ఎస్ విజయేంద్రను దర్శకుడిగా పరిచయం కాబోతున్నాడు. ఆర్ఆర్ ధృవన్ సంగీతం అందించబోతున్నాడు.



## అప్పుడు నాతో అసభ్యంగా.. ఇప్పుడు స్టార్ డైరెక్టర్‌గా చెలామణీ

తెలుగు సినిమా ఇండస్ట్రీ.. పైకి కనిపించేంత అందంగా అయితే ఉండదు. ఎప్పటికప్పుడు పలువురు యంగ్ హీరోయిన్లు, యువతులు.. తమకు ఎదురైన చేదు అనుభవాల్ని బయటపెడుతుంటారు. శారీరకంగా ఎంతలా ఇబ్బంది పడ్డామనే విషయాన్ని చెబుతుంటారు. ఇప్పుడు కూడా మోడల్ కమ్ నటి అయిన మౌనీషా చౌదరి.. ఓ తెలుగు దర్శకుడి వల్ల తాను ఇబ్బంది పడిన విషయాన్ని బయటపెట్టింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ దీని గురించి పంచుకుంది. 'టాలీవుడ్‌కి చెందిన ఓ దర్శకుడు.. నాకు ఫోన్ చేసి ఆయన తీస్తున్న సినిమాలో నటించమని కోరాడు. అవకాశం ఇస్తానని కూడా చెప్పాడు. నాకు ఆ మూవీలో నటించడం ఇష్టం లేదు. ఇదే ఆయనకు చెప్పినా సరే వినకుండా నా తొడల సైజ్(కొలతల) గురించి అడిగి ఇబ్బంది పెట్టాడు. అసలు సినిమా అవకాశానికి, దానికి సంబంధం ఏంటి? ప్రస్తుతం ఆ దర్శకుడు స్టార్ అయిపోయాడు. పెద్ద పెద్ద యాక్టర్స్‌తో మూవీస్ చేస్తున్నాడు' అని మౌనీషా చౌదరి చెప్పుకొచ్చింది. మోడల్‌గా గుర్తింపు తెచ్చుకున్న మౌనీషా చౌదరి.. ప్రస్తుతం అమెరికాలోని ఉతాలో ఉంటుంది. 2016లో 'మిస్ ఆసియా ఉతా'గా కిరీటం గెలుచుకుంది. స్నో అక్కగా గుర్తింపు తెచ్చుకున్న ఈమెకు ఇన్ స్టాలో మంచి ఫాలోయింగ్ ఉంది. రీసెంట్‌గానే అమెరికా వెళ్లిన మంచు విష్ణుతో కలిసి 'కన్నప్ప' టూర్‌లో పాల్గొంది. సినిమాను ప్రమోట్ కూడా చేసింది. అలాంటి ఈమె.. తనకెదురైన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయటపెట్టింది. కానీ సదరు దర్శకుడు పేరేంటి అనేది మాత్రం చెప్పలేదు.




## లక్ష్మీ నరసింహ రీ రిలీజ్.. ట్రైలర్ ఆగయా!

టాలీవుడ్ కొద్దికాలంగా రీ రిలీజ్‌ల ట్రెండ్ నడుస్తోంది. ఇటీవల మహేశ్ బాబు నటించిన ఖలేజా విడుదల కాగా.. బాక్సాఫీస్ వద్ద కళ్ల చెదిరే కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో నందమూరి బాలకృష్ణ, ఆసిన్ జంటగా నటించిన సూపర్ హిట్ మూవీ లక్ష్మీ నరసింహ సైతం బిగ్ స్క్రీన్‌పై సందడి చేయనుంది. ఈనెల 10న బాలయ్య బర్త్ డే కావడంతో రెండు ముందుగానే ఈ సినిమాను థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఈ బ్లాక్‌బస్టర్ మూవీని జూన్ 8న థియేటర్లలో రీ రిలీజ్ చేస్తున్నారు ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ మూవీ రీ రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. కాగా.. 200లో వచ్చిన ఈచిత్రానికి జయంత్ సి. పరాన్జీ దర్శకత్వం వహించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ మూవీ శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ పతాకంపై బెల్లంకొండ సురేశ్ నిర్మించారు. ఈ సూపర్ హిట్ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించారు.



## ఆ హీరోయిన్ అంటే నాకు పిచ్చి.. ఆమెతో నటించాలని ఉంది

సినీప్రియులు అత్యధికంగా ఇష్టపడే సౌత్ హీరోలలో దుల్కర్ సల్మాన్ ఒకరు. ఎన్నో హిట్ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ స్టార్ హీరో.. ఇప్పుడు లక్కీ భాస్కర్ సినిమాతో మరో విజయాన్ని అందుకున్నాడు. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇప్పటికే రూ.100 కోట్లకు పైగా వసూల్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. ఇదెలా ఉంటే.. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న దుల్కర్ సల్మాన్ తన కెరీర్ గురించి కాకుండానే పర్సనల్ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అలాగే తనకు ఓ హీరోయిన్ తో నటించాలని ఉందని వెల్లడించారు. ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ అందాల తార కాజోల్. ఎన్నో హిట్ చిత్రాల్లో కాజోల్ తన పాత్రలకు ప్రాణం పోసిన తీరు ఎంతో అందంగా ఉంటుందని తెలిపాడు దుల్కర్. కాజోల్ పోషించే పాత్రలకు అన్ని భావోద్వేగాలను ప్రేక్షకులు నిజంగా అర్థం చేసుకోగలరని అన్నారు. 'నాకు కాజోల్‌తో నటించాలని ఉంది. ప్రతి సినిమాలో ఆమె పాత్రలను చూపించిన తీరు అద్భుతం. తన పాత్రలకు ఎంత అందంగా జీవం పోస్తుంది. ప్రేక్షకులు తమ ప్రతి కథలోని భావోద్వేగాలను సరిగ్గా అర్థం చేసుకోగలరు. ఆమె నవ్వితే గుండెల్లో నుంచి నవ్వినట్లుగా అనిపిస్తుంది. ఇక ఆమె ఏడ్చే పాత్రలు అదే ఎమోషనల్ రోల్స్ చేస్తే నిజంగానే జరిగిందా అన్నట్లుగా కనిపిస్తుంది. ఆమె పాత్రలను అంత చిత్తశుద్ధితో పోషిస్తుంది ' అన్నారు దుల్కర్ సల్మాన్.




## బిగ్‌బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ కొత్త మూవీ

బిగ్ బాస్ 7 కంటెస్టెంట్ గౌతమ్ కృష్ణ హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'సోలో బాయ్'. ఈ చిత్రంలో శ్వేతా అవస్తి, రమ్య పసుపులేటి హీరోయిన్లుగా నటించారు. నవీన్ కుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సెవెన్ హిల్స్ ప్రొడక్షన్స్ పై సతీష్ కుమార్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు మేకర్స్. వచ్చేనెల 4వ తేదీన థియేటర్లలో సందడి చేయనుందని ప్రకటించారు. బిగ్‌బాస్‌తో ఫేమ్ తెచ్చుకున్న గౌతమ్ కృష్ణ హీరోగా అభిమానులను అలరించనున్నారు. ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ పోస్టర్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఈ కథ చాలా కొత్తగా అనిపించి, ఈ సినిమాను నిర్మించినట్లు డైరెక్టర్ నవీన్ అన్నారు. ఈ చిత్రం కచ్చితంగా అందరికి నచ్చుతుందని తెలిపారు. కాగా.. గౌతమ్ కృష్ణ గతంలో ఆకాశవీధుల్లో అనే చిత్రంలో నటించారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పడిపోయానే సఖి అనే లిరికల్ సాంగ్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిత్రంలో పోసాని కృష్ణ మురళి, అనిత చౌదరి, డాక్టర్ భద్రం, అరుణ్ కుమార్, ఆర్కే మామ, షఫీ కీలక పాత్రల్లో నటించారు. ఈ సినిమాకు జుడా సంధి సంగీతమందించారు.

# అమెరికా వర్సెస్ చైనా

## మిక్కీ మౌస్ లలో నేతల వ్యవహారం

**న్యూఢిల్లీ :** చైనా ఆర్థిక, సాంకేతిక వ్యూహాలు అమెరికా ఆధిపత్యాన్ని సవాలు చేయడానికి ఉద్దేశించినవి. దక్షిణ చైనా సముద్రం, బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ వంటి చర్యలు ఈ లక్ష్యంలో భాగం. అయితే, అమెరికా ఆంక్షలు, ఇండో?పసిఫిక్ ఒప్పందాలు చైనాకు సవాళ్లుగా నిలిచాయి. చైనా ఆఫ్రికాలో వాణిజ్య ఆధిపత్యం సాధించినప్పటికీ, పూర్తి విజయం సాధించలేకపోయింది, త్రిశంకు స్వర్గంలా మధ్యలో నిలిచిపోయింది. బ్రిక్స్ దేశాలు డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు కొత్త కరెన్సీ లేదా చెల్లింపు విధానం కోసం చర్చించాయి. 2024లో రష్యా 'ది యూనిట్' అనే బంగారం ఆధారిత కరెన్సీని ప్రదర్శించినప్పటికీ, ఇది అమలులోకి రాలేదు. చైనా?ఇండియా విభేదాలు, ఏకీకృత బ్యాంకు లేకపోవడం వంటి సమస్యలు ఈ ప్రయత్నాన్ని అసాధ్యం చేశాయి. డాలర్ ఇప్పటికీ 58% గ్లోబల్ రిజర్వ్‌లలో ఆధిపత్యం చెలాయిస్తోంది.చైనా దక్షిణ చైనా సముద్రంలో 2016లో ఖఅం తీర్పును తిరస్కరించడం ద్వారా అం తర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించిందని విమర్శలు ఎదుర్కొంది. ఈ తీర్పు చైనా చర్యలను నియంత్రించలేకపోయింది, ఇది చైనా యొక్క 'సినోసెంట్రిక్' లక్ష్యాలను కొనసాగించేలా చేసింది. ఈ వైఫల్యం చైనా అంతర్జాతీయ చట్టపరమైన సవాళ్లను సూచిస్తుంది.చైనా యొక్క భౌగోళిక రాజకీయ లక్ష్యాలు అమెరికాతో పోటీ, బ్రిక్స్ కరెన్సీ, చట్టపరమైన సవాళ్లు పాక్షిక విజయాలు, పాక్షిక వైఫల్యాలతో త్రిశంకు స్వర్గంలా నిలిచిపోయాయి.



**ఇండో పసిఫిక్‌లో చైనా దూకుడు..**

తైవాన్‌ను చైనా తన భూభాగంలో భాగంగా పరిగణిస్తుంది. అయితే తైవాన్ తనను స్వతంత్ర దేశంగా చూస్తోంది. ఈ అంశం దశాబ్దాలుగా చైనా?తైవాన్ మధ్య, అలాగే చైనా?అమెరికా మధ్య ఉద్రిక్తతలకు కారణమైంది. పీట్ హెగ్సెత్ తన ప్రసంగంలో చైనా తైవాన్ చుట్టూ సముద్ర జలాల్లో యుద్ధ విమాన వాహక నౌకలను మోహరిస్తూ బెదిరింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇటీవలి సంవత్సరాల్లో, చైనా తైవాన్ సమీపంలో సైనిక విన్యాసాలు, యుద్ధ విమానాల రాకపోకలను పెంచింది. ఇది ఈ ప్రాంతంలో భద్రతా ఆందోళనలను పెంచింది. ఉదాహరణకు, 2024లో చైనా తైవాన్ సమీపంలో రికార్డు స్థాయిలో సైనిక విన్యాసాలు నిర్వహించినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, తైవాన్ అంశం చైనా అంతర్గత వ్యవహారమని, ఇందులో విదేశీ దేశాల జోక్యం అనవసరమని స్పష్టం చేశారు. ఈ స్పందన చైనా "ఒకే చైనా" విధానాన్ని గట్టిగా నొక్కి చెబుతుంది, ఇది తైవాన్‌ను తమ భూభాగంగా చూసే వైఖరిని ప్రతిబింబిస్తుంది.ఇండో?పసిఫిక్ ప్రాంతంలో చైనా దూకుడు కేవలం తైవాన్‌కే పరిమితం కాదు. దక్షిణ చైనా సముద్రంలో చైనా ఏకపక్ష చర్యలు, ద్వీపాల నిర్మాణం, సైనికీకరణ వంటివి ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా వంటి దేశాలతో వివాదాలకు దారితీశాయి. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ భౌగోళిక వివాదాలను ప్రస్తావిస్తూ, చైనా ఈ ప్రాంతంలో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తోందని విమర్శించారు. చైనా యొక్క "బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్" (బీఆర్ఐ) ద్వారా ఆర్థిక, వాణిజ్య ఒత్తిళ్లను కూడా ఈ ప్రాంతంలోని దేశాలపై చైనా చేస్తోందని అంతర్జాతీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదనంగా, హెగ్సెత్ పనామా కాలువపై చైనా ఆధిపత్య ప్రయత్నాలను ప్రస్తావించారు. చైనా లాటిన్ అమెరికాలో తన ప్రభావాన్ని పెంచుకోవడానికి పనామా కాలువను ఒక వ్యూహాత్మక సాధనంగా ఉపయోగించుకోవాలని చూస్తోందని ఆయన ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చైనా యొక్క ఆర్థిక, సైనిక విస్తరణ వైఖరిని ఎదుర్కోవడానికి అమెరికా తీసుకుంటున్న చర్యలను సూచిస్తాయి.చైనా దూకుడును అడ్డుకోవడానికి అమెరికా ఇండో?పసిఫిక్ ప్రాంతంలో తన సైనిక, ఆర్థిక సామర్థ్యాలను బలోపేతం చేస్తోంది. హెగ్సెత్ తన ప్రసంగంలో ఈ ప్రాంతంలోని మిత్ర దేశాలైన జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, భారతదేశం వంటి దేశాలతో సహకారాన్ని పెంచడం, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంలో, ఆసియా?పసిఫిక్ ప్రాంతంలో అమెరికా నాయకత్వంలో ఏర్పడిన సహకారం మరింత బలపడుతోంది. ఈ కూటమి చైనా యొక్క ఆధిపత్య ధోరణులను అడ్డుకోవడానికి కీలక పాత్ర పోషిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక శిక్షణను కొనసాగిస్తోంది, ఇది చైనాకు కోపం తెప్పిస్తోంది.చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్, అమెరికా తైవాన్‌కు ఆయుధాల సరఫరా, సైనిక సంబంధాలను నిలిపివేయాలని హెచ్చరించారు. "నిప్పుతో ఆడుకోవద్దు" అనే వ్యాఖ్య చైనా యొక్క గట్టి వైఖరిని, ఈ అంశంలో ఎట్టి రాజీ లేని స్థితిని సూచిస్తుంది. ఈ ఉద్రిక్తతలు భవిష్యత్తులో సైనిక ఘర్షణలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండో?పసిఫిక్ ప్రాంతంలో అమెరికా?చైనా మధ్య ఈ ఉద్రిక్తతలు కేవలం రాజకీయ, సైనిక సమస్యలకే పరిమితం కాక, ఆర్థిక, వాణిజ్య రంగాలపై కూడా ప్రభావం చూపవచ్చు. చైనా ఆర్థిక ఒత్తిళ్లు, వాణిజ్య ఆంక్షలు ఈ ప్రాంతంలోని దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని ప్రభావితం చేయవచ్చు. అదే సమయంలో, అమెరికా యొక్క సైనిక పరిమితం, మిత్ర దేశాలతో సహకారం ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని కాపాడేందుకు కీలకం.

# 4,302కు చేరిన కొవిడ్ కేసులు..

# 24 గంటల్లో ఏడుగురు మృతి

**న్యూఢిల్లీ:** దేశంలో మరోసారి కొవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. కొవిడ్ యాక్టివ్ కేసుల సంఖ్య 4,302కు చేరినట్లు కేంద్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. వీరిలో ముగ్గురు 22-27 ఏళ్ల మధ్యలో ఉన్నారని, వీరిలో శ్వాస సంబంధిత సమస్యలు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నాయని చెబుతున్నారు. మహారాష్ట్రలో 4, తమిళనాడు, ఢిల్లీలో ఒక్కొక్కరు చొప్పున మరణించారు. కొవిడ్ యాక్టివ్ కేసుల్లో ముందున్న కేరళలో తాజాగా 43 కేసులు వెలుగుచూడటంతో మొత్తం కేసుల సంఖ్య 1,373కు చేరింది. పశ్చిమబెంగాల్‌లో కొత్తగా 60 కేసులు నమోదై 432కు చేరుకున్నాయి. ఢిల్లీలో కొత్తగా 64 కేసులు నమోదై 457కు చేరింది. గత కరోనా మహమ్మారి సమయంలో తీవ్ర ప్రభావం కనిపించిన మహారాష్ట్రలో కొత్తగా 16 యాక్టివ్ కేసులు నమోదు కావడంతో మొత్తం కేసుల సంఖ్య 510కి చేరింది. వ్యాధి లక్షణాలు కనిపించిన వారిలో సబ్‌వేరియంట్స్ ఎల్.7, ఎన్‌బీ.1.8.1లు వేరియంట్లుగా గుర్తించామని, అయితే ఇవి ఆందోళన కలిగించే వేరియంట్లు కాదా అనేది మానిటర్ చేస్తున్నామని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల తెలిపింది. కాగా, కొత్త సబ్ వేరియంట్లు వెలుగుచూస్తున్నప్పటికీ జేఎన్-1 వేరియంట్ ఎక్కువ మందిలో కనిపిస్తోందని, 53 శాతం పాజిటివ్ కేసుల్లో ఈ వేరియంట్ కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్‌లో తమిళనాడులో ఎన్‌బీ.1.8.1 వేరియంట్ కనిపించగా, ఈ నెల ప్రారంభంలో గుజరాత్‌లో నాలుగు కేసుల్లో ఎల్‌ఎఫ్.7 ఉన్నట్లు గుర్తించారు. ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో మాస్కులు ధరించాలని, శ్వాససంబంధిత ఇబ్బందులు, గొంతు సమస్యలు, జీర్ణాశయంలో ఇబ్బందులు ఉంటే సకాలంలో పరీక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఆసుపత్రుల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలని రాష్ట్రాలకు కేంద్ర సూచనలిస్తోంది.



# పాక్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ రుణసాయం

పాకిస్తాన్‌కు ఆసియా అభివృద్ధి బ్యాంక్ 800 మిలియన్ డాలర్ల రుణం మంజూరు చేయడాన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. పాక్ సైనిక వ్యయం కోసం నిధులు దుర్వినియోగం చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేసింది. జూన్ 3న ఈ ప్యాకేజీకి ఆమోదం లభించింది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' తో గట్టిగా బదులు తీర్చుకుంది. ఆ నేపథ్యంలో రెండుదేశాల మధ్య యుద్ధవాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. తరుణంలో పాకిస్థాన్‌కు రుణం ఇవ్వకూడదని భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి 1 బిలియన్ డాలర్ల నిధులు (దాదాపు రూ.8,540 కోట్లు) మంజూరయ్యాయి. ఎక్స్‌టెండెడ్ ఫండ్ ఫెసిలిటీ కింద ఈ మొత్తాన్ని ఇవ్వడానికి ఐఎంఎఫ్ ఆమోదం తెలిపింది. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని.. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఐఎంఎఫ్ పాక్‌కు నిధులు సమకూర్చడంపై పునరాలోచించాలని భారత ప్రభుత్వం కోరిన సంగతి తెలిసిందే.



## బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద విషాదం



బెంగళూరు: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవ కార్యక్రమం సందర్భంగా పెను విషాదం చోటు చేసుకుంది. 18 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ ఆర్సీబీ.. ఐపీఎల్‌లో తొలి టైటిల్ సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ జట్టుకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్టేడియం వద్దకు వేలాదిగా అభిమానులు తరలివచ్చారు. స్టేడియం గేట్లు, సమీపంలోని గోడలు, చెట్లు ఎక్కారు. గేట్-2 నుంచి స్టేడియంలోకి వెళ్లేందుకు ఒక్కసారిగా దూసుకెళ్లారు. అభిమానులను అదుపు చేసేందుకు పోలీసులు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. దీంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో 10 మంది మృతి చెందగా, 50 మందికిపైగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో ఆరుగురు పురుషులు, నలుగురు మహిళలు ఉన్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్.. ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు. తొక్కిసలాట ఘటనతో ఆర్సీబీ క్రీడాకారులకు సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. చిన్నస్వామి స్టేడియంవైపు వెళ్లే మెట్రో, ఇతర వాహనాలను నిలిపివేశారు.

**బెంగళూరు విమానాశ్రయంలో ఘనస్వాగతం..**

ఎన్నో పరాభవాల తర్వాత ఆర్సీబీ కల నెరవేరడంతో దేశవ్యాప్తంగా బెంగళూరు టీమ్ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. ఆర్సీబీ టీమ్ ట్రోఫీతో తొలిసారి బెంగళూరుకు రాగా.. ఫ్యాన్స్ ఘన స్వాగతం పలికారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ విమానాశ్రయానికి వెళ్లి ఆర్సీబీ జట్టుకు స్వాగతం పలికారు. విరాట్ కోహ్లీ, కృనాల్ పాండ్య, టిమ్ డేవిడ్, దినేశ్ కార్తిక్‌లకు ఆయన పుష్పగుచ్ఛం అందించి వెల్‌కమ్ చెప్పారు. అనంతరం బెంగళూరు జట్టు ప్రత్యేక బస్సులో విధాన సౌధకు చేరుకుంది. ఈ క్రమంలో వేలాది అభిమానులు ఆర్సీబీ జెండాలు చేతబూని విధాన సౌధ వద్దకు చేరుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా 'ఎర్రసముద్రాన్ని' తలపించింది. ఆర్సీబీ ఆటగాళ్లు బస్సులో వస్తున్న మార్గంలోనూ అభిమానులు సందడి చేశారు.


## కుల గణనపై కేంద్రం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ:** జనాభా లెక్కలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ లెక్కలు దేశాభివృద్ధికి పలు విధాలుగా దోహదపడనున్నాయి. భారత దేశ జనాభా గణన 2027, మార్చి ఒకటి నుంచి ప్రారంభం కానున్నదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దీనిలో కుల గణనతో పాటు కీలకమైన సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించనున్నారు. ఈ జనాభా గణన 2026 అక్టోబర్ నుంచే లడఖ్, జమ్ముకశ్మీర్ హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర ప్రాంతాలలో ప్రారంభం కానుంది. జనగణనను రెండు దశల్లో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న పురుషులు, మహిళల గణాంకాలతో పాటు, వారి కులం, ఉపకులాలపై ప్రభుత్వం సమాచారం సేకరించనుంది. కులాల వారీగా జనాభా గణన చేయడం వలన ఎవరెవరికి వాస్తవంగా సరైన అవకాశాలు లభిస్తున్నాయో, ఎవరు ఇంకా వెనుకబడి ఉన్నారో లాంటి విషయాలు వెల్లడి కానున్నాయి. విద్య, ఉపాధి, ఆరోగ్యం, ప్రభుత్వ సహాయాలు తదితర అంశాల్లో సమానత్వాన్ని తీసుకొచ్చేందుకు ఇది ఎంతో కీలకంగా మారనుంది. దీని ఆధారంగానే ప్రభుత్వం విధానాలను రూపొందించాల్సి ఉంటుంది. కుల గణనకు పలు రాజకీయ పార్టీలు మద్దతునిస్తున్నాయి. దేశంలో చివరిసారి అధికారికంగా కులాల వారీగా జనాభా గణన 1931లో చేపట్టారు. ఆ తర్వాత 1941లో మళ్లీ చేయాలనుకున్నా, రెండో ప్రపంచ యుద్ధం కారణంగా కుల గణన నిర్వహించలేకపోయారు. దీంతో నాటి గణనలే ఇప్పటికీ రిఫరెన్స్ పాయింట్‌గా కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ హయాంలో 2011లో కుల గణన జరిగింది. అయితే ఇది పూర్తి వివరాలతో బయటకు రాలేదు. 1948 జనాభా చట్టం ప్రకారం వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి. ఈ కారణంగానే నాటి గణాంకాలపై స్పష్టత రాలేదు.

**జులై 21 నుంచి**

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



**న్యూఢిల్లీ :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలు ఖరారయ్యాయి. జులై 21వ తేదీ నుంచి ఆగష్టు 12వ తేదీ దాకా సెషన్ ఉంటుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు బుధవారం ప్రకటించారు. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంతో ప్రత్యేక సమావేశం నిర్వహించాలని ఇండియా కూటమి డిమాండ్ చేస్తున్న వేళ.. వర్షాకాల సమావేశాల తేదీలను కేంద్రం ప్రకటించడం గమనార్హం. ఈ ఏడాది పార్లమెంట్ తొలి సమావేశం.. జనవరి 31వ తేదీన బడ్జెట్ సెషన్‌తో ప్రారంభమైంది. కాస్త విరామంతో రెండు దఫాలుగా బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఏప్రిల్ 4వ తేదీన లోక్‌సభ, రాజ్యసభల నిరవధిక వాయిదాతో ఈ ఏడాది పార్లమెంట్‌కు తొలి సమావేశాలు(బడ్జెట్) జరిగాయి.

## కుప్పకూలిన మూడంతస్తుల భవనం

**న్యూఢిల్లీ, జూన్ 04:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని రోహిణి సెక్టర్ 7లో మూడంతస్తుల భవనం బుధవారం కుప్పకూలింది. ఈ ఘటనలో పలువురు వ్యక్తులు భవనం కింద శిథిలాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై సమాచారం అందగానే ఎన్డీఆర్ఎఫ్, పోలీసులు, నగర పాలక సంస్థ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ భవనం కుప్పకూలిన ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ ఘటనపై సీనియర్ టెక్నికల్ ఆఫీసర్ పరాస్ మాట్లాడుతూ.. శిథిలాల కింద చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అభిప్రాయపడ్డారు. ఈ రోజు సాయంత్రం 4.00 గంటలకు అగ్నిమాపక సిబ్బందికి ఈ భవనం కూలినట్లు సమాచారం అందిందని.. దీంతో వారంతా ఘటన స్థలానికి కొన్ని నిమిషాల వ్యవధిలోనే చేరుకున్నారని ఉన్నతాధికారులు వివరించారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694. E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.